www.jagritiweekly.com

సంపుటి : 76 సంచిక : 33 పుటలు : 52

# జాగృతి

కలి 5126-శ్రీ క్రోధి జ్యేష్ఠ బహుళ తదియ

24-30 జూన్ 2024

వెల : ₹20/-




# దేశ హితానికే ఓటు

ఈ ఎన్నికల్లో అందరి అంచనాలకు అనుగుణంగానే ఓటర్లు ఈసారి జాతీయవాద పార్టీల వైపు మొగ్గు చూపారు

## వికసిత భారత్ దిశగా.. మరింత వడివడిగా..




భారతదేశాన్ని తిరిగి సుప్రతిష్టం చేసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో రూపొందించిన పత్రమే 'వికసిత భారత్' 2047

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

76 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక


మూడవసారి అధికారంలోకి వచ్చిన
ఎన్.డి.ఏ కూటమికి, ప్రధాన మంత్రిగా
ప్రమాణ స్వీకారం చేసిన
నరేంద్ర మోదీ గారికి
రెండవసారి లోక్‌సభ సభ్యునిగా గెలిచి
కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రిగా హోద పొందిన
జి. కిషన్ రెడ్డి గారికి
రెండవసారి లోక్‌సభ సభ్యునిగా గెలిచి
కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా హోద పొందిన
బండి సంజయ్ గారికి
శుభాకాంక్షలు
2024లో జరిగిన లోక్‌సభ ఎన్నికలలో గెలపొందిన అభ్యర్థులకు
శుభాకాంక్షలు
8 మంది లోక్‌సభ సభ్యులను గెలిపించిన
నియోజకవర్గ ప్రజలకు
ధన్యవాదములు...
బొల్లంపల్లి ఇంద్రసేన్ రెడ్డి,
సీనియర్ బీజేపీ నాయకులు తెలంగాణ



# ప్రపంచంలోనే ఎత్తైన చీనాబ్ రైలు వంతెన

నీలి ఆకాశంలో మబ్బుల్లో తేలిపోతున్నట్టుగా, పచ్చటి చెట్లు, ఎత్తైన పర్వతాలు, లోతైన లోయల నడుమ నుంచి ప్రపంచంలోనే ఎత్తైన వంతెనపై నుంచి రైలు ప్రయాణం ఊహించుకుంటేనే సాహసంలా అనిపిస్తోంది కదూ? ఉద్దంపూర్ –శ్రీనగర్– బారాముల్లా రైల్వే లింకు ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన చీనాబ్ వంతెనపై నుంచి ప్రయాణం చేసేవారు అలాంటటువంటి అనుభూతికి లోనవుతారు. పారిస్‌లోని ఈఫిల్ టవర్‌కన్నా 25 మీటర్ల ఎత్తుండే ఈ వంతెన చీనాబ్ నది మట్టం నుంచి 1,178 అడుగుల ఎత్తులో ఉంది. ఇటీవలే జమ్ముకశ్మీర్‌లోని సంగల్దన్ –రైసీల మధ్య ఈ వంతెనపై ట్రయల్ రన్ వీడియోను అశ్వినీ వైష్ణవ్ విడుదల చేయడంతో ఇది అందరి దృష్టిని ఆకర్షించింది. దాదాపు 300మంది సివిల్ ఇంజినీర్లు, 1,300కిపైగా ఇతర సాంకేతిక పనివారు 24/7 చేసిన కృషి కారణంగా ఇది సాకారమైంది. దాదాపు 1.3 కిమీల పొడవున్న ఈ బ్రిడ్జి నిర్మాణానికి రూ. 14,000 కోట్ల వ్యయమైంది. ఇది కాట్రా నుంచి బనిహాల్ వరకూగల 111 కిమీల స్ట్రెచ్‌లో కీలకమైన లంకెగా ఉంది.



Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్
**040-27561453 / 9959997013**

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

| | | |
|---|---|---|
| కె. దుర్గారెడ్డి : | అసోసియేట్ ఎడిటర్ | - |
| సబ్ ఎడిటర్ : | - | 9959991304 |

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ



ముఖపత్ర కథనం

**దేశ హితానికే ఓటు**

6లో

## చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అంకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ "To Bank / UPID" ఆప్షన్ వాడండి.

Link / QR Code ద్వారా మీ చందా చెల్లించినప్పుడు Remarks దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

5 సం॥ల చందా రూ.4000 సంవత్సర చందా రూ.850

బ్యాంకు ఖాతా వివరాలు

A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

– సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

**మా** కుటుంబీకులు అధికారంలో ఉండి ఉంటే అయోధ్య కట్టడం కూలేదే కాదు..అన్నారు మకుటం లేని కాంగ్రెస్ మహారాజు రాహుల్ గాంధీ. మన్‌మోహన్ సింగ్ మంత్రిమండలి నిర్ణయానికి సంబంధించిన ఆదేశాన్ని విలేకరుల సమావేశంలోనే పరపరా చింపి అవతల పారేసినది కూడా ఆయనే. అసలు అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉంటే చాలదు. గాంధీ–నెహ్రూ కుటుంబమే ప్రధాని పదవిలో ఉండాలి. ప్రధాని పదవిలో ఆ కుటుంబానికి చెందనివారు కూర్చోవడమే ఆయన మహాపరాధంగా భావిస్తారు. పేరుకి ప్రజాస్వామ్యం. కానీ ఒకే కుటుంబం నుంచి ముగ్గురు ప్రధానులు. ఇప్పుడు ఒకరు రాజ్యసభలో, ఒకరు లోక్‌సభలో. మరొకరు వాయినాడ్ బరిలో. అయినా ఇదంతా నికార్సయిన ప్రజాస్వామ్యమేనని ఈ దేశ ప్రజలు చచ్చినట్టు నమ్మాలి. ముక్తకంఠంతో పలకాలి.

మోదీ 3.0.ను ప్రజలు ఎన్నుకున్నారన్నది తిరుగులేని వాస్తవం. ఆ స్పృహ పూర్తిగా చచ్చిన కాంగ్రెస్ అనే శతాధిక వర్షాల పార్టీ 18వ లోక్‌సభకు ఎన్నికలు ప్రకటించిన మరుక్షణం నుంచే అబద్ధాలను వెల్లువెత్తించింది – రాజ్యాంగం మార్చేస్తారనీ, బీజేపీ కోరినట్టు 400 స్థానాలతో అధికారం ఇస్తే రిజర్వేషన్లు ఉండవు అనీ. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలతో ఫలితాలు తారుమారైపోతాయని మరొక దారుణమైన దుష్ప్రచారం. సుప్రీం కోర్టు నోటి నిండా గడ్డి పెట్టినా ఆగని ప్రచారాలలో ఇదొకటి. ఎన్నికలలో మతం ఆధారంగా నేరుగా ఆరోపణలు చేస్తే లేనిపోని రగడ కాబట్టి, ఎన్నికలకు ముందు నుంచి ఈ దేశంలో మైనారిటీలకు రక్షణే లేదంటూ ప్రచారం. విదేశాలలో కూడా అవే కూతలు. ఎన్నికల ఫలితాలు వస్తున్న తరుణంలో కూడా రాహుల్ అనే ఏ బాధ్యతాలేని, ఏ నిబంధనా వర్తించని, ఏ చట్టమూ పట్టని, దేశ సార్వభౌమత్వం పట్ల ఏ మర్యాదా పాటించని భారత రాజకీయవేత్త షేర్లలో ఘోర అవినీతి జరిగిందంటూ గంభీరంగా ముఖం పెట్టి వాపోయారు. కానీ స్పందన మాత్రం లేదు.

మోదీ 3.0. ప్రభుత్వాన్ని తాము ఎంత నీతిమాలిన కుట్రలతో నిరోధించాలని అనుకున్నారో ఈ షేర్ల వ్యవహారంతోనే తేలింది. తరువాత ఎలాన్ మస్క్ అనేవాడు ఈవీఎంలని హ్యాక్ చేయవచ్చునంటూ ఏదో పేలితే దానిని పట్టుకుని రాహుల్,

శాలివాహన 1946 శ్రీ క్రోధి జ్యేష్ఠ బహుళ తదియ


**లోపలి పేజీలలో...**



చర్చ

**ఒక గెలుపు ఒక హెచ్చరిక!**

12లో




ధారావాహిక నవల

**జన్మ**

– సంబరాజు లీల (లట్టుపల్లి)

20లో



జాతీయం

**మోదీ ప్రమాణం వేళ, పౌరులపై ప్రతీకారం**

26లో

# జాగృతి

## సంపాదకీయం

మిగిలిన ఆమాంబాపతు పార్టీలు రాగం అందుకున్నాయి. ఈ వాచాలత నిండా చాలా విషయం ఉందంటూ ప్రచారం చేయడానికి ఒక వర్గం మీడియా సదా సిద్ధంగానే ఉంటుంది. రాహుల్, మిగిలిన రాజకీయ తైనాతీలు చేసే ఆరోపణలు ప్రజాస్వామ్యబద్ధంగా చేసినట్టే ఉంటాయి. రాజ్యాంగబద్ధమైన వాక్ స్వాతంత్ర్యానికి లోబడి ఉన్నట్టే కనిపిస్తాయి కూడా. రాజ్యాంగం అంటూ చేతిలో ఒక పుస్తకం పట్టుకుని చెప్పినంత మాత్రాన ప్రతి మాటా చట్టబద్ధం కాదు. ప్రతి పదం నీతిమంతం కాదు. ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి ఉద్దేశించినది అసలే కాదు.

# ప్రజాతీర్పుకు విలువేది?

అవన్నీ హక్కుల మాటున హక్కుల పవిత్రను ధ్వంసం చేసే కుట్రలే. ప్రజాస్వామ్య పరిరక్షణ పేరుతో అది ఇచ్చిన స్వేచ్ఛను భంగపరిచే దారుణ విధ్వంసం కూడా. అంతా ప్రత్యర్థి పార్టీని అవమానాల పాల్జేయడానికే. అధికారం నుంచి పెందరాళే దించేయడానికే. ఇందుకు సాయపడే చాలా సిద్ధాంతాలు చాలానే ఉన్నాయి. ఇప్పుడు కాంగ్రెస్ అనుసరిస్తున్నది అలాంటి ఓ కుట్రే.

ప్రస్తుతం కాంగ్రెస్ పట్టుకు వేలాడుతున్న విన్యాసాన్ని క్లొవార్డ్–పివెన్ వ్యూహం అంటారట. దీనికి వ్యూహం అని ఓ పెద్ద పేరు పెట్టడం కంటే కుట్ర అనడమే న్యాయం. ప్రజాస్వామ్యం ఇచ్చిన హక్కుతోనే ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేయడానికి ఉపకరించే కుట్ర. దీనికి 1966లో రిచర్డ్ క్లొవార్డ్, ఫ్రాన్సిస్ ఫాక్స్ పివెన్ అనే ఇద్దరు అమెరికాలో జన్మనిచ్చారు. ఈ కుట్రకి ఉగ్రవాదులు, పేదరికంతో బాధపడే సమూహాలే ఆయుధాలు. సంక్షేమం కూడా మరొక పదునైన ఆయుధమే. మరిన్ని సంక్షేమ పథకాలు కావాలంటారు. సంక్షేమ పథకాల కోసం పెద్ద సంఖ్యలో జనాన్ని నమోదు చేయించే పనిని భుజస్కంధాల మీద వేసుకుంటారు. కనీస ఆదాయ హామీ ఇవ్వాలంటారు. దేశ ఆదాయాన్ని చేతికి ఎముక లేని రీతిలో కేంద్ర ప్రభుత్వమే పంచాలంటారు. సంపద సృష్టించినట్టు సంక్షోభాలని సృష్టిస్తారు. అశాంతిని వండి వారుస్తారు. ఆ ఇద్దరు 1966లో ది నేషన్ పత్రికలో 'ది వెయిట్ ఆఫ్ ది పూర్: ది స్ట్రాటజీ టు ఎండ్ పావర్టీ' పేరుతో రాసిన వ్యాసంలో ఈ కుట్ర గురించి చెప్పారు. రిపబ్లికన్ పార్టీ చతికిలపడిన ఆ కాలంలో డెమాక్రటిక్ పార్టీయే ఫెడరల్ ప్రభుత్వాన్నీ, రాష్ట్రాలనీ జమిలిగా ఏలడం వీరికి నచ్చలేదట.

ఇప్పుడు ఈ విన్యాసమే భారత్‌లో తుచ తప్పకుండా అమలు చేయాలని కాంగ్రెస్ తంటాలు పడుతున్నది. మహాలక్ష్మి పథకం కింద ఇంటికో మహిళ వంతున ఎంపిక చేసి సంవత్సరానికి లక్ష రూకలు చేతిలో పోస్తామని కార్డులు పంచడం ఇలాంటి కుట్ర కాదా? ఆప్ అనే విద్రోహక సిద్ధాంతాల పార్టీ సగర్వంగా ఆరంభించిన ఈ కుట్రను కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అమలు చేస్తోంది. పంజాబ్‌లోనూ ఇదే జరుగుతోంది. ఇవన్నీ క్షణాలలో ఖజానా ఖాళీ అయ్యేందుకు వీలుగా ఉండే పథకాలని ప్రవేశపెట్టాయి. కన్నడ సిద్దుడి పాట్లు చూశాక కూడా తెలంగాణ ప్రభుత్వం అదే బాటలోకి మళ్లింది. ఇదంతా ప్రజాధనంతో పార్టీలకు ఓట్లు కొనే పథకాన్ని దొడ్డిత్రోవన అమలు చేయడమే. కానీ ఈ క్లొవార్డ్–పివెన్ కుట్ర తాము తీసుకున్న గోతిలో తామే పడేందుకే ఉపకరిస్తుందని మైఖేల్ టామ్‌స్కీ అనే మరొక మేధావి 1990లోను 2011లో కూడా ఎలుగెత్తి చాటాడు. అయినా అధికారం కోసం ప్రజాతీర్పును ఇంత ఘోరంగా అవమానిస్తారా? పార్లమెంట్‌ను స్తంభింపచేయడం, షాహీన్‌బాగ్‌లను, రైతు ఉద్యమాలను విపక్షాలు యథాశక్తిన ప్రజల మీద రుద్దుతాయని ఊహించవచ్చు. కుట్రనే కాదు, అది తెచ్చే దుష్ఫలితాలను కూడా తెలుసుకోవాలి. ఆపరేషన్ బ్లూస్టార్ వంటి దారుణ పరిణామం ఫలితం చూసి కూడా కాంగ్రెస్ కుట్రల బాటను వీడడం లేదు. ★

24 జూన్ 2024, సోమవారం | అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్




40లో

కథ

**సంసారంలో సరిగమలు**

– నామని సుజనాదేవి





ఒడినా పైచేయి అంటున్న హస్తం (చర్చ) - 13
ఏపీలో ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం ప్రమాణం (ఆంధ్రప్రదేశ్) - 15
సత్యమేవ జయతే అని నిరూపించిన... (అంతర్జాతీయం) - 23
నాడు అధికారం.. నేడు అంధకారం.. (తెలంగాణ) - 28
ఒడిశాలో బీజేపీ తొలి ప్రభుత్వం (జాతీయం-1) - 30
పాఠాలు నేర్పే ఫలితాలివి! (చర్చ-1) - 31
ప్రపంచ విలువిద్యలో 'బెజవాడ బాణం' (క్రీడ) - 43
'హరోం హర'... రొటీన్ యాక్షన్ డ్రామా! (సినిమా) - 50

జూన్ మొదటివారంలో జరిగిన యూరోపియన్ యూనియన్ పార్లమెంట్ ఎన్నికల ఫలితాల మీద ప్రపంచం దృష్టి పెట్టక తప్పలేదు. యూరప్‌లో గడచిన రెండు దశాబ్దాలలో వస్తున్న గుణాత్మమైన మార్పును ఈ ఎన్నికలు ప్రతిబింబించాయి. అవి కాలచక్రాన్ని వెనక్కి తిప్పాలని చూస్తున్న ముస్లిం ఛాందసవాదానికి నిరసనగా ప్రజాభిప్రాయం బలపడుతున్నదని చెప్పిన ఫలితాలేనన్నది నిర్వివాదం. ఈ ఫలితాలు ప్రజాస్వామ్యానికి ఏ మాత్రం విలువనివ్వని ఇస్లాం మత సూత్రాలకీ, అన్ని ధోరణులకు, జీవన విధానాలకు చోటివ్వడానికి సిద్ధంగా ఉండే ఐరోపా ప్రజాస్వామిక పంథాలకూ మధ్య నానాటికీ పెరుగుతున్న ఘర్షణ వాతావరణాన్ని ప్రతిబింబించాయి. అంతిమంగా ముస్లిం ఛాందసవాదాన్ని నిరోధించడానికి ఏకైక అస్త్రం జాతీయవాదమేనన్న ధోరణి పదునెక్కుతున్న వాస్తవాన్ని ప్రపంచం దృష్టికి తెచ్చాయి. ప్రజాస్వామ్యం ఇచ్చిన సెక్యులరిజం నీడలో పెరిగి, అంతిమంగా సెక్యులరిజానికే సమాధి కట్టే యోచనలో ఉండే ఒక ఉన్మాదానికి వ్యతిరేకంగా వెలువడిన తీర్పు. ముస్లిం వలసల పట్ల ఐరోపా దేశాలలోని రాజకీయ పార్టీల మధ్య పెరుగుతున్న విభేదాలను కూడా ఈ ఎన్నికల ఫలితాలు ప్రతిఫలించాయి. నేడు ముస్లింల వైఖరి పాశ్చాత్యులను విపరీతంగానే భయపెడుతున్నది. ఎంత భయపడేటంతగా అంటే, ముస్లింలు, ముస్లిం వలసలకు వ్యతిరేకంగా రాజకీయ పార్టీలు జాతీయవాదం ఆధారంగా ఏకమయ్యేటంతగా భయపెడుతున్నాయి. ముస్లిం వలసలు తమ అస్థిత్వానికీ, సాంస్కృతిక గుర్తింపునకు భంగం కలుగుతున్నదని పాశ్చాత్యులు భావించవలసి వస్తున్నది. పౌరసత్వం పొందిన ముస్లింల వైఖరి, పౌరసత్వం కోరుతున్న వలసవచ్చిన ముస్లింల వైఖరి రెండూ అసలు పౌరులను కలతపెడుతున్నాయి. ఈ నేపథ్యంలో వెలువడిన ఈ ఫలితం ఆహ్వానించదగినది. ఆహ్వానించకతప్పనిదే కూడా.




# దేశహితానికే

ప్రస్తుత యూరోపియన్ యూనియన్ పార్లమెంట్ ఎన్నికల్లో వివిధ దేశాల్లో జాతీయవాద పార్టీలు బాగా పుంజుకోవడం యూరప్ దేశాల్లో పెరుగుతున్న అభద్రతాభావాన్ని ప్రస్ఫుటం చేస్తోంది. గత ఎన్నో సంవత్సరాలుగా యూరప్ దేశాల్లో బలపడుతున్న జాతీయవాదం ప్రస్తుత ఎన్నికల్లో సునామీ సృష్టించనప్పటికీ, యూరప్ ఖండంలో తమ ప్రభావాన్ని స్పష్టంగా చూపగలిగింది. జూన్ 6–7 తేదీల్లో యూరోపియన్ యూనియన్ పార్లమెంట్‌కు జరిగిన ఎన్నికల్లో 27 యూరోపియన్ యూనియన్ దేశాలకు చెందిన 357 మిలియన్ల ఓటర్లు 720 మంది సభ్యులను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో అందరి అంచనాలకు అనుగుణంగానే ఓటర్లు ఈసారి జాతీయవాద పార్టీల వైపు మొగ్గు చూపారు. ఈయూ పార్లమెంట్‌లో జాతీయవాద పార్టీలు ఏకంగా 131 స్థానాల్లో విజయం సాధించడం విశేషం. మొత్తం కౌంటింగ్ ముగిసే సరికి వీటి సంఖ్య ఇంకా పెరిగే అవకాశముంది.



**జమలాపురపు విఠల్‌రావు**
సీనియర్ జర్నలిస్ట్

ఇటలీ, ఆస్ట్రియా, ఫ్రాన్స్ దేశాల్లో జాతీయవాద పార్టీలు స్పష్టమైన ఆధిక్యతను ప్రదర్శించగా, జర్మనీలో గతంలో ఎన్నడూ లేనివిధంగా తమ స్థానాలను పెంచుకుంది. హంగరీ, నెదర్లాండ్స్, స్వీడన్, పోర్చుగల్ దేశాల్లో అందరూ ఆశించిన స్థాయిలో ఇవి తమ పనితీరును ప్రదర్శించలేకపోయాయి. మధ్యేవాద జాతీయపార్టీ యూరోపియన్ పీపుల్స్ పార్టీ (ఈపీపీ) పార్లమెంట్‌లో అతిపెద్ద పార్టీగా (189) అవతరించగా, మధ్యేవాద వామపక్షం సోషలిస్ట్ అండ్ డెమోక్రాట్స్ (135) రెండో స్థానంలో నిలిచింది. మధ్యేవాద ఉదరవాద (లిబరల్) పార్టీ అయిన 'రిన్యూ' (79) పట్ల ఓటర్లు తమ ఆగ్రహాన్ని ఓట్ల రూపంలో వ్యక్తం చేశారు. ఫలితంగా ఓట్ల శాతం బాగా తగ్గినప్పటికీ మూడోస్థానంతో సరిపెట్టుకుంది. అదేవిధంగా 2019లో ఎంతో ప్రభావం చూపిన గ్రీన్స్ పార్టీకి (53) ఈసారి ఓటర్ల మద్దతు చాలావరకు తగ్గడం గమనార్హం. అన్నింటి కన్నా ముఖ్యంగా ఫ్రాన్స్‌కు చెందిన మ్యారిన్ లే పెన్ నేతృత్వంలోని నేషనల్ ర్యాలీ ఏకంగా 31% ఓట్లు సాధించి అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తింది. ప్రస్తుత ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయెల్ మక్రాన్ నేతృత్వంలోని మధ్యేవాద పార్టీకంటే రెట్టింపు ఓట్లు సాధించడంతో ఆయన దేశంలో తక్షణ ఎన్నికలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా ఇటలీ ప్రధాని జార్జియా




మెలోనీ నాయకత్వంలోని అతివాద జాతీయపార్టీ బ్రదర్స్ ఆఫ్ ఇటలీ అత్యధిక ఓట్ల శాతం (29%) సాధించగా జర్మనీకి చెందిన జాతీయవాద పార్టీ ఆల్టర్నేటివ్ ఫర్ జర్మనీ (ఎ.ఎఫ్.డి) 16% ఓట్లతో దేశంలో రెండోస్థానంలో నిలిచింది.

### పెరుగుతున్న అభద్రతాభావం

వివిధ యూరప్ దేశాల్లో నెలకొన్న అభద్రత నేపథ్యంలో జాతీయవాద పార్టీలకు ఓటర్లు తమ మద్దతు తెలిపినట్లు ఈ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. జాతీయవాద పార్టీలు యూరప్‌లో బలోపేతం కావడానికి చాలా కారణాలున్నప్పటికీ ప్రధానంగా చెప్పుకోవలసింది అక్రమ వలసలు. ముఖ్యంగా ముస్లిం దేశాల నుంచి అక్రమంగా ప్రవేశిస్తున్న వారివల్ల యూరప్ దేశాల్లో క్రమంగా శాంతిభద్రతలు దెబ్బతింటున్నాయి. దాడులు, హింసాకాండ క్రమంగా పెరగుతుండటం పట్ల యూరప్ సమాజాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. అధికారంలో ఉన్న ప్రధాన పార్టీలు వీటిని అరికట్ట డంలో విఫలం కావడం, వలసదార్లకు అయినకాడికి ఉచితాలు ప్రకటించడం, బుజ్జగింపు చర్యలు వీరి ఆగడాలకు ప్రధాన కారణం. ఫలితంగా ఎన్నో దశాబ్దాలుగా యూరప్ రాజకీయాల్లో ఏమాత్రం ప్రాధాన్యం లేకుండా కొనసాగిన జాతీయ పార్టీలు క్రమంగా పుంజుకుంటూ ప్రస్తుత ప్రభావశీలక స్థితికి చేరడం అక్కడ నెలకొన్న సామాజిక అభద్రతకు రుజువుగా చెప్పుకోవాలి. 2019లో "గ్రీన్ వేవ్" యూరప్ మొత్తాన్ని ఊపేసింది. ఫలితంగా ఈయూ దేశాల పర్యావరణ అజెండా ఈ పార్టీలకు అనుగుణం గానే కొనసాగింది. అయితే ప్రస్తుత ఎన్నికల్లో ఇవి తమ ప్రాభవాన్ని కోల్పోవడం ఈయూ విధానాలపై ప్రభావం తప్పక చూపుతుంది. ఇక తాజా ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ఈయూ పార్లమెంట్ గతంలో మాదిరి కాకుండా జాతీయవాద అంశాలకు ప్రాధాన్యం ఇవ్వక తప్పనిసరి. ప్రధానంగా ఇప్పటి వరకు ఆయా దేశాలు వలసల పట్ల అనుసరిస్తున్న ఉదారవాద విధానాలకు స్వస్తి పలికి ఈ నిబంధన లను మరింత కఠినతరం చేసే దిశగా విధానాల్లో మార్పులు వచ్చే అవకాశముంది. అంటే మొత్తంమీద ఈయూ రాజకీయ విధానాలు జాతీయ వాదానికి అనుకూలంగా మారవచ్చు. ఫలితంగా ఈయూ పార్లమెంట్ నియంత్రణ ఆయా దేశాలపై క్రమంగా తగ్గి, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ముఖ్యంగా వలసలు, ఉక్రెయిన్ యుద్ధం, పర్యావరణ సమస్యలపై ఆయా ప్రభుత్వాల నియంత్రణ మరింతగా పెరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

పార్లమెంట్‌లో, యూరోపియన్ పీపుల్స్ పార్టీకి (ఈపీపీ) కుడిపక్క స్థానాలను ఆక్రమించే యూరోపియన్ కన్జర్వేటివ్స్ అండ్ రిఫార్మిస్ట్స్ (ఈసీఆర్-73), ఐడెంటిటీ అండ్ డెమోక్రసీ (ఐడీ-58) గ్రూపులు అతివాద జాతీయ పార్టీలుగా ఉన్నాయి. అనేక పార్టీలు భాగస్వాములుగా ఉన్న ఈ కూటములు వలసలను తీవ్రంగా వ్యతిరేకి స్తున్నాయి. వలసలను అరికట్టే విషయంలో ఏకాభిప్రాయం ఉన్నప్పటికీ, వీటిమధ్య మరికొన్ని అంశాల విషయంలో తీవ్ర విభేదాలున్నాయి. ఉదాహరణకు ఫ్రాన్స్‌కు చెందిన ఫ్రాన్సిస్ మెరైన లీ పెన్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీల మధ్య ఉక్రెయిన్ యుద్ధం విషయంలో ఏకాభిప్రాయం లేదు. అందువల్ల కొన్ని అంశాలపై ఏకాభిప్రాయంతో ఉన్నప్పటికీ, జాతీయవాద పార్టీల బ్లాక్ పటిష్టమైన రీతిలో ఐక్యంగా ముందుకెళ్లాలంటే చాలా అడ్డంకులను అధిగమించక తప్పదు. అయితే జర్మనీకి చెందిన 'ఆల్టర్నేటివ్ ఫర్ జర్మనీ' జాతీయవాద పార్టీని ఐ.డి. గ్రూపునుంచి బహిష్కరించిన నేపథ్యంలో, మిగిలిన జాతీయవాద పార్టీల మధ్య సయోధ్య కుదిరే అవకాశాలు మెరుగయ్యాయనే చెప్పాలి.

మొత్తం 27 దేశాలతో కూడిన ఈయూ కూటమిలో, నెదర్లాండ్స్, జెఛియా, స్వీడన్, ఇటలీ, హంగరీ వంటి ఎనిమిది దేశాల్లో ప్రస్తుతం జాతీయ వాద పార్టీలు చాలా బలంగా ఉన్నాయి. ప్రస్తుతం ఇవి మెజారిటీ స్థానాలు సాధించిన యూరోపియన్ పీపుల్స్ పార్టీ (ఈపీపీ)తో తమ లక్ష్యాల విషయంలో బేరసారాలాడే స్థాయికి చేరుకోవడం విశేషం. ప్రస్తుతం ఈపీపీకి చెందిన ఉర్సులా ఓన్ డెర్ లియాన్ యూరోపియన్ కమిషన్ అధ్యక్షులుగా కొనసాగు తున్నారు. రెండోసారి ఆమె మళ్లీ ఎన్నికవ్వాలంటే పార్లమెంట్‌లో మెజారిటీ సభ్యుల మద్దతు తప్పనిసరి. మెజారిటీ సాధనంలో ఒకవేళ ఆమె జాతీయవాద పార్టీల కోర్కెలకు తలొగ్గినట్లయితే ఈపీపీ సంప్రదాయానికి భిన్నంగా జాతీయవాద విధానాల అమలుకే మొగ్గు చూపక తప్పదు.

### కారణాలు అనేకం

గత కొద్ది సంవత్సరాలుగా యూరప్ దేశాల్లో జాతీయవాద పార్టీలకు క్రమంగా ప్రజాదరణ పెరగడానికి సైద్ధాంతిక, సాంస్కృతిక, రాజకీయ,



జార్జియా మెలోని (ఇటలీ ప్రధాని)




# అనివార్య

చిన్న చిన్న దేశాలు, ద్వీపాల సమూహంలా ఉండే ఐరోపా ఖండం చరిత్ర నిండా పెద్ద పెద్ద సమస్యలనే ఎదుర్కొన్నమాట నిజం. ఇందులో కొన్ని దేశాలు ప్రపంచం మీద పడి ఆయా దేశాలనూ, ఖండాలనూ కూడా అశాంతికి గురి చేసిన మాట కూడా వాస్తవమే. ఉదాహరణకు భారతదేశం. ఇక్కడికి వచ్చిన ఐరోపా దేశాలు మిగిల్చిన గాయాలు, మార్పులు, సంస్కరణల పేరుతో చేసిన విధ్వంసం జాడలు ఇంకా ఉన్నాయి. సాంస్కృతిక విలువల మీద వక్రభాష్యాలు చెప్పాయి. ఇప్పుడు ఇలాంటి స్థితిలో పలు ఐరోపా దేశాలు ఉన్నాయి. అయితే అవి ‘ఇస్లాం’, ఆ వర్గీయుల అతి పోకడలతో సామాజిక సాంస్కృతిక, మత సమస్యను ఎదుర్కొంటున్నాయి. ఇస్లాంకు అనుగుణంగా పాశ్చాత్య దేశాల జీవన విధానం మారాలన్నదే ఇప్పుడు అక్కడ తక్కువ మంది ముస్లింలు చేస్తున్న పెద్ద అలజడి. దీనికి ఎప్పటిలాగే ఉదారవాదం పేరుతో స్థానికులలోనే కొందరు కొమ్ము కాస్తున్నారు. ఇప్పుడే ఇదే ఆ దేశాలను ఒక సామాజిక సంక్షోభం వైపు నెట్టింది. ఐరోపా దేశాలు

ఆర్థిక కారణాలతో పాటు వలసలు కూడా ప్రధాన కారణంగా చెప్పాలి. విచిత్రమేమంటే ఐరోపా సమాఖ్య దేశాలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రధాన కారణం ‘వలసలే’ అని ఈ జాతీయ పార్టీలు ముక్త కంఠంతో చెప్పేమాట! 1980 నుంచి యూరప్ దేశాలు ముస్లిం వలస సమస్యను ఎదుర్కొనడానికి ప్రధాన కారణం, చుట్టుపక్కల దేశాలనుంచి కేవలం రెండు మూడు గంటల ప్రయాణంతో ముస్లింలు ఐరోపా దేశాలను చేరుకునే సదుపాయం ఉండటం! క్రమంగా యూరప్‌లో మసీదుల సంఖ్య పెరగడం, బురఖాలు ధరించిన మహిళలు వీధుల్లో తిరుగుతుండటం వంటి కొత్త మతపరమైన వాతావరణం యూరప్‌లోకి ప్రవేశించింది. యూరప్ ప్రజలు ఈ కొత్త మతాచారాలను జీర్ణించుకోలేకపోవడం, జాతీయవాద పార్టీల ఆవిర్భావానికి దారితీసింది. మొదట్లో స్పెయిన్, ఇటలీ, గ్రీస్ మరియు మాల్టా వంటి దేశాలు మిగిలిన యూరప్ దేశాల్లోకి వలస ప్రవాహాలకు ముఖ ద్వారాలుగా కొనసాగాయి. కానీ 1990 నాటికి ఇవి అక్రమ వలసదారుల ప్రధాన లక్ష్యాలుగా మారాయి. అయితే స్పెయిన్, ఇటలీలు వీరిని ‘రెగ్యులరైజ్’ చేశాయి. తర్వాత ఆయా దేశాలు వలసల నిరోధానికి ఎన్ని చర్యలు తీసుకున్నా అవి అప్రతిహతంగా కొనసాగాయి. ఫలితంగా ఇప్పుడు స్పెయిన్‌లో ఒక మిలియన్, ఇటలీలో అంతే సంఖ్యలో ముస్లింలు ఉన్నారంటే కారణం ఇదే. ప్రస్తుతం యూరప్ సమాజంలో ముస్లింలు, యూరోపియన్ల మధ్య పరస్పర అనుమానాలు పెరగడమే కాదు, యూరోపియన్ ముస్లింల పట్ల ఆయా సమాజాల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ముఖ్యంగా జాతీయ భద్రత, అంతర్గత భద్రత, సామాజిక వ్యవస్థ అస్తవ్యస్తమవుతున్నాయన్న అభిప్రాయాలు అంతర్గతంగా నిర్వహించిన సర్వేల్లో వ్యక్తమవుతోంది. మొత్తం 27 యూరప్ దేశాల్లో విస్తరించి ఉన్న దాదాపు 25 మిలియన్ల ముస్లిం వలసదార్ల సమస్య ప్రస్తుత యూరప్ సమాజంలో అస్థిరతకు

# లండన్ లండనిస్తాన్


సాదిక్ ఖాన్

యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఉగ్రవాద భయం గురించి ప్రపంచం మొట్ట మొదటిసారి 2010లో గుర్తించింది. అబ్దుల్లా ముత్తలాబ్ లండన్‌లో పాక్షిక ఉగ్రవాదాన్ని ప్రోత్సహించాడు. ఇది క్రమంగా అల్ ముహజిరౌన్ ఉగ్రవాద సంస్థ ఏర్పాటుకు దారితీసింది. ఆ తర్వాత క్రమంగా పశ్చిమ దేశాల్లో ఉగ్రవాద విస్తరణకు యు.కె. కేంద్రంగా మారుతున్నదన్న అంశం స్పష్టమవసాగింది. యు.ఎస్.లో 9/11దాడులకు ముందే లండన్‌లో ఉగ్రవాద గ్రూపుల సంఖ్య విపరీతంగా పెరిగిపోవడంతో ‘లండనిస్తాన్’ అనే పేరును చాలామంది వాడటం మొదలుపెట్టారు. లండన్‌ను న్యూయార్క్ టైమ్స్, వానిటీ ఫెయిర్, వీక్లీ స్టాండర్డ్ వంటి పత్రికలు ‘లండనిస్తాన్’గా పేర్కొనడంతో ఇది మరింత ప్రాచుర్యం పొందింది. బ్రిటన్ జర్నలిస్ట్ మెలానీ ఫిలిప్స్ ఏకంగా ‘లండనిస్తాన్: హౌ బ్రిటన్ ఈజ్ క్రియేటింగ్ టెర్రర్ స్టేట్ విథిన్’ పేరుతో 2006లో ఒక పుస్తకమే ప్రచురించాడు. నిజానికి లండనిస్తాన్ అనే పదాన్ని మొట్టమొదట వాడింది ఫ్రెంచ్ పోలీసులు, ఇంటెలిజెన్స్ వర్గాలు. ఇస్లామిక్ తీవ్రవాదులపై అప్పట్లో ఫ్రెంచ్ పోలీసులు దాడులు చేసినప్పుడు వాళ్లు లండన్‌కు పారిపోయేవారు. అప్పుడు ఫ్రెంచ్ అధికార్లు, ఆవిధంగా పారిపోయి వచ్చినవారిని గుర్తించేందుకు సహకరించాల్సిందిగా, బ్రిటన్ అధికార్లను కోరినప్పుడు వారినుంచి సహకారం అందేది కాదు. ఉగ్రవాదులపై చర్యలు తీసుకోవడంలో అధికార్ల నిర్లక్ష్య వైఖరితో విసిగిన ఫ్రెంచ్ పోలీసులు బ్రిటన్ రాజధానిని ‘లండనిస్తాన్’

## ఘర్షణ?



జర్మనీలో ముస్లిం వ్యతిరేక ప్రదర్శన

అన్ని విధాలా స్వేచ్ఛను ఆకాంక్షిస్తాయి. అది ప్రజాస్వామ్యంతోనే సాధ్యమని విశ్వసిస్తాయి. కానీ విభిన్న సంస్కృతుల సమ్మేళనానికి చోటిచ్చే ప్రజాస్వామ్యానికీ, ఇస్లాంకీ పొసగదని అనేక మంది యూరోపియన్లు ఇప్పుడు గట్టిగా భావిస్తున్నారు. ఐరోపా దేశాలలోకి సాగుతున్న ముస్లిం వలసలు దీర్ఘకాలంలో పెద్ద బెడదగా కూడా మారతాయని అంచనా వేస్తున్నారు. అటు ఇస్లాంలోను ప్రజాస్వామిక చింతన ఉండదనీ, అతి తక్కువ దేశాలలోనే ప్రజాస్వామ్యం కొద్దిగా కనిపిస్తుందనీ వారు అంటారు. అసలు ముస్లింలు ప్రజాస్వామిక ఐరోపా దేశాలలో మంచి పౌరులుగా ఉండడం సాధ్యం కాదని తేల్చేస్తున్నవారు ఉన్నారు.

కొద్దిమందే ఉన్నా తమ మత ఆచారాలను అధిక సంఖ్యాల మీద రుద్దడంలో నిపుణలన్న అభిప్రాయం ముస్లింల మీద ఉంది. ఉదాహరణకి ఇంగ్లండ్. అక్కడి పాఠశాలలో ముస్లిం విద్యార్థులకు హలాల్ చేసిన ఆహారం ఇస్తారు. జంతువులను తమ మతాచారాల మేరకు వధించే హక్కును ప్రతిఘటనల మధ్య సాధించారు. పనిచేసే చోట ముస్లిం సంప్రదాయ వస్త్రధారణ విషయమూ అంతే. అభ్యంతరాలు ఉన్నా పనివేళలలో మినహాయింపు తెచ్చుకున్నారు. మిగిలిన సమాజంలో తమ సమానత్వం గురించి తీవ్రంగా పోరాడే ముస్లింలు తమ స్త్రీలకు మాత్రం సమానత్వం ఇవ్వడానికి ససేమిరా ఒప్పుకోరు. ఇంగ్లండ్‌లో ముస్లిం బాలుర కంటే బాలికలు తెలివైనవారని సర్వేలు చెబుతున్నాయి.

అయితే బాలికలను విశ్వవిద్యాలయ స్థాయి విద్యకు అనుమతించరు. తమ అభిప్రాయాల వరకు భావ ప్రకటనా స్వేచ్ఛను విశేషంగా కోరుకునే ముస్లింలే అవతలివారికి ఆ హక్కు ఉంటుందని కనీసం కూడా అనుకోరు. అందుకు మంచి ఉదాహరణ సల్మాన్ రష్దీ, రచనలు, జరిగిన దాడి. వారు నివసిస్తున్న దేశానికి ముస్లింల విధేయత పట్ల అనేక సందేహాలు ఉన్నాయి. దేశానికి విధేయులమని అంటూనే ఇరాన్ మీద దాడికి నిరసన తెలియ చేస్తారు. ఇంగ్లండ్‌లోనే ఫిన్స్‌బరీ మసీదు ఇమామ్ అక్కడి ముస్లిం ఉగ్రవాదులకు మద్దతు ఇవ్వడం అవసరమని పిలుపునిచ్చాడు. ముస్లింలు ఏ దేశంలో ఉన్నారో, ఆ దేశ సార్వభౌమాధికారాన్ని గుర్తించడానికి నిరాకరించడమే, దానికి మత నిబంధనలను అడ్డం పెట్టడమే ఇప్పుడు ప్రపంచం వారి నుంచి ఎదుర్కొంటున్న సమస్య. ★

---

దారితీయడమే కాకుండా, ఇందుకు పరిష్కారం లభించక తలలు పట్టుకొని కూర్చోవాల్సిన పరిస్థితి!

**యూరప్‌లో ఎందుకీ మార్పు?**

సెక్యులర్ ప్రభుత్వాల మితిమీరిన బుజ్జగింపు రాజకీయాలు, యూరప్ ప్రజలు క్రమంగా జాతీయవాద పార్టీల వైపునకు మొగ్గు చూపడానికి ప్రధాన కారణం. ఇస్లామిక్ ఉగ్రవాదం కారణంగా తమ అస్తిత్వానికి భంగం వాటిల్లుతున్నదని అక్కడి ప్రజలు భయపడుతుండటంతో క్రమంగా అక్కడ జాతీయవాద పార్టీలు అధికారంలోకి రావడమో, పెద్ద పార్టీలుగా అవతరించడమో జరుగుతోంది. 2010కి ముందు ఈ దేశాల్లో మొత్తం పోలైన ఓట్లలో జాతీయవాద పార్టీల వాటా 3% కంటే తక్కువ. తర్వాతి కాలంలో స్వీడన్‌లో 12%కు, ఫిన్లాండ్‌లో 18%, హంగరీలో 19%కు పెరగడం ఆయా దేశాల సామాజిక వర్గాల్లో పెరుగుతున్న సాంస్కృతిక అభద్రతాభావానికి కొండగుర్తు. 1999లో స్థాపించిన యు.కె. ఇండిపెండెన్స్ పార్టీ 2015 సాధారణ ఎన్నికల్లో ఏకంగా 12.6% ఓట్లు సాధించి అందరినీ ఆశ్చర్యపరచింది. ఎప్పుడైతే ప్రజల్లో సాంస్కృతిక పరమైన అభద్రత పెరుగుతుందో, జాతీయవాద పార్టీలకు ఓట్లశాతం పెరుగుతుందనే సత్యాన్ని ఈ పోలింగ్ సరళి వెల్లడిస్తోంది. డచ్ పార్లమెంటరీ ఎన్నికల్లో పీపుల్స్ పార్టీ ఫర్ ఫ్రీడమ్ కూడా గణనీయమైన పురోగతి సాధించింది. 2023 నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లో మొత్తం 150 పార్లమెంటరీ స్థానాల్లో 37 సీట్లను గెలుచుకొని అతిపెద్ద పార్టీగా అవతరించింది. డచ్ పార్లమెంటరీ చరిత్రలో ఒక జాతీయవాద పార్టీ ఇన్ని స్థానాలు గెలవడం ఇదే ప్రథమం. ఈ పార్టీ అధినేత గ్రీట్ వైల్డర్స్ ముస్లింల వలసలను తీవ్రంగా వ్యతిరే కించడమేకాదు డచ్ సంస్కృతికి ఇస్లాం పెను ప్రమాదమంటూ భావించే వివాదాస్పద నాయకుడు. ఇటలీలో నార్తరన్ లీగ్ (ప్రస్తుతం దీనిపేరును లీగా నార్డ్‌గా మార్చారు. అంటే "లీగా నార్డ్ ఫర్ ఇండిపెండెంజా డెల్లా పడానియా"), ఫ్రాన్స్‌లో నేషనల్ ఫ్రంట్, స్విట్జర్లాండ్‌లో డెమోక్రటిక్ యూనియన్ ఆఫ్ సెంటర్, ఇటీవలి కాలంలో తన ఓట్ల శాతాన్ని గణనీయంగా పెంచుకున్నాయి. ఇక అతివాద జాతీయవాద పార్టీలు డేనిష్ పీపుల్స్ పార్టీ, ఫ్రీడం పార్టీ ఆఫ్ ఆస్ట్రియాలు 2010కి ముందే ఆయా దేశాల్లో గట్టి పునాదిని ఏర్పరచుకున్నాయి. ఇక జర్మనీలో ఏర్పాటైన అతివాద జాతీయవాద పార్టీ ఏఎఫ్‌డీ, స్పెయిన్‌లో ఒక్స్ పార్టీలు కూడా ఆయా దేశాల్లో జరిగిన సాధారణ ఎన్నికల్లో గుర్తించదగిన స్థాయిలో ఓట్లశాతాన్ని పొందడం గమనార్హం. ముఖ్యంగా ఈ వలసల కారణంగా ఐరోపావాసులు తమ గుర్తింపును కోల్పోతున్నారన్న అంశాన్నే ప్రధానంగా తీసుకొని ఐరోపాదేశాల ఎన్నికల్లో ఇవి పోటీచేస్తున్నాయి. 2016లో 'బ్రిగ్జిట్' తర్వాత యూరప్ దేశాల్లో క్రమంగా జాతీయవాద పార్టీలకు ప్రజల మద్దతు పెరుగుతూ వచ్చింది. ఫలితంగా ఆస్ట్రియా,

## అవుతుందా?

అని పిలవడం మొదలు పెట్టారు. ఇదిలావుండగా తర్వాతికాలంలో బ్రిటన్ ప్రభుత్వాలు ఉగ్రవాద సంస్థలను నిషేధించడం, ఉగ్రవాదులపై చర్యలు తీసుకున్న నేపథ్యంలో యు.కె.లో రాడికలైజేషన్ అప్పటిస్థాయిలో లేనప్పటికీ, ఉగ్రవాద సమస్య పూర్తిగా తొలిగిపోలేదన్నది మాత్రం వాస్తవం.

లండనిస్తాన్ అన్న పేరు వచ్చినందుకు, సాదిక్ ఖాన్ మూడోసారి ఆ నగరానికి మేయర్ కావడానికి దగ్గరి సంబంధం లేకపోలేదు. లేబర్ పార్టీకి చెందిన ఖాన్ మూడోసారి ఆ నగరానికి మేయర్‌గా (మే 4న) ఎన్నికయ్యారు. మే 2వ తేదీన జరిగిన ఎన్నికలో 40.5 శాతం ఓటింగ్ మాత్రమే నమోదై, సాదిక్ ఓటమి తప్పదన్న ఊహాగానాల మధ్య తిరిగి వరసగా మూడోసారి ఆయనే గెలిచాడు. ★

# ఈయూ న్యాయస్థానం హంగేరి వ్యతిరేక తీర్పు

ఒక పక్క యూరోపియన్ యూనియన్ పార్లమెంట్ ఎన్నికలలో జాతీయవాద పార్టీల సభ్యులు ఆధిక్యం కనిపించినప్పటికీ ఈయూ తన పాత ధోరణినే ప్రదర్శించడం ప్రశ్నార్థకంగానే ఉంది. ఎన్నికల ఫలితాలు వెలువడిన వారానికి (జూన్ 13న) యూనియన్ అత్యున్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పు ఆశ్చర్యపరిచింది. శరణార్థుల ప్రవేశానికి సంబంధించి మారిన, సవరించిన నిబంధనలను గౌరవించనందుకు 200 మిలియన్ యూరోలు జరిమానాగా చెల్లించాలని న్యాయస్థానం తీర్పు చెప్పింది. అయితే కోర్టు నిర్ణయం ఆమోదనీయం కాదనీ, తీవ్రమైనదనీ హంగేరీ ప్రధాని విక్టర్ ఉర్బాన్ వ్యాఖ్యానించారు. హంగేరీ సరిహద్దులలో ఉండి ఆశ్రయం కోరుతున్న వారి పట్ల 2020 సంవత్సరంలో ఆమోదించిన నిబంధనలను అమలు చేయడంలో ఆ దేశం విఫలమైందని కోర్టు అభిప్రాయపడింది. నిజానికి అక్కడి జాతీయవాద ప్రభుత్వం ఇదివరకే ఈ నిబంధనలను అమలు చేయడానికి నిరాకరించింది. అసలు 2020 నాటి ఆ తీర్పు, అందులోని నిబంధనలకు కాలదోషం పట్టాయని హంగేరీ వాదిస్తున్నది. ఈ అంశం మీద హంగేరీ ప్రధాని, ఈయూ ఎగ్జిక్యూటివ్ కమిటీ నిరంతరం ఘర్షణ పడుతూనే ఉంటారు. అంటే ముస్లిం వలసలకు అనుకూలంగా ఈయూ యూనియన్ దేశాల మీద నిబంధనలను రుద్దుతున్న విషయం అర్థమవుతుంది. ఈయూ న్యాయస్థానం లక్సెంబర్గ్‌లో ఉంది.



స్వీడన్, నార్వే, డెన్మార్క్, నెదర్లాండ్స్, స్విట్జర్లాండ్, ఇటలీ, ఫ్రాన్స్, హంగరీ, బ్రిటన్ వంటి దేశాల్లో జాతీయవాద పార్టీలు పార్లమెంట్, అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేశాయి. లా అండ్ జస్టిస్ పార్టీ (పోలెండ్), డేనిష్ పీపుల్స్ పార్టీ (డెన్మార్క్), ఫిడ్జ్ అండ్ జొబ్బిక్ పార్టీలు (హంగరీ), ఫ్రీడమ్ పార్టీ (ఆస్ట్రియా), సోషల్ డెమోక్రటిక్ పార్టీ (స్వీడన్), పార్టీ ఫర్ ఫ్రీడమ్ (నెదర్లాండ్స్), గోల్డెన్ డాన్ పార్టీ (గ్రీస్), ఇండిపెండెన్స్ పార్టీ (యు.కె) ఇందుకు ఉదాహరణలు.

అదృష్టవశాత్తు ఉదారవాద శిబిరంలోని కొందరైనా ఇంత కాలానికి కళ్లు తెరుస్తున్నారు. సంస్కృతి, తమ అస్తిత్వాలకు సంబంధించిన స్థానికుల భయాలూ, ముస్లిం వలసలలోని వాస్తవికతలూ ఇప్పుడు రెండూ పరిగణనలోనికి తీసుకోవలసినవేని వారు బాహాటంగా చెబుతున్నారు. ఆ పరిస్థితి భారతదేశంలో కూడా రావాలి. ★



ASVINS
Specialty Hospitals
Care • Cure • Comfort



**Dr. G. Suryanarayana Raju**
**M.S. MCh, FRCS, FUICC**
Chief of Surgical Oncology



**Dr. D Raghunadharao**
**MD, DM, FRCP (London), FACP**
Chief of Medical Oncology

# Asvins Cancer Clinics

**DR. G VIKRAM KUMAR**
MBBS, MD Immuno-hematology and Blood Transfusion (JIPMER),
Post Doctoral Fellowship in Clinical Hematology (CMC Vellore)
Consultant Hematology and Hemato-Oncology

**DR. BASUDEV POKHREL**
MBBS, MD Immuno-hematology and Blood Transfusion (JIPMER),
Post Doctoral Fellowship in Clinical Hematology (CMC Vellore)
Consultant Hematology and Hemato-Oncology

**DR. GUNDU NARESH**
MBBS, MD, DM (AIIMS)
Consultant Medical Oncologist & BMT Specialist

**DR. NADEEM AHMED**
MBBS, DM, (CI, Adyar), ECMO (UK)
Consultant Medical Oncologist & BMT Specialist

**DR. G V NAGARJUNA REDDY**
MBBS, MS(ENT-PGIMER), FHNS (RCS-LONDON)
Consultant Head and Neck Surgical Oncology

**DR. D. LEELA**
MD, DGO, DNB, FRCOG(UK)
Chief of Gynaecology, Gynaec Oncology & Preventive Oncology

**DR. RAMANI G.S.V**
MBBS, MS, FMAS
Consultant Gynaecology, Gynaec Oncology & Preventive Oncology

**DR. SRI KAMAKSHI K**
DNB (ENT), Fellowship in Head and Neck Surgical Oncology
Consultant Head and Neck Surgical Oncology




## WE EXPERTISE IN TREATING ALL CANCERS

**WE DO ALL TYPES OF RADICAL AS WELL AS ORGAN SPARING SURGERIES**

CHEMOTHERAPY • IMMUNOTHERAPY • TARGETED THERAPY • HORMONE THERAPY • BONE MARROW TRANSPLANT •

Breast Cancer, Oral Cancer, Lung Cancer, Intestinal Cancer, Esophageal & Stomach Cancer, Gynecological Cancer, Lymphoma / Blood Cancer, Bone Cancer / Sarcoma

**6-3-903/A&B, Raj Bhavan Road, Somajiguda, Hyderabad, Telangana 500082.**
www.asvinshospitals.com +91-40-2332 3344, +91 94404 45775

**2024 లోక్‌సభ ఎన్నికల తీర్పును ఏ కోణంలో చూడాలి? ఏ విధంగా అర్థం చేసుకోవాలి? అంటే, ఎవరిష్టం వారిది అన్నట్లు విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ప్రచారంలో రాజ్యాంగాన్ని పట్టుకు తిరిగిన, 'పెద్ద' పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మొదలు అష్టావక్ర చుక్కల కూటమి నేతలు అంటున్నట్లుగా బీజేపీ/ ఎన్డీఏకు ఆశించిన స్థాయిలో ప్రజామోదం లభించలేదు కాబట్టి, ప్రజలు తిరస్కరించారని అనుకోవచ్చునా? అదే 'పే..ద్ద' పార్టీ అధ్యక్షులవారు (?) అన్నట్లుగా బీజేపీ, 'సంఘ' పరివార్ భావజాలాన్ని, సనాతన ధర్మమార్గాన్ని ప్రజలు తిరస్కరించారని అనుకోవచ్చునా? ఇంకొందరు 'మీడియా' మేధావులు అన్నట్లుగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం పటిమను, ఎన్డీఏ పరిపాలనను ప్రజలు తిరస్కరించారని అనుకోవచ్చునా? లేదు.**

# ఒక గెలుపు ఒక హెచ్చరిక !

పదేళ్లు పాలించిన ఎన్డీఏ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించలేదు. బీజేపీ, ఎన్డీఏలకు ఆశించిన సీట్లు రాలేదు కానీ, రాజ్యాంగం నిర్దేశించిన మేరకు ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన మెజారిటీ దక్కింది. ఇండీ కూటమిలోని అన్ని పార్టీలకు కలిపివచ్చిన సీట్ల కంటే, బీజేపీకే ఎక్కువ సీట్లు, ఓట్లు వచ్చాయి. అందుకే, మూడవసారి నరేంద్ర దామోదర్‌దాస్ మోదీ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం కొలువు తీరింది. ముందే సిద్ధం చేసుకున్న వందరోజుల ప్రణాళికతో ముందుకు సాగుతోంది.

ఏది ఏమైనా బీజేపీ/ఎన్డీఏ తిరిగి అధికారంలోకి రాకూడదని, మోదీ మళ్లీ ప్రధాని కారాదని ఎన్నికల ప్రక్రియ ప్రారంభానికి చాలా ముందే విపక్షాలు 'దుష్ట' సంకల్పం చెప్పుకున్నాయి. ఫలితమే 'ఇండి' కూటమి. దేశ విదేశాల్లోని జాతి వ్యతిరేక శక్తులతో చేతులు కలిపాయి. ఎన్నికల సంఘం సహా ప్రభుత్వ వ్యవస్థలు అన్నిటిపైనా ఇష్టారాజ్యంగా విరుచుకుపడ్డాయి. రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాతను రాజకీయ రొంపిలోకి లాగారు. రాజ్యాంగమే ప్రమాదంలో పడిందని, బీజేపీ తిరిగి అధికారంలోకి వస్తే, రాజ్యాంగాన్ని చించి ముక్కలు చేస్తుందని, రిజర్వేషన్లు రద్దు చేస్తుందని అసత్య ప్రచారం సాగించారు. బీజేపీ 26 ఎస్సీ, ఎస్టీ నియోజక వర్గాలను కోల్పోయింది. ఇలా, ఏమిచేసినా, ఎంతగా దిగజారినా ప్రజలు విపక్షాలకు అధికారాన్ని అప్పగించలేదు. పదేళ్లుగా ప్రతిపక్ష హోదా అయినా లేని కాంగ్రెస్ పార్టీకి ఆ హోదా మాత్రమే ఇచ్చారు. విపక్షంగా నిరూపించుకోమని ఒక అవకాశం ఇచ్చారు. ఆ హోదా అయినా ఎలా దక్కిందో వేరే చెప్పనక్కరలేదు.



**రాజనాల బాలకృష్ణ**
**సీనియర్ జర్నలిస్ట్**

కానీ, ప్రజల తిరస్కారానికి గురైనా బుద్ధి మారని విపక్షాలు వికృత క్రీడను కొనసాగిస్తూనే ఉన్నాయి. మోదీ మంత్రిమండలి ప్రమాణస్వీకారం చేస్తున్న సమయంలోనే, జమ్ము కశ్మీర్‌లో చోటుచేసుకున్న ఉగ్రవాదుల దాడిని ఆసరా చేసుకుని విద్వేషం రగిల్చే విధంగా విమర్శలకు దిగారు. బీజేపీ/ఎన్డీఏ తిరిగి అధికారంలోకి వస్తే దేశంలో అగ్గి రాజేస్తామని రాహుల్, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ ముందే హెచ్చరించారు. ఈ హెచ్చరికకు, జమ్ము కశ్మీర్ తాజా ఉగ్రదాడికి సంబంధం ఉందా లేదా అనేది ఇప్పుడే చెప్పలేం.

అయినా మూడవసారి కొలువు తీరిన మోదీ 3.౦ ప్రభుత్వం వందరోజుల అభివృద్ధి ప్రణాళిక అమలుకు శ్రీకారం చుట్టిన సమయంలోనే విపక్షాలు అరాచక సృష్టికి శ్రీకారం చుట్టాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాహుల్, అరాచక రాజకీయాలకు కేరాఫ్ 'ఆప్' అధినేత అరవింద్ కేజ్రీవాల్, ఎస్పీ అధ్యక్షుడు అఖిలేష్ ఇతర నాయకుల నడక, నడత గమనిస్తే, గెలుపు ఓటములతో సంబంధంలేకుండా, విదేశీశక్తుల అండదండలతో విద్వేష పూరిత రాజకీయాలు సాగించేందుకు, దేశాన్ని ఛిన్నాభిన్నం చేసేందుకు సమాయత్తమవుతున్నారనే ఎక్కువ మంది అభిప్రాయం. ఆ విధంగా హిందూ సమాజం పైన, సనాతన ధర్మం పైన యుద్ధానికి అస్త్రశస్త్రాలతో సిద్ధమవుతున్నారు. ఫలితాలు వచ్చిన



గంటల వ్యవధిలోనే స్టాక్‌మార్కెట్‌లో కుట్ర అంటూ రాహుల్ గోల మొదలుపెట్టారు. మంత్రివర్గ కూర్పు, శాఖల కేటాయింపులో ఎన్డీఏ భాగస్వామ్య పార్టీల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం జరిగింది. సంకీర్ణయుగం వచ్చేసిందని విపక్షాలు, విపక్ష మీడియా మురిసిపోతున్నాయి. బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ అయితే మరో అడుగు ముందుకేసి, త్వరలో ఎన్డీఏ ప్రభుత్వం కూలిపోతుందని, 'ఇండి' కూటమి అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు.

నిజానికి ఇవేవీ కూడా అంత సులభం కాదు. ఈ హ్యాట్రిక్ విజయం ఒక రోజుతో వచ్చింది కాదు. ఒక వ్యక్తితో సాధ్యమైనదీ కాదు. వందేళ్లుగా వందల వేల లక్షల మంది హిందూ ధర్మ నిబద్ధులు, జాతీయవాద సైనికులు, స్వయంసేవకులు అకుంఠిత దీక్షతో నిర్మించుకున్న హిందూ జాతీయవాద పునాదులపై విరిసిన విజయం ఇది. ఇదే అంతిమ విజయమూ కాదు. విజయ ప్రస్థానంలో మరో మైలురాయి. ఇక్కడ మనం ఒకసారి బీజేపీ ప్రస్థానంలోకి వెళ్లి చూస్తే, కమల వికాసం క్రమానుగతిలో జరుగుతూ వచ్చిన వైనం స్పష్టమవుతుంది.

ఆవిర్భావం నుంచి బీజేపీ ఒకటే లక్ష్యం, ఒకటే గమ్యం అన్న విధంగా, హిందూ జాతీయ భావజాల పునాదులపై జాతి నిర్మాణం దిశగా అడుగులు వేస్తోంది. అందుకే, రెండే సీట్లున్నా, మూడొందల మార్క్ దాటినా జాతి నిర్మాణమే లక్ష్యంగా కలిసి వచ్చే వారందరినీ కలుపుకు పోతూ భారతీయ భావనతో

ముందుకు సాగుతోంది. ఈ ప్రస్థానంలో బీజేపీ, హిందుత్వ భావజాలం ఎదురు దెబ్బలు తిన్న మాట నిజం. అయినా, కమలదళం, ప్రతి వెనకడుగు నుంచి గుణపాఠాలు నేర్చుకుంటూ సాగుతోంది. 1984 కేవలం రెండు సీట్లతో తొలి అడుగు వేసిన బీజేపీ, 2019 ఎన్నికల్లో ఏకంగా 303 మార్క్‌ను చేరుకుంది.

నిజం. బీజేపీ,రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) నుంచి పుణికి పుచ్చుకున్న హిందూ'ధర్మ' మార్గంలో ఎదుగుతూ వచ్చింది. అడ్డదారుల్లో అధికారాన్ని అందుకునే ప్రయత్నం ఏనాడూ చేయలేదు. రాజకీయ అధికారం కోసం ఖాటా ఖట్ .. వాగ్దానాలు చేయలేదు. రాజకీయ అధికారం కంటే, జాతి నిర్మాణ కార్యానికి పెద్ద పీట వేస్తూ వచ్చింది. అందుకే నాలుగు పదుల కాలంలో తిరుగులేని శక్తిగా ఎదగడమే కాదు, గడచిన పదేళ్లలో దేశాన్ని అభివృద్ధిపథంలో ముందుకు తీసుకుపోవడంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో గౌరవాన్ని ఇనుమడింప చేసింది.

గుజరాత్‌లో 1984లో 18.64 శాతం ఓట్లతో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా నిలచిన బీజేపీ, అదే సంవత్సరం మధ్యప్రదేశ్, 29.99 శాతం, రాజస్థాన్ 23.69 శాతం, హిమాచల్‌ప్రదేశ్‌లో 23.27 శాతం, ఢిల్లీలో 18.85 శాతం ఓట్లతో, మహారాష్ట్రలో 10.07 శాతం, హరియాణాలో 7.54 శాతం , మణిపూర్‌లో 6.96 శాతం , బిహార్‌లో 6.92 శాతం, ఉత్తర్‌ప్రదేశ్‌లో 6.42, కర్ణాటకలో 4.68, , పంజాబ్‌లో 3.39, కేరళలో 1.75 శాతం, ఒడిశాలో 1.18శాతం , త్రిపురలో 0.77 శాతం తమిళనాడులో 0.07 శాతం, బెంగాల్ 0.40 శాతం, అస్సాంలో 0.37 శాతం ఓట్లు దక్కించుకుంది. క్రమంగా బలం పెంచుకుంటూ 1990లో మధ్యప్రదేశ్, రాజస్థాన్, హిమాచల్‌లో, 1991లో ఉత్తర్‌ప్రదేశ్‌లో, 1993లో ఢిల్లీలో, 1995లో గుజరాత్, మహారాష్ట్ర(శివసేనతో కలిసి)లలో తొలిసారి ప్రభుత్వాలు ఏర్పాటుచేయగలిగే స్థాయికి వచ్చింది. తొలి ఎన్నికల్లో 10 శాతానికి పైగా ఓట్లు సాధించిన రాష్ట్రాల్లో కమలదళం తొలి పదేళ్లలోనే ప్రభుత్వాలు ఏర్పాటుచేసింది. ఒకటి రెండు శాతం ఓట్లు లేని ఈశాన్య రాష్ట్రాల్లోనూ బీజేపీ ప్రచండ శక్తిగా ఎదిగింది. అస్సాం, త్రిపుర సహా ఈశాన్య రాష్ట్రాల అంతటా బీజేపీ ప్రభంజనం కనిపిస్తోంది. ఈ నాలుగు దశాబ్దాల్లో ప్రపంచంలోకెల్లా అతిపెద్ద పార్టీగా అవతరించింది. కేరళ, తమిళనాడు, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ మినహా అన్ని రాష్ట్రాల్లోనూ సొంతంగానో, మిత్రపక్షాలతో కలిసో ప్రభుత్వాలను ఏర్పాటుచేయగలిగింది. ప్రస్తుతం బీజేపీ 22 రాష్ట్రాల్లో అధికారంలో ఉంది.

1984 నుంచి 2004 వరకు వాజ్‌పేయీ, అద్వానీ బీజేపీని నడిపించారు. 1996, 1998, 1999 ఎన్నికల్లో దేశంలో అతిపెద్ద పార్టీగా అవతరించింది. వాజ్‌పేయీ నేతృత్వంలో, రెండుమార్లు సంకీర్ణ ప్రభుత్వాలను నడిపింది. మూడవ మారు పూర్తిగా ఐదేళ్లు అటల్‌జీ సారథ్యంలో 24 పార్టీల సంకీర్ణ ప్రభుత్వం అధికారంలో ఉంది.

అదే సమయంలో ఇతర పార్టీలకు భిన్నంగా బీజేపీ వ్యక్తులపై ఆధారపడకుండా, హిందుత్వ భావజాల మార్గంలో సంస్థాగతంగా బలోపేతమైంది. బీజేపీ ఎదుగుదలను సీట్లు ఓట్ల లెక్కన చూడడం కంటే, భావజాల వ్యాప్తి కోణంలో చూడవలసిన అవసరం ఉందనే వాస్తవాన్ని పెద్దలు గుర్తు చేస్తున్నారు. ఈ కోణంలో చూసినప్పుడు, ఈ ఎన్నికల ఫలితాలను, మరింత లోతుగా విశ్లేషించుకోవలసిన అవసరం ఉంది. కనిపించే శత్రువుతో పాటుగా కనిపించని శత్రువు విషయంలోనూ మరింత అప్రమత్తంగా ఉండవలసిన అవసరాన్ని ఎన్నికల ఫలితాలు నొక్కి చెపుతున్నాయి. ★

డా. ఐ.వి.మురళీకృష్ణశర్మ

# ఓడినా పైచేయి అంటున్న హస్తం

ఓడినవారు తమ పరాజయం బయటపడకుండా ఎదుటివారి విజయాన్ని తక్కువ చేస్తూ పైశాచిక ఆనందం పొందుతుంటారు. లోక్‌సభ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరు ఇలానే ఉంది. రెండు పర్యాయాలు అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ గతం కంటే మూడోసారి మెరుగుపడ్డాం అనే ఆనందంలో వాస్తవ పరిస్థితులను విస్మరిస్తున్నది. ఎన్నికల్లో సంఖ్యాపరంగా గెలిచిన వారిదే అంతిమ విజయం అనే ప్రాథమిక సూత్రాన్ని ఉద్దేశపూర్వకంగా తెలియనట్టు నటిస్తూ బీజేపీపై మానసిక యుద్ధాన్ని ప్రారంభించింది కాంగ్రెస్.

**240 కంటే 99 ఎక్కువా..?**

'మోదీని ప్రజలు తిరస్కరించారు', 'మోదీది నైతిక ఓటమి' అని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ, 'యూపీలో తక్కువ స్థానాలు వచ్చాయి కాబట్టి మోదీ రాజీనామా చేయాలి' అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదం. బీజేపీకి 240 స్థానాలు సాధించి పెట్టిన మోదీని ప్రజలు తిరస్కరించారని చెప్పడం, కాంగ్రెస్‌కు 99 స్థానాలే సాధించి పెట్టిన రాహుల్‌గాంధీని ఆమోదించారని భావించడం విచిత్రం. ఇందులో రేవంత్ డిమాండ్ మరింత హాస్యాస్పదం. జరిగినవి పార్లమెంట్ ఎన్నికలన్న సంగతి సానుకూలంగా విస్మరించి అధిష్ఠానం మెప్పు పొందేందుకు రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో పరిశీలిస్తే కర్ణాటకలో బీజేపీ అధిక స్థానాలు పొందింది. హిమాచల్‌ప్రదేశ్‌లో ఆ పార్టీ ఒక్క స్థానం కూడా సాధించలేదు. తెలంగాణలో కాంగ్రెస్‌తో సమానంగా బీజేపీ 8 సీట్లు గెలిచింది. రేవంత్ రెడ్డి చెప్పిన సూత్రాన్ని అనుసరించి ఆ రాష్ట్రాల కాంగ్రెస్ ముఖ్యమంత్రులు మొదట రాజీనామా చేసుంటే బాగుండేది.

పదేళ్ల మన్మోహన్‌సింగ్/యూపీఏ ప్రభుత్వాన్ని గద్దె దింపిన ప్రజలు అనంతరం మరో మూడు పర్యాయాలు కాంగ్రెస్‌ను విశ్వసించలేదనే వాస్తవాన్ని ఆ పార్టీ నేతలు ఇప్పుడైనా గ్రహించాలి. 2004లో 26 శాతం ఓట్లతో 145 సీట్లు, 2009లో 28 శాతం ఓట్లతో 206 సీట్లు సాధించి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్, 36 శాతం ఓట్లతో 240 స్థానాలు సాధించిన మోదీని అభిశంసిస్తున్నది. 2014లో కాంగ్రెస్‌ను కేవలం 19 శాతం ఓట్లతో 44 స్థానాలకు, 2019లో 19 శాతం ఓట్లతో 52 స్థానాలకే పరిమితం చేశారు. ఇది ప్రజావ్యతిరేకతకు గీటురాయి. కానీ పదేళ్ల తరువాత సహజంగా ఏర్పడే ప్రభుత్వ వ్యతిరేకతను తట్టుకొని మూడోసారి కూడా అధికారానికి చేరువగా వచ్చిన పార్టీకి ప్రజామోదం లేదని విమర్శించడం కాంగ్రెస్‌కే చెల్లింది.

మోదీ ఇచ్చిన 'అబ్ కీ బార్ 400 పార్' నినాదం లక్ష్యం నెరవేరలేదు కాబట్టి ఆయన పాలనను ప్రజలు తిరస్కరించినట్టు సంబరపడుతున్న కాంగ్రెస్ నేతలు తాము వంద స్థానాలు కూడా సాధించలేదనే వాస్తవాన్ని విస్మరిస్తున్నారు.

దేశంలో ఎన్నికలకు ముందు, అనంతరం కూడా మోదీనే మరోసారి ప్రధానమంత్రి అవుతారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే అవకాశాలే లేవనే వాతావరణం ఎన్నికలకు ముందే నెలకొంది. అది కాంగ్రెస్‌కు కూడా తెలుసు. అందుకే మొదట ఎగ్జిట్ పోల్స్ చర్చల్లో పాల్గొనకూడదని నిర్ణయించిన కాంగ్రెస్ అనంతరం నిర్ణయం మార్చుకుంది. ఎన్నికలు ముగియగానే ఆ పార్టీ నేతలు, సానుభూతిపరులు ఈవీఎంపై ఎప్పటిలానే విమర్శలు ఎక్కుపెట్టి ఫలితాల అనంతరం మౌనం పాటించారు.

**ప్రభుత్వం ఏర్పాటే లక్ష్యంగా '400 పార్' నినాదం**

2024 ఎన్నికల్లో గమనించాల్సిన ప్రధాన అంశం 'అబ్ కీ బార్ 400 పార్' అనే నినాదం ఒక మానసిక యుద్ధం. ఒక పర్యాయమే అధికారంలో ఉన్నా ప్రభుత్వ వ్యతిరేకత ఏర్పడుతున్న ప్రస్తుత


ప్రియాంక

పరిస్థితుల్లో వరుసగా మూడోసారి అందలమెక్కడం సులభం కాదని తెలిసిన బీజేపీ ప్రతిపక్షాలపై పైచేయి సాధించాలనే లక్ష్యంగా '400 పార్' నినాదాన్ని ముందుకు తెచ్చింది. 400 స్థానాలు రాకపోయినా మరోసారి ప్రభుత్వం ఏర్పాటే లక్ష్యంగా బీజేపీ ముందుచూపుతో ఎన్నికలకు ముందే బిహార్‌లో నీతీశ్‌కుమార్‌తో, ఏపీలో చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్‌లతో పొత్తు కుదుర్చుకుంది. అంతిమంగా 'ఇండి' కూటమి తిరిగి ఎన్డీఏ అధికారంలోకి రావడాన్ని మాత్రం ఆపలేకపోయింది. ఈ పరిణామాలను గమనిస్తే ఎన్డీయే కూటమి 'ఇండి' కూటమిపై మానసికంగా చేసిన యుద్ధంలో విజయం సాధించినట్టే.

ఈ ఫలితాలతో దేశంలో బీజేపీ పని అయిపోయి నట్టేనని, రాబోయేది కాంగ్రెస్‌దే రాజ్యం అంటూ బీజేపీ వ్యతిరేకులు పెద్ద ఎత్తున్న ప్రచారం చేస్తున్నారు. వివిధ రాష్ట్రాల్లో ప్రత్యేకించి పెద్ద రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రస్తుత రాజకీయ పరిస్థితిని పరిశీలిస్తే ఆ ఊహలు వాస్తవికతకు ఎంత దూరంలో ఉన్నాయో తెలుస్తుంది. యూపీ, బిహార్, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్, గుజరాత్, ఒడిస్సా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభావం నామమాత్రమే అని ఫలితాలను బట్టి తెలుస్తుంది. యూపీలో బీజేపీని అడ్డుకున్నాం అని తృప్తి చెందుతున్న కాంగ్రెస్, అక్కడ ఎస్పీ సహకారంతో సాధించిన సీట్లు 6 మాత్రమే. తమిళనాడులో డీఎంకే స్నేహంతో 9, మహారాష్ట్రలో ఉద్ధవ్‌ఠాక్రే, శరద్‌పవార్ తోడవడంతో 13 స్థానాలు గెలిచింది. ఈ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఒంటరిగా బరిలోకి దిగితే రిక్తహస్తమే. రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ఇప్పటికీ కోలుకోలేక నోటాతో పోటీపడుతోంది.

అధికారంలో ఉన్న కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లో బీజేపీతో ముఖాముఖి తలపడిన కాంగ్రెస్ మూడు రాష్ట్రాల్లోనూ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ కంటే అధిక ఎంపీ స్థానాలు గెలవలేక పోయింది. రాజస్థాన్‌లో బీజేపీకి గట్టి పోటీ ఇచ్చి 8 సీట్లు గెలిచింది. పంజాబ్‌లో, కేరళలో 'ఇండి' కూటమిలో భాగస్వాములు ఆప్, వామపక్షాలపై ఆధిపత్యం సాగించి ఎక్కువ సీట్లు గెలవడం కాంగ్రెస్ పార్టీకి కొంత ఉపశమనం. కాంగ్రెస్ అధిక స్థానాలు సాధించిన పంజాబ్, కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో బీజేపీ ఆ పార్టీకి ప్రధాన ప్రత్యర్థి కాకపోవడం ఇక్కడ గమనించాల్సిన అంశం. మరోవైపు ఒకప్పుడు కేంద్రంలో, పలు రాష్ట్రాల్లో ఏకచ్ఛత్రాధిపత్యంగా పరిపాలించిన కాంగ్రెస్ ఇప్పుడు సొంతంగా మూడు రాష్ట్రాల్లో మాత్రమే అధికారంలో ఉంది.

ఫలితాల అనంతరం ప్రకటనలతో ఊదర గొడుతున్న రాహుల్ గాంధీ మరో అడుగు ముందుకేసి వారణాసిలో ఆయన సోదరి ప్రియాంక వాద్రా పోటీ చేసుంటే నరేంద్ర మోదీ ఓడిపోయే వారని చెప్పడం ఒకరకమైన వెర్రికి పరాకష్ట. ఉత్తరప్రదేశ్‌లో ప్రియాంక గాంధీ ప్రభావం అంతుంటే ఆమె 2020లో రాష్ట్ర పార్టీ పగ్గాలు చేపట్టిన అనంతరం 2022లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ రాష్ట్రంలో రెండున్నర శాతం ఓట్లతో కేవలం రెండు స్థానాలే సాధించిందనే విషయాన్ని మర్చిపోయి నట్టున్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఉన్న వాస్తవిక పరిస్థితులు తెలిసిన కాంగ్రెస్ 2029 ఎన్నికలే లక్ష్యంగా ఇప్పటి నుంచే బీజేపీపై, నరేంద్ర మోదీపై ప్రకటనలతో మానసిక యుద్ధం ప్రారంభించిందని భావించవచ్చు.

**ప్రతిపక్ష హోదా రాగానే సీఎల్పీ నేతగా రాహుల్**

పదేళ్లు ప్రతిపక్ష హోదాకు కూడా నోచుకోని కాంగ్రెస్‌కు ఇప్పుడు ఆ అవకాశం దక్కడంతో పార్టీలో 'గాంధీ' కుటుంబం భజన ఊపందుకుంది. 2014, 2019 లోక్‌సభలో సీఎల్పీ నేతలుగా మల్లికార్జున్ ఖర్గే, అధీర్ రంజన్ చౌదరీలను ఎంపిక చేసిన పార్టీ ఇప్పుడు ప్రతిపక్ష హోదా రాగానే రాహుల్ గాంధీని సీఎల్పీ నేతగా ఎన్నుకునేందుకు సిద్ధమవుతోంది. గతంలో 52 స్థానాలున్న కాంగ్రెస్ ఇప్పుడు 99 సీట్లలో గెలవడంతో రాహుల్‌ను కీర్తిస్తున్న భజన పరులు జాతీయ అధ్యక్షులు ఖర్గే ఊసే ఎత్తడం మానేసి 'గాంధీ' భజనకు పరిమితమయ్యారు.

1984 ఎన్నికల అనంతరం సొంతంగా మెజార్టీ సాధించని కాంగ్రెస్ ఇప్పుడు బీజేపీ 240 సీట్లకే పరిమితమై ఇతర పార్టీలపై ఆధారపడడంతో ప్రస్తుత మోదీ ప్రభుత్వం త్వరలో పడిపోతుందని వ్యాఖ్యా నిస్తుంది. ఇక్కడ గమనించాల్సిన విషయం ఎన్డీఏ కూటమి అవకాశవాద రాజకీయాలతో ఏర్పడినది కాదు. కూటమిలోని పార్టీలన్నీ బీజేపీ నేతృత్వంలో కలిసికట్టుగా పోటీ చేశాయి. ఇందుకు భిన్నంగా ఫలితాలు రాగానే కాంగ్రెస్ కూటమిలోని పార్టీలను అధికారం కోసం తమవైపు తిప్పుకోవాలని ప్రయత్నించింది. పాత మిత్రులు జేడీ (యూ)కు గాలం వేయాలని చూసి భంగపడిరది.

ఎన్డీఏలో లుకలుకల కోసం కాచుకొని కూర్చున్న కాంగ్రెస్ 'ఇండి' కూటమిలో తనకున్న గుర్తింపు ఎంత పదిలమో ఆలోచించాలి. పలు రాష్ట్రాల్లో బలహీన పడుతున్న కాంగ్రెస్ భవిష్యత్ 'ఇండి' కూటమిలోని ఇతర పార్టీల దయాదాక్షిణ్యాలపైనే ఆధారపడి ఉంది. కాంగ్రెస్‌కు పట్టున్న కేరళ, పంజాబ్ రాష్ట్రాల్లో అవకాశవాద మిత్రులు వామపక్షాలతో, ఆప్‌తో పోరు తప్పదు. ఆప్ ఏ రాష్ట్రంలో ఎప్పుడు ఎలా వ్యవహ రిస్తుందో మిలియన్ డాలర్ ప్రశ్నే. తమిళనాడులో స్టాలిన్, మహారాష్ట్రలో శరద్ పవార్, ఉద్ధవ్‌ఠాక్రే ఎలా చెబితే అలా నడుచుకోవాలి. సంచలనాలకు కేంద్రమైన మమతా బెనర్జీ 'ఇండి' కూటమిలోనే ఉన్నా బెంగాల్‌లో కాంగ్రెస్‌ను చేరదీయరు. యూపీ, బీహార్‌లో అఖిలేష్, తేజస్వీలు కాదంటే కాంగ్రెస్‌కు అక్కడ పుట్టగతులే ఉండవు.

ఈ పరిణామాల మధ్య లోక్‌సభ ఎన్నికల ఫలితాల అనంతరం హస్తం నేతల వ్యవహార శైలి, ప్రకటనలు చూస్తుంటే ఓడినా నాదే పైచేయి అన్నట్టు ఉంది. ఎన్నికల్లో గెలుపోటములు సహజం. ప్రజాభిమానం ఉన్ననాళ్లకు అధికారం దక్కుతుంది. ప్రజాగ్రహానికి గురైనవారు చతికిలపడతారు. ప్రజాదరణ ఎలా పొందాలో ఆలోచించకుండా ప్రజాభిప్రాయానికి భిన్నంగా ఆత్మ సంతృప్తికి అనుకూలంగా లెక్కలేసుకుంటూ మనమేమి చెప్పినా, ఏమి చేసినా చెల్లుతుందనుకుంటూ ప్రవర్తిస్తే ఇప్పటికే ముచ్చటగా మూడుసార్లు భంగపడ్డ కాంగ్రెస్ హస్తవాసి భవిష్యత్తులో కూడా మారదు.

**వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్**

టీఎన్. భూషణ్




# మోదీ స్ఫూర్తి.. చంద్రబాబు దీక్ష.. పవన్ ప్రతిజ్ఞలతో
# ఏపీలో ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం ప్రమాణం

**ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు చేసిన ప్రమాణస్వీకారం, ఆ సందర్భంగా శుభాకాంక్షలు తెలిసిన ప్రధాని నరేంద్రమోదీ.. వారిద్దరిలో కన్పించిన భావోద్వేగాలు ఈ సన్నివేశాన్ని తిలకిస్తోన్న ప్రజల కన్నుల్లో ఆనందబాష్పాలు తెప్పించాయి. బీజేపీ, టీడీపీ, జనసేనలతో కూడిన ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం తాము కోరుతున్న లక్ష్యాలు, ఆశించిన అభివృద్ధి సాధించగలదనే ఆనందం వారిలో కనిపించింది. ముఖ్యంగా రాష్ట్రంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రభావవంతమైన నేతగా అవతరించారు. అయిదేళ్లుగా జగన్ ప్రభుత్వపు ఆరాచకత్వాన్ని ఎదుర్కొంటూ కూటమి ద్వారానే ఈ ప్రభుత్వాన్ని ఓడించగలమనే సత్యాన్ని ముందుగానే గ్రహించారు. తెదేపా,బీజేపీలను ఒప్పంచి కూటమి కట్టించారు. తమ పార్టీ ఆశించిన సీట్లు కూడా తగ్గించుకుని కూటమి కట్టి అవిశ్రాంత ప్రచారం చేసి ఎన్నికల్లో గెలిచారు. కూటమికి 164 స్థానాలు రావడంలో ఆయన కృషి ఎంతో ఉంది.**

ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా అశేష ప్రజానీకం సమక్షంలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు జూన్ 12న ప్రమాణస్వీకారం చేశారు. కృష్ణా జిల్లా కేసరపల్లిలోని ఐటీపార్కు వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రాంగణంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ చంద్రబాబు చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, జేపీ నడ్డా, నితిన్ గడ్కరీతో పాటు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ, సినీ ప్రముఖులు చిరంజీవి, రజనీకాంత్ దంపతులు తదితర ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం ముగిసిన వెంటనే వారందరూ చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలియచేశారు. ప్రధాని అభినందనలు తెలియచేస్తున్నప్పుడు చంద్రబాబు తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. మోదీ కూడా అదే రీతిలో స్పందించారు. జగన్ ప్రభుత్వంపై అయిదేళ్ల పోరాటం, 54 రోజుల జైలు జీవితంలో పడిన ఆవేదన, ఎన్నికల్లో ప్రభుత్వం తప్పులపై ప్రచారం చేస్తూ పడిన బాధను ప్రధాని గాఢ పరిష్వంగంలో సాంత్వన పొందారు. మోదీ కూడా తన సహచరుడిని అనునయిస్తూ తానున్నానని ధైర్యంచెప్పారు. ఈ సన్నివేశం మూడు పార్టీల కార్యకర్తలు, నాయకుల్లో కూడా భావోద్వేగాన్ని కలిగించింది. కార్యక్రమానికి హాజరైన ఎన్‌టిఆర్ కుటుంబసభ్యులు కూడా చంద్రబాబు ప్రమాణ స్వీకారం సన్నివేశం చూస్తూ ఉద్వేగానికి లోనయ్యారు. బాధితులకు నేనున్నానని సాక్షాత్ దేశ ప్రధాని నరేంద్రమోదీ భరోసా ఇవ్వడంతో ఈ ప్రమాణ స్వీకారాన్ని టీవీల్లో చూస్తున్న ప్రజల్లో కూడా ఆనందబాష్పాలు వచ్చాయి.

రాష్ట్రంలో ఏర్పడ్డ కూటమి డబుల్ ఇంజన్ సర్కారు ఇక అత్యంత వేగంతో పనిచేసి అభివృద్ధి సాధిస్తుందనే భరోసా కూడా ప్రజలకు కలిగింది. అంతకుముందు పదవీ ప్రమాణ స్వీకారంతో పాటు, ప్రభుత్వ రహస్యాల పరిరక్షణ ప్రమాణాన్ని కూడా చంద్రబాబు చేత గవర్నర్ చేయించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయడం ఇది నాల్గవసారి. ఉమ్మడి రాష్ట్రంలో




చంద్రబాబు ప్రమాణ స్వీకారం



పవన్ ప్రమాణ స్వీకారం

# పవనమా! ప్రభంజనమా?



'ఆయన పవన్ కాదు, తుపాన్...' జనసేనానిని చూపిస్తూ ఒక సందర్భంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ అన్నమాట ఇది. ఇప్పుడు తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు సహా అంతా ముక్తకంఠంతో చెబుతున్న మాట– ఆంధ్రప్రదేశ్‌లో ఎన్‌డీఏ కూటమి గెలుపులో జనసేన అధినేత పవన్ కల్యాణ్ కీలక పాత్ర పోషించారు. వైసీపీకి కేవలం 11 స్థానాలు రావడానికి ఒక రకంగా పవన్‌కల్యాణ్ ప్రజల్లో తీసుకొచ్చిన చైతన్యం, ప్రతిపక్షాల ఓట్లు చీలకుండా ఒక్కటి చేయడం కూడా కారణమే. పవన్‌లోని అన్ని పార్శ్వాలను పరిశీలించడంలో జగన్ భజన బృందం దారుణంగా విఫలమైంది. ఆయన ఆవేశపూరితంగా ఉపన్యాసాలు ఇచ్చేవారు. నిజమే, కానీ ఆ ఆవేశం వెనుక ఆయన దృఢదీక్షను నాటి అధికార పక్షం గుర్తించడానికి నిరాకరించింది. ఆయన సినిమాలలో నటించారు. కానీ రాజకీయ నేతగా వాస్తవికంగా ఉన్నారు. అది గమనించడంలోను ప్రస్తుత విపక్షం విఫలమయింది. ప్రజలకు ఏదో చేయాలన్న ఒక ఆర్తి ఆయనలో చాలామంది చూసిన మాట కూడా నిజమే.

అయిదేళ్లలో జగన్ సాగించిన అరాచకాలు, అవినీతికి అంతే లేకుండా పోయింది. చంద్రబాబు, లోకేశ్, ఇతర టీడీపీ నాయకులు నిజంగానే ఒక క్లిష్ట పరిస్థితిలో, సందిగ్ధంగా ఉండిపోయిన కాలంలో పవన్ వారిని మళ్లీ రంగంలో దిగేలా చేశారు. జైలులో ఉండగా పవన్ వచ్చి కలవడం పెద్ద మలుపు అని సాక్షాత్తు చంద్రబాబునాయుడే అంగీకరించిన మాట నిజం. అప్రజాస్వామిక వ్యవహారం, ప్రజా వ్యతిరేకవిధానాలు, పన్నుల భారాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వీటిని ప్రశ్నించిన ప్రతిపక్షాలను అణచివేసేందుకు ప్రయత్నించింది. బీజేపీ, టీడీపీ నాయకులతో పాటు జనసేన నాయకులు, కార్యకర్తలు కూడా అణచివేతకు గురై, అక్రమ కేసుల బారిన పడ్డారు. ఈ అణచివేత ప్రయత్నం నుంచే పవన్‌లో కసి పెరిగింది. "జగన్‌ను అథః పాతాళానికి తొక్కక పోతే నా పేరు పవన్ కల్యాణ్ కాదు.. నా పార్టీ జనసేన కాదు" అని హెచ్చ రించారు. నిజానికి గర్జించారు. పిఠాపురం నుంచి పోటీ చేసిన పవన్‌ను ఓడించడానికి వైసీపీ ఎంతో మంది నాయకులను ఇన్‌ఛార్జులుగా దించింది. భారీగా డబ్బు వెదజల్లింది. పవన్‌ను వ్యక్తిగతంగా విమర్శించేందుకు తీవ్ర ప్రయత్నం చేసింది. దీంతో జనసేనలో కార్యకర్తల్లో మరింత పట్టుదల పెరిగింది. వైసీపీ పార్టీ ఎంతగా ప్రలోభ పెట్టినా స్థానికులు మాత్రం పవన్‌నే గెలిపించారు. ఇక మొత్తంగా పవన్ తన పదునైన విమర్శలతో జగన్‌కు పగలే చుక్కలు చూపించారు. పోటీ చేసిన అన్ని అసెంబ్లీ, లోక్‌సభ స్థానాలను దక్కించుకుని వంద శాతం స్ట్రైక్ రేటుతో అద్భుతమే చేశారు. ముద్రగడ వంటి వారు కూడా పవన్ విషయంలో తడబడ్డారనే చెప్పాలి. తన పేరు, నిజానికి కులం మార్చుకుంటానని ముద్రగడ పద్మనాభం వ్యర్థ ప్రలాపం చేసి అభాసు పాలయ్యారు.

1995లో మొదటిసారి, 1999లో రెండోసారి ముఖ్యమంత్రిగా విధులు నిర్వహించారు. రాష్ట్ర విభజన అనంతరం 2014లో మూడోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు.

**పవన్ ప్రమాణ స్వీకారం**

చంద్రబాబు ప్రమాణస్వీకారం అనంతరం జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ఆ సమయంలో సభాప్రాంగణం నినాదాలతో హోరెత్తింది. కొందరు జనసేన కార్యకర్తలు సీఎం, సీఎం అంటూ నినాదాలు చేయడం వినిపించింది. పవన్ ప్రమాణం చేస్తున్న సమయంలో చిరంజీవి, నాగబాబులతో పాటు ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా హాజరైన మెగా కుటుంబ సభ్యులు ఉద్వేగ్నతకు లోనయ్యారు. ప్రమాణస్వీకారం పూర్తయ్యాక వేదికపై ఉన్న ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తదితరుల ఆశీస్సులు తీసుకున్నారు. చిరంజీవికి పాదాభివందనం చేశారు. పవన్ తరువాత వరుసగా నారా లోకేష్, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, నాదెండ్ల మనోహర్, పొంగూరు నారాయణ, వంగలపూడి అనిత, బీజేపీ





సత్యకుమార్

ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్, నిమ్మల రామానాయుడు, ఎన్‌ఎండి ఫరూక్, ఆనం రామనారాయణ రెడ్డి, పయ్యావుల, కేశవ్, అనగాని సత్యప్రసాద్, కొలుసు పార్థసారథి, డొలా బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్, కందుల దుర్గేష్, గుమ్మడి సంధ్యారాణి, బిసి జనార్దన్ రెడ్డి, టిజి భరత్, సంజీవరెడ్డి సవిత, వాసంశెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస్, మండిపల్లి రామ్‌ప్రసాద్ రెడ్డిల చేత గవర్నర్ ప్రమాణం చేయించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి రాష్ట్ర నలు మూలల నుంచి పెద్ద సంఖ్యలో కూటమి శ్రేణులు తరలివచ్చాయి. ట్రాఫికు సమస్య కారణంగా 10

1982లో ఎన్‌టీఆర్‌ను చూసి కాంగ్రెస్ ఏ విధంగా తక్కువ అంచనా వేసిందో, ఇవాళ పవన్‌ను చూసి వైఎస్‌ఆర్ సీపీ కూడా అదే విధంగా వ్యవహరించింది. ఒక ప్రయత్నంలో పవన్ ఎన్నికల సమరం వీగి పోయి ఉండవచ్చు. అంతమాత్రాన అదే ఆయన అంతిమ పోరాటమని ఎద్దేవా చేయడం జగన్ బృందం చేసిన పెద్ద తప్పిదం. జగన్ బృందంలోని వాక్శూరు లందరికీ, గూండాలందరికీ కూడా పవన్ సమాధానం ఇవ్వగలిగారు.

**పదేళ్ల పోరాటం**

జనసేనను నెలకొల్పి టీడీపీ, బీజేపీతో కలిసి 2014లో తొలి ఎన్నికలకు సిద్ధమయ్యారు. ఆ ఎన్నికల్లో పవన్ పోటీచేయలేదు. కూటమి అభ్యర్థుల తరపున ప్రచారం చేశారు. ఆయన చొరవతో ఏర్పడిన కూటమి ఆ ఎన్నికల్లో ఘన విజయం సాధించి అధికారం అందుకుంది. 2019లో కూటమిలోని మూడు పార్టీలూ వేర్వేరుగా పోటీ చేశాయి. అప్పట్లో పవన్ ఒంటరి పోరుకు మొగ్గు చూపారు. ఆ ఎన్నికల్లో వైసీపీ విజయం సాధించింది. ఇప్పుడు కూడా ఆయనే రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా మారారు. 2019 నుంచి ఐదేళ్లుగా జగన్ అరాచక పాలనను అంతం చేయడానికి పవన్ పెద్ద యుద్ధమే చేశారు. పపన్ పవర్ తెలిసిన వైసీపీ తొలినుంచీ ఆయననే టార్గెట్ చేసింది. ‘నాలుగు పెళ్లిళ్లు, దత్త పుత్రుడు, ప్యాకేజీ స్టార్’ అంటూ.. వ్యక్తిత్వ హననానికి పెద్దఎత్తున పాల్పడింది. ఆయన రచిస్తున్న పొత్తు వ్యూహ బలం ముందుగానే గుర్తించి వేసిన ఎత్తు ఇది. మరోవైపు ‘సింహం సింగిల్‌గా వస్తుంది’ అంటూ పొత్తు కుదరకుండా చివరిదాకా వైసీపీ పెద్దలు ప్రయత్నించారు. జనసైనికుల్లోకి కొంతమేర ఈ ప్రచారం పోయింది. దీంతో పవన్ తగ్గుతారని వైసీపీ పెద్దలు అంచనావేశారు. అయినా ఆయన ‘తగ్గేదే లేదన్న’ట్టు జనంలోకి దూసుకెళ్లారు. ఇటు జగన్.. అటు కాపు పెద్దలుగా చెలామణి అవుతున్నకొందరితో తలపడుతూనే, పార్టీని చక్కదిద్దు కున్నారు. నిజానికి, ఎన్నిక ఏదైనా ఎవరు గెలవాలో... ఎవరు ఓడాలో నిర్ణయించేది జనసేన పార్టీనే అని ఎప్పుడో పవన్ ప్రకటించారు.

**కూటమిలో కీలకం**

టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తులో పవన్ కీలక పాత్ర పోషించారు. అసలు మూడు పార్టీల మధ్య పొత్తు ఉంటుందా అన్న అనుమానాలు తొలుత వ్యక్తం అయ్యాయి. అయిదేళ్లుగా వైసీపీ ప్రభుత్వంపై బీజేపీ ఒంటరి పోరాటం చేసి విజయం అంచుకు చేరి ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించుకున్న తరుణంలో పవన్ పొత్తు ప్రస్తావన తెచ్చారు. ఇటు చంద్రబాబు, అటు బీజేపీ పెద్దలను ఒప్పంచి కలసి పోటీ చేసేందుకు అన్నీ తానై వ్యవహరించారు. ఈ క్రమంలో తన పార్టీ పోటీచేసే స్థానాలను తగ్గించుకో వాల్సి వచ్చినా, ఆయన సంతోషంగా సమ్మతించారు. తొలుత టీడీపీ, జనసేన మధ్య పొత్తు కుదిరింది. ఆ తర్వాత బీజేపీని పవన్ అందులో భాగస్వామిని చేశారు. జగన్ ఓడించడమే లక్ష్యమని ఆయన చేసి చూపించారు..



**మోదీ ప్రశంస**

ఢిల్లీలో జరిగిన ఎన్‌డిఏ కూటమి సమావేశంలో ప్రధాని మోదీ ప్రసంగిస్తూ, పవన్ పోరాటాన్ని ప్రశంసించారు. ఈ పక్కన కూర్చున్నది జనసేన అధ్యక్షుడు పవన్ కాదు.. ఒక తుఫాన్’.. అని ప్రధాని నరేంద్రమోదీ ఓరకంటితో నవ్వుతూ చేతివేలిని సమీపంలోనే కూర్చుని ప్రసంగాన్ని వింటున్న పవన్ వైపు చూపిస్తూ అన్నారు.

అంతే, ఒక నిమిషం పాటు సెంట్రల్ హాల్ కరతాళ ధ్వనులతో మోగింది. పవన్ పోరాటాన్ని తుపాన్ ఉధృతితో పోల్చారు. ఈ వ్యాఖ్యలు దేశం యావత్తూ విస్తృతంగా దూసుకెళ్లాయి. ఆంధ్రప్రదేశ్ ప్రజలు తిరుగులేని తీర్పు ఇచ్చారని, దాని వెనుక చంద్రబాబు, పవన్ కల్యాణ్ కృషి ఎంతో ఉందని మెచ్చుకున్నారు. ప్రధాని ప్రశంసకు ప్రతిగా రెండు చేతులు జోడించి నమస్కరిస్తూ పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. ★

---

నుంచి 12 కిలోమీటర్ల మేర నడుచుకుంటూనే సభా ప్రాంగణానికి చేరుకున్నారు. వాహన పార్కింగ్ స్థలం వద్ద ఏర్పాటు చేసి స్క్రీన్లవద్దే మరికొందరు ఆగిపోయారు. చంద్రబాబునాయుడు 13వ తేదీ సాయంత్రం సచివాలయంలో మొదటి బ్లాకులో బాధ్యతలు స్వీకరించారు. ఆ వెంటనే ఎన్నికల ప్రచార సమయంలో ప్రజలకిచ్చిన హామీల మేరకు 5 కీలకఫైళ్లపై సంతకాలు చేశారు. 16,347 పోస్టులతో మెగా డీడిఎస్‌సి ఫైలుపై తొలి సంతకం చేశారు. వైసీపీ ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేస్తూ రెండో సంతకం చేశారు. సామాజిక పింఛన్ మొత్తాన్ని రూ.4వేలకు పెంచుతూ మూడవ ఫైలుపై, స్కిల్ సెన్సెస్ ఫైలుపై నాల్గవ సంతకం, అన్న క్యాంటిన్ల ఏర్పాటుకు సంబంధించిన ఫైళ్లపై ఐదవ సంతకం చేశారు.




హాజరైన ఏక్‌నాథ్ షిండే, జస్టిస్ ఎన్‌వీ రమణ, గడ్కరి, నడ్డా, షా, వెంకయ్యానాయుడు

**బీజేపీ నేత సత్యకుమార్‌కు మంత్రి పదవి**

కూటమి నుంచి బీజేపీ అభ్యర్థి ప్రొద్దుటూరుకు చెందిన సత్యకుమార్ యాదవ్‌కు రాష్ట్ర మంత్రి వర్గంలో స్థానం లభించింది. ఆయన వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. సత్యకుమార్ యాదవ్ ఇప్పటికే బీజేపీ జాతీయ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. క్రమశిక్షణ కలిగిన నేతగా ఆయనకు పార్టీలో పేరుంది. ఎంఏ పొలిటికల్ సైన్స్ చదివిన ఆయన విద్యార్థి దశ నుంచే రాజకీయాలపై ఆసక్తి పెంచుకున్నారు. మదనపల్లెలో చదువుతున్నప్పుడే ఏబీవీపీ తరఫున కళాశాల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడికి వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేశారు. 2018లో పార్టీ జాతీయ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ ఏడాది మార్చి వరకు అండమాన్ నికోబార్ పార్టీ ఇన్‌ఛార్జిగా, ఉత్తరప్రదేశ్ సహ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు నిర్వహించారు. తాజా ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి కేతినేని వెంకట్రామిరెడ్డిపై విజయం సాధించారు. మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవి పొందారు.

**వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్**




**28**

# సమాజంలో ఆదర్శ సంబంధాల స్వరూపం శ్రీరాముడు

**"రక్షితా స్వస్య ధర్మస్య
స్వజనస్య చ రక్షితా
రక్షితా జీవలోకస్య
ధర్మస్య పరిరక్షితా"**

ధర్మం అంటే ఏమిటో నిర్వచించటం కష్టమే అయినప్పటికీ మనస్సుకు అవగాహన ఏర్పడాలి కదా కొద్దిగానో, గొప్పగానో. అందుకోసం వివిధ రీతులలో ప్రబోధాలు చేశారు మన పెద్దలు. ఆ ప్రయత్నాలలో ఒక భాగమే రామాయణం, రాముణ్ణి అర్థం చేసుకొంటే ధర్మాన్ని అర్థం చేసుకున్నట్లే. ధర్మం అనేది మానవ సంబంధాల రూపంగా ఉంటుంది. ఆ సంబంధాల వల్ల ఏర్పడిన కర్తవ్య రూపంగా ఉంటుంది. ఒక మనిషిలోనే శరీరం, ప్రాణం, మనస్సు, బుద్ధి, ఆత్మ అనేవి ఉంటాయి. వీటి నడుమ ఎలాంటి సంబంధం ఉండాలి? ఎలాంటి సమన్వయం ఉండాలి? కుటుంబంలో వివిధ వ్యక్తుల నడుమ ఎలాంటి సంబంధాలు ఉండాలి? ఎలాంటి సమన్వయం ఏర్పడాలి? సమాజంలో వ్యక్తుల నడుమ ఎలాంటి సంబంధాలు ఉండాలి? వ్యక్తి సమాజాల నడుమ ఎలాంటి సమన్వయం ఉండాలి? ప్రపంచంలో వివిధ సమాజాలున్నాయి. వివిధ దేశాలు ఉన్నాయి. వీటి నడుమ ఎలాంటి సంబంధాలుండాలి? జాతుల నడుమ ఎలాంటి సమన్వయం ఏర్పడాలి? ఇలాంటి సంబంధాల సముచ్చయ స్వరూపం ధర్మం. ధర్మం అంటే సామంజస్య భావన. సమష్టి భావన.

'రూల్ ఆఫ్ ది రోడ్' అనవచ్చు రోడ్డు మీద జనం పోతుంటారు. రద్దీగా ఉంటుంది. నాలుగు రోడ్ల కూడలి ఉంటుంది. అక్కడ ఇంకా జనసమ్మర్థం ఉంటుంది. వాహనాలు ఢీకొనవచ్చు. వ్యక్తులు ఢీకొనవచ్చు. ప్రమాదాలు జరగవచ్చు. వాటిని నివారించాలి. ట్రాఫిక్కుకు ఇబ్బంది ఉండకూడదు. మనుషులు వాహనాలు స్వేచ్ఛగాను, త్వరగాను గమ్యస్థానాలను చేరుకోవాలి. ఇందుకు ఒక పద్ధతి, ఒక కట్టుబాటు అవసరం. ఆ కట్టుబాటు పోలీసుల కొరకు మాత్రమే కాదు. అందరికీ అవసరం. ఆ కట్టుబాటున పోలీసులు తెచ్చిపెట్టింది కాదు. అటువంటి కట్టుబాటు ఉంటేగాని ఇక్కడ పనిగడవదు. ట్రాఫిక్కు ముందుకుపోదు. ఆ కట్టుబాటు ఏమిటో అధికారులు దానిని అమలు జరిపేందుకు ఆయా చోట్ల ఉండే రద్దీని బట్టి, అక్కడి రోడ్ల విస్తీర్ణాన్ని బట్టి, కూడలి స్థలాల పరిస్థితినిబట్టి, చిల్లర నియమాలు అనేకం రూపొందుతాయి. ఒకచోట ముందుకే పోవాలి. వెనుకకు రాకూడదు. ఒకచోట కాసేపు ఆగి నిల్చోవాలి. కొన్నిచోట్ల నెమ్మదిగా పోవాలి. ఇలా ఉంటాయి. ఇవి దేశకాల పరిస్థితులను బట్టి నిరంతరం మార్పుచెందే నియమాలు.

మార్పు చెందవలసిన నియమాలు. రద్దీ పెరిగే దానినిబట్టి లేదా తరిగే దానిని బట్టి ఈ నియమాలు కొత్త కొత్త రూపాలను సంతరించుకుంటాయి. బందోబస్తు మారుతుంటుంది. గస్తీ మారుతుంటుంది.

ఇందులో కొన్ని ఆపద్ధర్మాలుంటాయి. ఎదుటివాడు తనకు ఎడమవైపున రావాలి. కాని కుడి వైపున వస్తున్నాడు. వేగంతో వాహనం మీద వస్తున్నాడు. అప్పుడు ఇవతలివాడు వెంటనే కుడి వైపుకు తప్పుకుంటాడు. ఇప్పుడు ఎడమవైపునకే పోవాలి అనే నియమం ఉల్లంఘించినట్లయ్యింది. ఇది సాధారణ పరిస్థితులలో అయితే నియమోల్లంఘనమే. కాని ఇక్కడ కాదు. ఇక్కడ ఇలా తప్పుకున్నందుకు కేసుపెట్టరు. ఆపద్ధర్మలక్షణం ఇది.

రాముని జీవితాన్ని మనం ఈ దృష్టితో చూడాలి. అప్పుడు ఎన్నో ధర్మాలు తెలుస్తాయి. ధర్మ సూక్ష్మాలు తెలుస్తాయి. ధర్మ స్వరూపం అవగతం అవుతుంది. వ్యక్తి జీవితంలోగాని, సమష్టి జీవితంలోగాని ఎటువంటి సమన్వయం, ఎటువంటి సామంజస్యం ఉండాలో తెలుస్తుంది. సమష్టి భావన అనేది ధర్మ స్వరూపమని తెలుస్తుంది. "రామోవిగ్రహవాన్ ధర్మః" అన్నది అందుకే.

**-వైశంపాయన**

**'జాగృతి' 20-02-1982 సంచిక నుంచి**

---

సప్త రుషులు

# రుషులకే రుషి వశిష్ఠుడు



సప్తరుషులలో ఉత్తముడు వశిష్ఠుడు. శాంతిప్రియుడు. నవబ్రహ్మల్లో కీర్తించదగినవాడు. భారతీయ రుషులలో అగ్రస్థానం వహించాడు. బ్రహ్మ తేజస్సువల్ల కలిగిన ఆయనకు మూడు జన్మలు ఉన్నాయని, అతి ముఖ్యమైన ఘట్టాలు రెండు, మూడు జన్మల్లోనే జరిగాయని పురాణాలు చెబుతున్నాయి. ఆయన సూర్యవంశ ఇక్ష్వాక వంశ క్షత్రియులకు గురువు. ఈ మహర్షి సమకాలికుడు విశ్వామిత్రుడు. ఇద్దరూ సమ ఉజ్జీలు.. హరిశ్చంద్రుని కాలం నుంచి శ్రీరామచంద్రుని దాకా ఆయా చక్రవర్తుల కీర్తికిరీటాల్లో ఈ ఉభయులు మణిపూసలు. ప్రధానంగా శ్రీరామ చంద్రుడికి వశిష్ఠుడు గురువుగా వ్యవహరిస్తే, విశ్వామిత్రుడు ఆయనకు బలఅతిబల విద్యలు ఉపదేశించి, అస్త్రశస్త్రాదులను ప్రసాదించి, సీతాదేవితో కల్యాణానికి సంధాతగా వ్యవహరించాడు. వారి చర్యలు లోకకల్యాణ కారకాలు. వశిష్ఠుడు కర్దమ ప్రజాపతి పుత్రిక, త్రిలోక పూజిత అరుంధతికి పతి. ఒకనాడు ప్రజాపతి నివాసానికి వెళ్లిన ఆయన అక్కడ అరుంధతిని చూచి, ఆమే తన అర్ధాంగి కాగలదని దివ్యదృష్టిలో గ్రహించి, కొన్ని పరీక్షల అనంతరం వివాహమాడాడు. 'ఇసుకతో భోజనం తయారు చేయించడం'ఆయన పెట్టిన పరీక్షల్లో ఒకటి. 'తమ కరుణాకటాక్షాలతో ఆహారం సిద్ధం చేయగలను' అంటూ అరుంధతి సఫలీకృతురాలై ఆ మహర్షి భార్య అయ్యింది.

ఈ మహర్షి త్రికాలవేది. భవిష్యత్‌లో ధర్మ సంస్థాపనార్థం భూలోకానికి వచ్చే శ్రీమహా

ఆధ్యాత్మికం

# మానవతా దర్శనం భగవద్గీత

28




ధర్మమే 'ఈమె నాతల్లి, ఈతడు నా తండ్రి, నా సోదరుడు, గురువు, సోదరి' మొదలగు సంబంధాలను చెబుతోంది. తద్వారానే లోకంలో ఒక నియమం ఏర్పడుతోంది. ఆ ధర్మం వలననే మానవులు స్వపరభేద జ్ఞానంతో, కట్టుబాట్లతో, నియమనిబంధనలతో మంచి చెడులకు గల తారతమ్యాన్ని అర్థం చేసుకుని పరస్పర సహజీవనం చేయగలుగుతున్నారు. ఆ ధర్మానికి వ్యతిరేకంగా ప్రవర్తించేవాడిని రాక్షసుడని, లోకకంటకుడని వ్యవహరిస్తారు. దండన పొందుతాడు.

పశుపక్ష్యాదులలో ఈ విధమైన ధర్మంలేదు. కనుకనే వాటికి తండ్రి, తల్లి, సోదరి, సోదరుడు, మంచిచెడు మొదలయిన తారతమ్యాలు లేవు. కట్టుబాటు నియమ నిబంధనలు లేవు. అందువలన అవి పశువులు. మానవాకారంలో ఉండి పశుత్వముంటే వాడు రాక్షసుడు. ధర్మముంటే మానవుడు. ఈ వివేచన వలన తేలిన సత్యము 'మానవుడు ధర్మజీవి' అని

ఇప్పుడు వ్యాసుని ప్రయోగం వద్దకు వద్దాం. ధర్మ క్షేత్రమంటే మానవుని హృదయక్షేత్రమని అర్థం. బుద్ధి తలకు సంబంధించినదైతే ధర్మం హృదయానికి సంబంధించినది. ధర్మపూరితమైన హృదయం కలవాడు మానవుడు. కావున మానవుడు ఉన్నచోట ధర్మముందని అర్థము. అథవా ధర్మం లేదంటే మానవుడు కాదని అర్థం.

ఇక ధర్మక్షేత్రమైన కురుక్షేత్రమన్నారు వ్యాసులు. భౌగోళికంగా కురుక్షేత్రం ఢిల్లీ దగ్గరలో ఉన్నా వాస్తవంగా కురుక్షేత్రమంటే కర్మక్షేత్రమని అర్థం. ప్రతి ప్రాణీ కర్మను ఆచరిస్తుంది. మానవులకి, పశువులకు కూడా నిద్ర వస్తుంది. వీటిలో తేడా ఏమీ లేదు. కాని మానవునికి పశువులకూ తేడా ఉండాలి. లేకపోతే 'మానవు'డని 'పశువు' అని వేరు వేరుగా పిలవడం అర్థరహితమవుతుంది. కాబట్టి మానవుని కర్మ ధర్మసహితమైనది. పశువుల కర్మ ధర్మరహితమైనది. అంటే ధర్మంతో కూడిన కర్మ చేస్తేనే వారు మానవులు, ధర్మంలేని కర్మ చేస్తే పశువులు.

ఈ విధంగా మానవుడనే మాటకు నిర్వచనము ఇస్తూ 'ధర్మక్షేత్రే కురుక్షేత్రే' అనే శ్లోకంతో ప్రారంభమైన గీత విశ్వమానవులకు సంబంధించినది ఎందుకు కాదు? విశ్వంలో ఎక్కడ మానవుడున్నా వాడు ధర్మజీవే. అతని కర్మ ధర్మయుతమే .లేకుంటే మానవుడు కాడు. నరరూపరాక్షసుడని అర్థము.

ఈనాడు లోకంలో రెండువర్గాలు గోచరిస్తున్నాయి. అందులో ఒక వర్గంవారు ధర్మం, ధర్మమంటూ ఉపన్యాసాలిస్తారు. ధర్మం పాడవుతోందని ఆక్రోశిస్తారు. ఆరాట పడతారు. పైకి ధర్మాత్ములుగా కూడా కనబడతారు. కాని మాటలలో చెప్పే ఆ ధర్మాన్ని చేతలలో చూపించరు. అంటే కర్మరహితమైన ధర్మానికి సంబంధించిన వర్గమది. ఈ పద్ధతిని హిందూ సంస్కృతి హర్షించదు. పైగా అది వట్టి నటన అంటుంది.

రెండవ వర్గం కర్మచేస్తుంది. కానీ ధర్మంతో కూడిన కర్మకాదు. ధర్మమంటే ద్వేషం కూడాను. ఈ పద్ధతిని హైందవ సంస్కృతి 'రాక్షస కృత్యం'గా లెక్కకడుతుంది. అంటే ఆచరణ రహితమైన ధర్మము వలన, ధర్మ రహితమైన కర్మ రాక్షసకృత్యం.కనుక ధర్మసహిత కర్మకావాలి. అదే మానవత్వమంటే. అందుకే వ్యాసులు ధర్మయుగమైన కర్మ క్షేత్రమన్నారు. అంటే గీత యావత్తు మానవ సమాజానికి సంబంధించిన శాస్త్రమనేది. ఆ ప్రయోగం వలన సిద్ధించింది. కావున ఎక్కడో హిందూ దేశంలో ఎవరో కృష్ణుడు. తన బావమరిదికి చెప్పిన వ్యక్తిగత విశేషం కాదు గీత. ధర్మ ప్రతిష్ఠాపన కోసం అవతరించిన పరతత్వం, సర్వమానవ సమాజానికి ప్రతీకంగా జీవన సంగ్రామ మధ్యంలోధనుర్ధారియై నిలబడిన అర్జునుడికి చేయించిన మానవతా దర్శనమే గీత.

గీత మాది కాదు అనుకోవడం తమను తాము మానవులం కామని ప్రకటించుకోవడమే. గీతా జయంతి మాకు ఉత్సవం కాదనుకున్నా, గీతాచార్యుడగు కృష్ణుడు మాకు ఆదర్శం కాదన్నా మానవత్వానికి చేజేతులా అంత్యకాలము దాపురింపజేయడమే అవుతుంది. అందువలననే గీతా జయంతి శుభసమయం యావద్విశ్వానికి జ్ఞానభాస్కరోదయమైన పుణ్యఘడియ .ధర్మకర్మలను జోడించి మానవత్వాన్ని తీర్చిదిద్దిన పవిత్రక్షణం. వేదాంతాన్ని ఆచరణతో రంగరించి మానవజాతికి మోక్ష నవనీతాన్ని అందించిన మధుర క్షణం.

– శ్రీ కె.బి. సోమయాజులు

'జాగృతి' 25-11-1968 సంచిక నుంచి

విష్ణువు ఇక్ష్వాక వంశంలోనే ఉద్భవిస్తాడని ఎరిగినవాడు. ఈ భూమండలంలో ఎందరికో ఆశ్రిత రక్షకుడు. పరశురాముడు క్షత్రియ సంహారానికి ఉద్యమించినప్పుడు వశిష్ఠుడి అనుగ్రహంతోనే దశరథుడు సజీవంగా ఉండడం అందుకు నిదర్శనం. 'నీ వంశంలో ఉత్తమ సంతానం జన్మిస్తుంది. సాక్షాత్తు శ్రీమన్నారాయణుడు ఈ ఇంట ఉదయిస్తాడు' అంటూ దశరథుడితో అశ్వమేథ, పుత్ర కామేష్టి యాగాలు చేయించాడు. హిందూ సమాజంలో శుభశోభ నాదులు నిర్వహించే పురోహితులను సామాన్య జనం 'వశిష్ఠుల వారు' అని సంబోధించడాన్ని బట్టే ఆయన ఉన్నతి తేటతెల్లమవుతుంది. అలాగే వివాహ సమయంలో నూతన దంపతులు నక్షత్రరూపంలో ఉన్న అరుంధతిని దర్శించడం సంప్రదాయంగా వస్తోంది. వశిష్ఠ మహర్షి రాసిన 'వశిష్ఠ గీత'ను యోగా వాసిష్ఠం, జ్ఞానవాసిష్ఠం, జ్యోతిర్వాసిష్ఠం అని వ్యవహరిస్తారు. 30 అధ్యాయాలు గల ఈ గ్రంథంలో ధర్మజిజ్ఞాస, ధర్మా చరణం-ఫలితాలు, ధర్మలక్షణాలు, బ్రాహ్మణాదుల ప్రధాన విధి విధానాలు వంటివి వర్ణితాలు. తీర్థయాత్రలు చేసి వచ్చి విరక్తితో ఉన్న శ్రీరామచంద్రునికి ఈ మహర్షి పరమార్థ బోధామృతం ద్వారా సాంత్వన చేకూర్చాడు. శ్రీ జగద్గురు రామభద్రాచార్య హిందీ మాండలికం ఖడీబోలీలో ఆ మహాసాధ్వి గురించి అనేక అంశాలను ప్రస్తావిస్తూ 'అరుంధతి' పేరుతో మహాకావ్యం రాశారు. నాటి రాష్ట్రపతి డాక్టర శంకర్ దయాళ్ శర్మ దానిని ఆవిష్కరించారు. తాను వశిష్ఠ గోత్రీకుడిని కావడం దీనిని రచించినట్లు రామ భద్రాచార్య స్వామి ప్రకటించారు.

–రామచంద్ర రామానుజ

## వివేకానంద సూక్తిశతి

**Bring light to the ignorant, and more light to the Educated, for the vanities of the education of our time are tremendous.**

ఆధునికతపేర అత్యహంకారమ్ము
పెంచువిద్యవలన మంచి సున్న
వెలుగునింపు విద్య వేగమ్ము గావలె
వినుడి స్వామి సద్వివేక వాణి!!






బండిరాజుల శంకర్




"అందుకే నేను చెప్పేది. ఇదిప్పుడు అందరూ చేస్తున్నదే! ఇందులో మరో మగవాడి స్పర్శ ఉండదు. మనం తప్పు చేశామన్న భావనా ఉండదు. నాకు పూర్ణగర్భంతో ఇంట్లో తిరుగుతుండే కోడల్ని చూసుకోవాలనుంది" నచ్చజెప్పింది సత్యవతి.

"మీరెంత చెప్పినా ఈ విషయంలో నా మనసంగీకరించటం లేదు. ఆ వ్యక్తి కంటికి కనిపించకపోవచ్చు. చేతితో స్పర్శించకపోవచ్చు. రేపెవరయినా ఆ పుట్టే బిడ్డ అచ్చం మీ వ్యాస్‌లా ఉన్నారంటే నేనేం సమాధానం చెప్పుకోవాలి? నా కది అవమానంగా ఉంటుంది" చెప్పింది కచ్చితంగా.



"పోనీ! రాష్ట్రాయ్, నీ అభిప్రాయం చెప్పరా! సంతాన సాఫల్య కేంద్రాన్ని సంప్రదిస్తే ఆ జీవకణాలు ఎక్కడివో, ఎవరివో అనుకునేకన్నా, అది నా ఇంట్లోనిదే అనుకుంటే సంతోషం కాదా? ఈ సంతృప్తి కోసం కాకున్నా; వాడి తెలివి, మేధస్సును ఉపయోగించుకోవాలని, వాడి స్పెర్మ్ ప్రపంచమంతా నిలువచేసుకొని ఉపయోగించుకోవాలనుకుంటున్నప్పుడు, అలాంటి తెలివైన, ఆరోగ్యవంతమైన జీవ పదార్థాన్ని మనం ఉపయోగించుకోవటంలో తప్పులేదు. దీని ద్వారా రెండు లాభాలు. ఒకటి, మన ఇంటి సంతానమే మనంటికొస్తుంది. రెండు– ప్రపంచమే ఉపయోగించుకోవాలనుకుంటున్న శాస్త్రవేత్త, మనింట్లోనే పుట్టొచ్చు. అందులో తప్పేమిటి? గాంధారి అనవసరంగా భయపడుతోంది" నచ్చచెప్పింది సత్యవతి.

"గాంధారి అభిప్రాయం, భయం, సహజమైనవి. భారతీయ నైతిక జీవన విధానం ఈ విలువలు కూడుకున్నది. ఇక నా విషయానికి వస్తే, పసితనంలో వచ్చిన జబ్బు వల్ల నాలో ఆ లోపం ఏర్పడింది. గాంధారి చాలా పెద్ద మనసుతో అర్థం చేసుకుని

నాకు భార్యగా వచ్చింది. ఆ లోపాన్ని, నేనేవిధంగాను సరిచేయలేను.

“ఇక ఐ.వి.ఎఫ్ పద్ధతి అనుకుంటే నాది కానప్పుడు అది ఎవరిదైనా ఒకటే! ఇక్కడ వ్యక్తిగత సంబంధాలుండవు. తెలిసినప్పుడు బాధ, తెలవకుంటే అలాంటి స్పందన ఉండదంతే!

“పైగా ఇదంతా రహస్యంగానే ఉంటుంది. నేనామెను కట్టుకున్నందుకు స్త్రీగా, భార్యగా ఆమె అభిప్రాయాన్ని గౌరవించాలి. అమ్మను చేయాలి.

“అమ్మ కోరికలో కూడ తప్పేమి లేదు. గాంధారి వీటిల్లో దేనికంగీకరించినా నాకు సమ్మతమే” రాష్ట్రాయ్ జవాబిచ్చాడు.

“ఒప్పుకుంటాను. నన్నిలా గౌరవిస్తున్నందుకు కృతజ్ఞురాలిని. మీ లోపాన్ని మీరు దాచలేదు. నన్ను మోసం చేయలేదు. అన్నీ తెలిసి చేసుకున్నాను కాబట్టి దీనికి బాధ్యత వహించాల్సింది నేనే.

‘‘నాకే అమ్మననిపించుకోవాలని, అలా పిలిపించుకోవాలనిపించింది. అందుకే ఇలా ఇబ్బంది పడుతున్నాను. అయితే, సరోగేట్ మదర్‌గా వచ్చే తల్లికి నా ‘ఎగ్’ డొనేట్ చేస్తాను. మీరు చెప్పినట్లే మనింటి వారసుడు, మన ఇంటనే రూపుదిద్దు కుంటాడు” అంగీకరించింది.

“అమ్మా! ఒప్పుకున్నావు చాలు. ‘పృథ్వీ ప్రతిసృష్టి’ కేంద్రానికి దీని విషయంలో చాలా పేరుంది. వెళ్లి కలిసిరండి” అంది సత్యవతి.

అప్పటి కథ ఇక ముగిసిపోయింది.

***

టి.వి. చూస్తున్న గీరా టక్కున దాన్ని పాజ్ జేసింది. క్రింద వచ్చే స్క్రోలింగ్ ఆగింది. అది ఒక ప్రకటన. ఇలా ఉంది.

అమెరికాలోని రాకెట్ అంతరిక్ష ప్రయోగశాలలో పనిచేస్తున్న డాక్టర్ వ్యాన్, వయసు 36 సంవత్సరాలు.. మంచి అందం, చదువు, ఆరోగ్యం, హోదా ఉన్న ఈ యువకుడికి, సుమారు ఇరవై ఐదు, ముప్పయి సంవత్సరాల అందం, చదువు ఉన్న యువతి భార్యగా కావాలి. అయితే, భర్తతోనే కలిసుం డాలనే నియమం పెట్టుకుంటే కుదరకపోవచ్చు. అతడికి రాకెట్ ప్రయోగాలంటే ప్రాణం. ప్రయోగశాలే అతని నివాసం, ఇరవై నాలుగు గంటలు అందులోనే గడుపుతాడు కాబట్టి. ఆమెకెక్కువగా భర్తతో ఉండే అవకాశం ఉండకపోవచ్చు. అందుకంగీకరించిన యువతికి ఆమె జీవితాంతం సాంఘిక, ఆర్థిక భద్రత, అతని సంపాదనలో రాయల్టీ, పిత్రార్జితాల మాదిరిగా అతని ఆస్తిపాస్తుల్లో అన్ని రకాల హక్కులు అతని భార్యగా ఆమెకు లభిస్తాయి.

అతని కుటుంబంలోని వ్యక్తిగా అన్ని హక్కులు కల్పిస్తూ, ఆ కుటుంబంలోని వ్యక్తిగానే గౌరవం ఉంటుంది. ఒక రకంగా ఇది కాంట్రాక్టు పెళ్లి అనుకోవచ్చు. దీనికి అంగీకరించిన వాళ్లు ఈ క్రింది అడ్రస్‌ను సంప్రదించవచ్చు.

అంటూ ఫోన్ నంబర్, అడ్రస్ వివరాలు క్లియర్‌గా ఉన్నాయి.

మంచి హోదా, చదువు, అందం, ఆరోగ్యం పేరు ఉన్న యువకుడు అలాంటివాడికి భార్యగా ఉండాలంటే తన లాంటివాళ్లు ఎన్ని జన్మలెత్తాలి?

అతని తదనంతరం అతని వారసత్వపు జీవకణాల కోసం ప్రపంచ మంతా తల్లడిల్లుతూ అర్థిస్తున్నది. మరి అలాంటివాడితో కొద్దికాలం బ్రతికినా



సంబరాజు లీల (లట్టుపల్లి)



**‘జాగృతి’ నిర్వహించిన స్వర్గీయ కొండపాక కిషన్‌రావు స్మారక నవలల పోటీలో ప్రథమ బహుమతి పొందిన రచన**





"అతనితోడి బ్రతికితేనే జీవితంలోని అందం తెలుస్తుంది. అది లేనప్పుడు అతని కుటుంబ సభ్యురాలివవుతావు. అతని ఆస్తులకు వారసురాలు వవుతావు. కానీ అతనితో జీవించాలన్నా, కలిసుండాలన్నా ఎదురుచూడాల్సిందే!

చాలు. కాకిలా కలకాలం బ్రతికేకంటే, హంసలా ఆరునెల్లు బ్రతికితే చాలంటారు.

అంతటి సుదీర్ఘ జీవన యానంలోని అందమైన బ్రతుకులో కొద్దికాలం అతని భార్యగా జీవించటానికి అభ్యంతరమేముంటుంది? అందులోనూ ఏ ఆధారం లేని తనలాంటి యువతికి! ఆలోచిస్తూనే అద్దం చూసుకుంది. మరీ తెల్లనిది కాకపోయినా తెల్లనిదే! చక్కటి రూప సౌష్టవం. తెలివిగా కళగా ఉండే ముఖం, ఆరోగ్యంగా తొణికిసలాడే యౌవ్వనం.

స్థూలంగా చాలా అందమైందే!

"చదువుకున్నది, బ్రతుకులో స్థిరపడాలను కుంటున్నది ఎవరైనా ఇందుకు ప్రయత్నించటంలో తప్పులేదు కదా?" అనుకుంటూ, తన ఫ్రెండ్స్ వరూధిని, కల్పలత, నాన్సి, భద్రలకు మెయిల్ కొట్టింది.

వాళ్ళొచ్చాక అందరూ కలిసి 'లాన్'లోకి వెళ్లి కూర్చున్నాక విషయం చెప్పింది. "వావ్! ఇతని కోసం దేశాలే కొట్టుకుంటున్నాయి కదే?" అంది వరూధిని ఉత్సాహంగా.

"మా ఇంట్లో ఒప్పుకోరు. కానీ, ఎలాంటి ఆంక్షలు, కొరతలేని ఇతనితో జీవితం స్వర్గమే! వెంటనే ప్రయత్నించు గీరా!" మరో మాట ఆలోచించకుండా చెప్పేసింది భద్ర.

"ఆలోచించుకో గీరా! పెళ్లి అంటే కలిసి జీవించటం. అది లేనప్పుడు, అతనితో బ్రతుకును పంచుకోవటంలో అర్థం లేదు.

"అతనితోడి బ్రతికితేనే జీవితంలోని అందం తెలుస్తుంది. అది లేనప్పుడు అతని కుటుంబ సభ్యురాలివవుతావు. అతని ఆస్తులకు వారసురాలు వవుతావు. కానీ అతనితో జీవించాలన్నా, కలిసుండాలన్నా ఎదురుచూడాల్సిందే! సంసారంలో భర్త కోసం ఎదురుచూడటం కొద్దికాలం ఐతే విరహంలో అందంగా ఉంటుందేమో కాని జీవితం మొత్తం భర్త కోసం ఎదురుచూడటం భరించలేని స్థితి" హెచ్చరించింది కల్పలత.

"గాడిద గుడ్డు. ఇలాంటి అవకాశమొస్తే వెంటనే చేతులు చాచి అందుకోవాలిగాని, ఆలోచించకూడదు. గీరా! నీకు పెళ్లి చేసుకుని, కుటుంబ జీవనం గడపాలనుంది. కాబట్టి, అందుకు స్థిరత్వం కోసం ప్రయత్నిస్తున్నావు. అలాంటి నీకిది సువర్ణావకాశం జారవిడుచుకోకు.

"అనంగీకారమేదైనా ఉంటే, అది ఆ వైపు నుంచే రాని కానీ, నీ వైపు నుండి వద్దు. హాయిగా ప్రొసీడయిపో!" చెప్పింది నాన్సి.

గీరా ఇక ఆలోచించలేదు.

వాళ్లను పంపేసి, ఆ నంబర్‌కు ఫోన్ చేసింది. వెంటనే తన ఫోటో వివరాలు మెయిల్లో పంపింది ఫోన్లో. పనమ్మాయి కాబోలు ఎత్తింది. విషయం విని "అమ్మగారిని పిలుస్తాను" అంటు చెప్పింది.

"హలో!" అతి మృదువుగా వినిపించింది అవతలివైపు నుంచి సత్యవతి కంఠం. గీరా విషయం చెప్పగానే, "ఇది ఫోన్లో మాట్లాడే విషయం కాదు. కారుతో డ్రయివర్‌ను పంపిస్తాను, వెంటనే వచ్చెసెయ్యి. మీకన్ని రకాలుగా అంగీకారమయితేనే ప్రొసీడవుదాం. డ్రయివర్ పేరు పరమేష్. ఒక్క గంటలో వస్తాడు!" అంటూ కారు నంబర్, వివరాలిచ్చి మరో మాటకవకాశం లేకుండా ఫోన్ పెట్టేసింది సత్యవతి.

"నీ అదృష్టం పండింది. జాగ్రత్తగా డీల్ చేసుకో. అవకాశం అందరికీ ఎప్పుడోగాని రాదట. అందరికి అన్నిసార్లు రాకుండా అప్పుడప్పుడూ వెతుక్కుంటూ వస్తుందట. అదృష్టం ఒక్కసారి వస్తుందట. దురదృష్టం పదిసార్లు తలుపు తడుతుందట" అంటూ ఫోన్లో ప్రోత్సహించింది కల్పలత.

గీరా కూడా ఇక ఆలోచించకుండా లేచింది. కప్‌బోర్డ్స్ అన్నీ తీసి, డ్రస్‌లు, చీరలు బైటకు తీసింది. ఇలాంటి విషయం మాట్లాడాలంటే చీరలో సాంప్రదాయకంగా వెళ్లాలా? లేక క్యాజువల్‌గా వెళ్లాలా?

ఎంతయినా కాబోయే కోడల్ని అందంగా, ఆకర్షణీయంగానే చూడాలనుకుంటారు. ఫస్ట్ ఇంప్రెషనీజ్ బెస్ట్ ఇంప్రెషన్. మొదటే సాంప్రదాయికంగా వెళ్తేనే బాగుంటుంది. మరీ క్యాజువల్‌గా వెళ్తే, కాంట్రాక్టు పెళ్లికి ఒప్పుకోలేదనుకుంటారేమో! ఎందుకైనా మంచిది. వారి కుటుంబంలోకి వెళ్లే వ్యక్తిలా కనిపించటమే మంచి అనుకుంటూ గులాబిరంగుకు నల్లని అంచున్న కశ్మీరీ చీరకట్టుకుని బయలుదేరింది.

తను సిద్ధమయినట్లు మిస్డు కాల్ ఇవ్వగానే "డ్రయివర్ మీ హాస్టల్ ముందున్నాడు.


యూనిఫాం ఉంటుంది" అంటూ వివరాలు చెప్పింది సత్యవతి.

ఆ అడ్మినిస్ట్రేషన్ సిస్టమ్‌కు, సమయ పాలనకు ఆశ్చర్యపోయి బైటకొచ్చింది. అత్యంత ఖరీదైన కారు, చాక్‌లెట్ రంగులో పెద్ద ఓడలా హాస్టల్ ముందు నిలబడుంది.

ఆమెను చూసి వినయంగా వెనుక డోర్ తెరిచాడు డ్రయివర్ పరమేష్. కూర్చోగానే స్టార్టయింది. ఎ.సి.తో లోపలంతా చల్లగా ఉంది. ఆ చల్లదనానికి కళ్లు మూసుకుపోయి సేద దీరాయి.

కళ్లు తెరిచేసరికి బంజారాహిల్స్‌లోని వి.ఐ.పి. కాలనీలో రోడ్ నెం. త్రి లో ఆగింది.

(సశేషం)





# సత్యమేవ జయతే అని నిరూపించిన భారతీయులు

**అసత్యాలు, అర్ధసత్యాలు, విషపు వ్యాఖ్యలు, ఒక వర్గంపై మరొక వర్గానికి ద్వేషం కలిగించే ప్రచారాలు, అబద్ధపు హామీలు, మంచినీళ్లలా డబ్బు ఖర్చు.. ఇంత కష్టపడ్డా ప్రతిపక్షాలకు ఈ ఎన్నికలలో కూడా ఫలితం దక్కలేదు. ప్రధానిగా నరేంద్ర మోదీ మూడవసారి విజయవంతంగా ప్రమాణ స్వీకారం చేశారు. వంద సీట్లు కూడా సాధించలేని పార్టీ, 240 స్థానాలను ఒంటిచేత్తో గెలిపించిన మోదీది నైతిక పరాజయమంటూ తన అక్కసును వెళ్లగక్కుతోంది. పదేళ్లపాటు అవినీతి, స్కాంలు అనే మాటలకు తావివ్వకుండా, 'అభివృద్ధి' మంత్రంతో దేశ ఆర్థిక వ్యవస్థను పైపైకి తీసుకువెడుతున్న ప్రధాని మోదీ వైఖరి పలు పాశ్చాత్య దేశాలకు కూడా నచ్చడం లేదని ఈ ఎన్నికలలో బయటకు వచ్చిన విషయాలను బట్టి స్పష్టమవుతోంది.**

పైకి చిరునవ్వులు చిందిస్తూనే లోపలి నుంచి విషాన్ని ఎక్కించేందుకు అవి కూడా ప్రతిపక్షాలకు సహకరించాయి. ముఖ్యంగా భారతీయుల జాతీయతా భావాన్ని, ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు పాటుపడిన శక్తిమంతులు అనేకులు. పాశ్చాత్య మీడియా, డబ్బు, థింక్ ట్యాంక్‌లు, మేధావులు, ర్యాంకింగ్ సంస్థలూ అన్నీ కలిసి మోదీకి వ్యతిరేకంగా ప్రచారం చేసినా, వారి అబద్ధపు గోడలను బద్దలు చేసి తిరిగి బీజేపీనే గెలిచింది. బీజేపీ సంపూర్ణ మెజారిటీ స్వంతగా తెచ్చుకోలేదని నిరాశపడేవారికి ఈ ఎన్నికల వెనుక ఏం జరిగిందో, ప్రధాని ఎంతటి శక్తిమంతులతో తలపడి ఈ విజయాన్ని సాధించారో తెలుసుకోవడం అవసరం. ఇలా ఏ రకంగా చూసినా మోదీనే విజేత అన్నది వాస్తవం.

ఇవన్నీ ప్రధాని పదవి నుంచి మోదీని తప్పించేందుకు విదేశీ మద్దతుతో మన ఘనమైన ప్రతిపక్షాలు చేసిన పనులు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పదేపదే విదేశాలకు వెళ్లడం, భారత్‌లో ప్రజాస్వామ్యం దిగజారిపోతోంది కనుక విదేశాలు జోక్యం చేసుకొని కాపాడాలని విదేశీ గడ్డ మీద నుంచి విజ్ఞప్తులు చేయడాన్ని ప్రజలు ఇంకా మరచిపోయి ఉండరు. ఒక పథకం ప్రకారమే విదేశాలలో ఉన్న చీకటిశక్తులతో కలిసి కాంగ్రెస్ వంటి పార్టీలు ఎన్నికలను ప్రభావితం చేసేందుకు రకరకాల ప్రచారం చేశాయి. భారతీయ ప్రజాస్వామ్య క్రియాశీలతను, మాన్యతను సవాలు చేసేందుకు భారత్‌లో ప్రజాస్వామ్యం దిగజారిపోతోంది, మోదీ నియంత, పెరుగుతున్న అసహనం, ద్వేషం వంటి మాటలన్నింటినీ సాధారణీకరించడంలో ప్రతిపక్షాలు విజయవంతమయ్యాయి. వీటికి తోడుగా స్వీడెన్‌కు చెందిన వీ-డెమ్ వంటి విదేశీ థింక్ ట్యాంక్‌లు పాశ్చాత్య దేశాలలో జరుగుతున్న అరాచకాలను విస్మరించి భారతదేశంలో ప్రజాస్వామ్యం ర్యాంకింగ్‌ను అట్టడుగున ఉంచే ప్రయత్నం చేశాయి. అంతేనా? భారత్‌పై ఎప్పుడెప్పుడు బురదజల్లుదామా అని గోతికింద నక్కలా వేచి ఉండే పాకిస్తాన్‌కు కూడా ప్రధాని మోదీ నియంత కనుక రాహుల్ ప్రధాని అయితే పరిస్థితులు చక్కబడతాయంటూ వ్యాఖ్యానించే అవకాశాన్ని ప్రతిపక్షాలు అనడం కంటే కాంగ్రెస్ కల్పించిందనడం సమంజసం. అన్ని మార్గాలూ భగవంతుడి దగ్గరికే దారి తీస్తాయని విశ్వసించే భారతీయులు అనాదిగా సెక్యులరిస్టులే. కనుకనే, ఇన్ని మతాలు ఈ గడ్డమీద ఎటువంటి సమస్యా లేకుండా మనగలగడమే కాదు, మెజారిటీ ప్రజలను శాసిస్తున్నాయి. అయినప్పటికీ, హిందువులు సహిస్తూనే వస్తున్నారు. అటువంటి ప్రజలు తాము హిందువులమైనందుకు గర్వపడకూడదట! అలా వారు తమ అస్తిత్వాన్ని ప్రకటించుకుంటే మైనార్టీలకు అన్యాయం చేస్తున్నట్టే. ఈ ఎన్నికలలో మైనార్టీలకు అన్యాయం జరిగిపోతున్నట్టుగా ప్రచారం జరగడానికి కారణమిదే. తమ మతమే అత్యున్నత మతమని,

తమ మతంలో లేనివారంతా కాఫిర్లనీ భావించే మైనార్టీలుగా చెప్పుకునే ఇస్లామిస్టులు, వీరికి మద్దతు పలికే సెక్యులరిస్టులలో 85-90శాతం మంది బీజేపీకి వ్యతిరేకంగా ఓటు వేసినట్టు గణాంకాలు చెప్తున్నాయి. అయినా, ప్రస్తుత మోదీ కేబినెట్‌లో మైనార్టీలకు ప్రాతినిథ్యం లేదని ప్రచారం చేస్తున్నారు. బీజేపీ నిలబెట్టిన మైనార్టీ అభ్యర్థికి బుద్ధి చెప్పేందుకు అతడికి ఓటు వేయనిది వారే అయినా, తప్పు బీజేపీది అన్నట్టుగా ప్రచారం జరుగుతోంది.

అభివృద్ధి పథంలో దూసుకుపోతూ, ప్రపంచ యవనికపై తన ముద్ర వేస్తున్న భారత్‌ను నిలవరించడమే లక్ష్యంగా పని చేస్తున్న విదేశీ శక్తులకు ఇక్కడి ప్రతిపక్షాల మద్దతు సంపూర్ణంగా లభించడంతో, ప్రధాని మోదీపై, భారత్‌లో పరిస్థితులపై బురద జల్లేందుకు మంచి అవకాశం కలిగింది. దీనితో భారత్‌కు వ్యతిరేకంగా చేసిన ప్రచారం రకరకాల రూపాలను సంతరించుకుంది. భారత్‌లో ఏం జరుగుతోందో ప్రత్యక్షంగా తెలుసుకోకుండా, అధికార పార్టీ వ్యతిరేక శక్తుల మాటల్లో సత్యమెంతో చూడకుండా అక్కడి విద్యావేత్తలు, వార్తాపత్రికలు తాము అనుకున్న కోణంలో వార్తలు పత్రికలలోనూ, సోషల్ మీడియా వేదికలపైన ప్రచారం చేశాయి. భారత్‌లో ఏవో ఘోరాలు జరిగిపోతున్నట్టు కొందరు యూట్యూబర్లు, ఎక్స్, ఫేస్‌బుక్ వంటి వేదికలపై లక్షలాదిమంది ఫాలోవర్లు కలిగిన ఇన్ఫ్లుయెన్సర్లు, బాట్ (యాంత్రిక వ్యవస్థ)ల ద్వారా ప్రచారం చేయించారు. అవినీతికి చోటు పెట్టకుండా, అభివృద్ధి గురించి మాత్రమే యోచించి పనిచేస్తూ, వాటి ఆధారంగానే ఎన్నికలలో విజయం సాధించే, భారతీయ అస్తిత్వాన్ని నిలపాలని అహరహం తపించే నరేంద్ర మోదీ అనే నాయకుడి పట్ల కలిగిన ద్వేషమే వారి చేత ఈ పనులు చేయిస్తోందన్నది నిర్వివాదం.

**దిగజారుతున్న ప్రజాస్వామ్యం ముసుగులో...**

వీరి ప్రచారమంతా దిగజారిపోతున్న భారతీయ ప్రజాస్వామ్య పరిస్థితి ముసుగులో సాగిందే. ఈ క్రమంలోనే ప్రతి ఒక్కరూ వ్యాఖ్యలు చేయడమన్నది కూడా నిజమైన ఆందోళన అనిపించేలా చేశారు. పాశ్చాత్య దేశాలు ఈ పనులు చేశారంటే మనం ఆశ్చర్యపోనవసరం లేదు. ఎందుకంటే, వారు ఇంకా భారత్ వలసదేశమనే భావనలో నుంచి బయటకు రాలేదు, ఇక్కడి మేధావులు కూడా అందుకు సహకరించారు. భారత్‌కు వ్యతిరేక ప్రచారాలు చేయడానికి, దేశంలో ఉన్న సమస్యలను భూతద్దంలో పెట్టి చూపించి వోటరును భయపెట్టడానికీ విదేశీ శక్తులు చేస్తున్న ప్రయత్నాలకు భారతదేశంలో ఉంటున్న రాజకీయ పార్టీలు సహకరించడమే అత్యంత హేయమైన విషయం.

ఇందులో వాస్తవావాస్తవాలు భారతీయులకు తెలియనివి కావు. అధికార యంత్రాంగానికి తెలిసినా




రాహుల్ గాంధీ తన రాజకీయ భవిష్యత్తును కుల గణనపై పణంగా పెట్టి తన ప్రచారాన్ని అంతటినీ దాని ఆధారంగానే చేసుకున్నారు. దేశంలో ఇప్పుడిప్పుడే తలెత్తుతున్న హిందూ అస్తిత్వ భావనను ధ్వంసం చేసి, తిరిగి వారిని కులాల వారీగా విభజించడం ద్వారా లబ్ధి పొందాలన్నదే వారి ఎత్తు. ఇదే పంథాను ఇతర ప్రతిపక్షాలు అనుసరించడం గమనార్హం కూడా.

వారు సాధారణ వ్యాఖ్యలకు మించి చేయలేదు. విదేశీ శక్తులు తమ అభిప్రాయాలను ప్రకటించడమే కాదు, ఎన్నికలను ప్రభావితం చేసే ప్రయత్నం చేస్తున్నాయంటూ ప్రధాన మంత్రి అన్నారు. విదేశాంగ మంత్రి ఎస్. జయశంకర్ అంతర్జాతీయ ఖాన్ మార్కెట్ గ్యాంగ్ అంటూ విదేశీ శక్తులు ఆడుతున్న మైండ్ గేమ్స్‌ను పట్టి చూపుతూ, వారికి భారత్‌లో అధికారంలో కొందరు వ్యక్తులు ఉండటం కావాలని, కానీ భారతీయ వోటర్లు అందుకు భిన్నమైన తీర్పును ఇస్తే వారు సహించలేరంటూ ఒక సందర్భంలో వివరించారు. సాధారణంగా అత్యంత సంయమనాన్ని, అప్రమత్తతను పాటించే విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అమెరికా ప్రభుత్వ సంస్థ అయిన యుఎస్ కమిషన్ ఆన్ ఇంటర్నేషనల్ రెలీజియస్ ఫ్రీడం (యుఎస్‌సిఐఆర్ఎఫ్)ను రాజకీయ అజెండా కలిగిన పక్షపాత వైఖరి కలిగిన సంస్థ అని బహిరంగంగా పేర్కొనడమే కాదు, భారతీయ ఎన్నికల ప్రక్రియలో అది జోక్యం చేసుకుంటోందంటూ ఆరోపించింది. తాజాగా యుఎస్‌సిఐఆర్ఎఫ్ వెలువరించిన నివేదికలో భారత్‌ను ఆందోళన కలిగించే దేశంగా వర్గీకరించడమే కాదు, దానిని బర్మా, చైనా, క్యూబా, ఇరాన్, నికరాగువా, పాకిస్తాన్, రష్యా, సౌదీ అరేబియా, తజికిస్తాన్, తుర్కమెనిస్తాన్ సరసన నిలిపింది.

నిజానికి ఈ రకమైన ప్రభావితం చేసే కార్యకలాపాలు బహిరంగం కావు, చర్చకు రావు. కానీ, వోట్ల లెక్కింపు రోజుకు ఒక్కరోజు ముందు, భారత్‌లో ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసేందుకు అమెరికా, యూరోపియన్ యూనియన్ దేశాలు పాశ్చాత్య మీడియా సంస్థలకు, థింక్‌ట్యాంక్ లకు, మేధావులకు, విద్యావేత్తలకు లక్షలాది డాలర్లను ఎలా కుమ్మరించాయో బహిరంగమైంది.

**కుల గణనే ట్రంప్‌కార్డని భావించిన రాహుల్**

రాహుల్ గాంధీ తన రాజకీయ భవిష్యత్తును కుల గణనపై పణంగా పెట్టి తన ప్రచారాన్ని అంతటినీ దాని ఆధారంగానే చేసుకున్నారు. దేశంలో ఇప్పుడిప్పుడే తలెత్తుతున్న హిందూ అస్తిత్వ భావనను ధ్వంసం చేసి, తిరిగి వారిని కులాల వారీగా విభజించడం ద్వారా లబ్ధి పొందాలన్నదే వారి ఎత్తు. ఇదే పంథాను ఇతర ప్రతిపక్షాలు అనుసరించడం గమనార్హం కూడా. దీనివెనుక ఉన్న విదేశీ ఇండాలజిస్టు జెఫర్‌లా ఈ భావనను ఒక పథకం ప్రకారం బహిరంగ వేదికపైకి తేగా, ప్రతిపక్షాలు దానిని అందుకుని ప్రచారం చేశాయి. భారతదేశంలో గల అశోకా యూనివర్సిటీలోని త్రివేదీ సెంటర్ జెఫర్‌లాకు తోడ్పడింది. వారు రూపొందించిన తప్పుల తడికల పరిశోధన, నివేదిక వివాదాస్పదం అయ్యాయి కూడా. ఒకవైపు కులమత భేదం లేకుండా అందరికీ సమానమైన లాభాలను ప్రభుత్వం

సమకూరుస్తుండగా, ముస్లింలకు ఏదో అన్యాయం జరిగిపోతోందన్న భావనను పెంచేందుకు భారత్ వ్యతిరేక శక్తులైన ఐఎస్ఐ గూఢచారులు లేక అతివాద ఇస్లామిస్టులు వీధి ప్రదర్శనలు సహా రకరకాలుగా పాటుపడ్డారు. రష్యా నుంచి భారత్ చమురును కొనుగోలు చేయడానికి వ్యతిరేకంగా ఐరోపాలో ప్రచారం చేయడంలో, విస్తృత, సూక్ష్మ ఇతివృత్తాలను నిర్మించి వాటిని ప్రచారం చేయడంలో కొందరు మోదీ వ్యతిరేక భారతీయ మేధావులు కోట్లు సంపాదించి ఉంటారనడం అతిశయోక్తి కాబోదేమో!

**రికార్డు స్థాయిలో ఎన్నికలు**

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో 64.2 కోట్ల మంది ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇది ప్రపంచ రికార్డు. ఎందుకంటే, ఇది జి7 దేశాలు మొత్తం ఓటర్ల సంఖ్య కంటే 1.5 రెట్లు ఎక్కువ కాగా, 27 ఐరోపా యూనియన్ దేశాలలో వోటర్ల కంటే 2.5 శాతం ఎక్కువని భారతీయ ఎన్నికల కమిషన్ వెల్లడించింది. ఎటువంటి అవకతవకలు, దుర్ఘటనలు జరుగకుండా ఇంత భారీ ఎత్తున ఎన్నికల నిర్వహించిన రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల కమిషన్ విశ్వసనీయతను కూడా సిగ్గు అంటే ఏమిటో తెలియని ప్రతిపక్షాలు ప్రశ్నించాయి. తదుపరి ప్రధానిని ఎన్నుకునేందుకు వోటింగ్ చేసినవారిలో 31.2 కోట్ల మంది మహిళలు ఉన్నారు. కాగా, మండువేసవిలో 1.5 కోట్లమంది పోలింగ్, పోలీసు, పారా మిలటరీ సిబ్బంది 44 రోజులలో ఏడు దశలలో ఎన్నికలు నిర్వహించేందుకు అహర్నిశం శ్రమించారు. దాదాపు 68,763 పర్యవేక్షణ బృందాలు, 135 ప్రత్యేక రైళ్లు, నాలుగు లక్షలకు పైగా వాహనాలు, 1,692 విమానాల రాకపోకలు ద్వారా ఎటువంటి ఆటంకాలూ లేకుండా ఎన్నికల జరిగాయి. నిజానికి, 140 కోట్లమంది ప్రజల ప్రజాస్వామిక హక్కులను కాపాడటంలో ఉన్న సంక్లిష్టతను, పరిమాణాన్ని అర్థం చేసుకుంటే, ఏ దేశం కూడా భారత్‌తో సరిసమానం కాదనే విషయం అర్థమవుతుంది. అయినప్పటికీ ప్రతిపక్షాలు భారత్‌లో ప్రజాస్వామ్యం లేదని ప్రచారం చేసి, ఆందోళన చెందడంలోని వాస్తవాన్ని ప్రజలు గుర్తించడం వారి బాధ్యత.

**ఎన్నికల్లో మోదీ విజయాలు**

2019లో గెలుచుకున్న 303 స్థానాల్లో బీజేపీ 208 స్థానాలను నిలుపుకుని, 68శాతం నిలకడను ప్రదర్శించింది. అంటే, మోదీకి లేక బీజేపీకి వ్యతిరేకత అంత తీవ్రంగా లేదనే విషయం స్పష్టమవుతోంది. అంతేకాదు, 33 స్థానాల వ్యాప్తంగా 6 లక్షల ఓట్లు వచ్చి ఉంటే బీజేపీకి స్వంతంగా మెజారిటీ వచ్చి ఉండేది. ఈ స్థానాలలో కేవలం 2000 నుంచి 8000 వేల ఓట్లతో బీజేపీ



రాహుల్


ఓడిపోయింది. అంటే దేశ్యాప్తంగా అధికార వ్యతిరేక లేదా మోదీకి లేక బీజేపీకి వ్యతిరేకత అంత తీవ్రంగా లేదని తెలుస్తోంది. దాదాపు 11 రాష్ట్రాలు– యూటీలలో 32 కొత్త నియోజకవర్గాలను బీజేపీ కైవసం చేసుకుందంటే దాని అర్థం దేశవ్యాప్తంగా బీజేపీ మాత్రమే ప్రత్యామ్నాయమనే భావన నెలకొందన్న మాట. ఇవి భిన్న రాష్ట్రాలలో ఉన్నవి. రాష్ట్రాలలో గతంలో ఏరకంగానూ ఉనికి లేని బీజేపీ ఎదుగుతున్నదన్నమాట.

ఇవన్నీ ఒక ఎత్తు అయితే, కాంగ్రెస్ పార్టీతో నేరుగా తలపడిన 92 స్థానాలలో బీజేపీ కేవలం 42 స్థానాలను మాత్రమే కోల్పోయింది. అంతేకాదు, కాంగ్రెస్‌తో నేరుగా తలపడినప్పుడు బీజేపీనే ప్రజలకు మొదటి ఎంపిక. ఉత్తరాది పార్టీ అని ముద్ర వేసిన బీజేపీకి దక్షిణాదిలో వచ్చిన మొత్తం ఓట్లు 39,465,778 కాగా, కాంగ్రెస్‌కు పోలైనవి 39,165,682 మాత్రమే. అక్కడ గల మొత్తం 131 స్థానాలలో కాంగ్రెస్ 94లో, బీజేపీ 88లో పోటీ చేయగా పోలైన ఓట్లు ఇవి. దాదాపు 3 యూటీలలో, 7 రాష్ట్రాలలో 50శాతం ఓట్లతో బీజేపీ ముందుండగా, కాంగ్రెస్ 2 యూటీలు, ఒక రాష్ట్రంలో అటువంటి ఫలితాన్ని చూపింది. అంటే, చాలా ప్రాంతాలలో ప్రజలు బీజేపీ పక్షానే ఉన్నారన్నమాట. పదేళ్లు అధికారంలో ఉన్న బీజేపీని ఓడించడంలో కాంగ్రెస్ ఎంత విఫలమైందో దానికి వచ్చిన 21.9 శాతం ఓట్లే చెప్తున్నాయి. బీజేపీకి వచ్చిన ఓట్ల శాతం 36.5 శాతంగా ఉంది. ఇక మహిళా వోటర్లు పురుషులకన్నా 10 శాతం కన్నా ఎక్కువగా ఉన్న నియోజకవర్గాలలో ఎన్డీయే 22 స్థానాలలో 18 (82శాతం) సాధించిందంటే, వారు మెజారిటీ వోటర్లుగా ఉన్న ప్రాంతాలలో మహిళా ఓటర్లు బీజేపీనే విశ్వసించారన్న మాట.

చిత్రమైన విషయం ఏమిటంటే, 2004లో మన్మోహన్ సింగ్ ప్రధాని అయినప్పుడు ఆయన పోటీ చేసి గెలవలేదు. ఆయన ఎంపిక అయ్యారు తప్ప ఎన్నిక కాలేదు. ఆయన పోటీ చేసిన 2009లో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ తెప్పించలేకపోయినా, నిర్మొహమాటంగా ప్రమాణ స్వీకారం చేశారు.

సౌకర్యవంతంగా ఈ విషయాలన్నీ మరచిపోయి ప్రతిపక్షాలలోని అనేకమంది ప్రధాని మోదీ మూడవ పర్యాయం ప్రధాని బాధ్యతలు స్వీకరించడానికి ఆయనకు అధికారమే లేనట్టు వేలెత్తి చూపిస్తున్నారు.

తన జాతీయ శక్తిని పెంచుకుని, ప్రజాస్వామ్య విలువలను నిలబెడుతున్న క్రమంలో జాతి వ్యతిరేక శక్తులను ఏరిపారేసేందుకు కఠినమైన చర్యలు తీసుకోవలసిన సమయం ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారత్‌కు ఆసన్నమైంది. ★



# మోదీ ప్రమాణం వేళ,

**ప్రధానమంత్రిగా మూడోసారి నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం నేపథ్యంలో జమ్ముకశ్మీర్‌లో వరుస ఉగ్ర ఘటనలు కలకలం రేపాయి. మూడురోజుల వ్యవధిలో మూడుసార్లు ఉగ్రవాదులు పంజా విసిరారు. మూడు దాడుల లక్ష్యం ఒక్కటే. ఆర్టికల్ 370 రద్దు తర్వాత కశ్మీర్‌లో పరిస్థితులు అదుపులోకి వచ్చి అక్కడి ప్రజలు సంతోషంగా ఉన్నారన్న సత్యానికి భిన్నంగా కశ్మీర్ సవ్యంగా లేదు అని ప్రపంచానికి చాటాలనే లక్ష్యంతో ఉగ్రవాదులు పెద్ద ప్రణాళికే వేశారు. జూన్ 9వ తేదీ సాయంత్రం అందరి దృష్టి రాష్ట్రపతి భవన్ మీదే నిలిచిన సమయంలో జమ్ముకశ్మీర్‌లో ఒక్కసారి అలజడి మొదలైంది. మోదీ ప్రమాణ స్వీకారం వీక్షించిన వెంటనే వెలువడిన దాడులకు సంబంధించిన వార్తలు దేశ ప్రజలను నివ్వెరపరిచాయి. అవి మూడు రోజుల పాటు ఆగలేదు.**

జమ్మూ కశ్మీర్‌లోని రియాసీ జిల్లాలో పాకిస్తాన్ సరిహద్దుకు దగ్గరలో శివఖోరి ఆలయం నుంచి కట్రాలోని మాతా వైష్ణోదేవీ ఆలయానికి వెళ్తున్న యాత్రికుల బస్సుపై ఉగ్రవాదులు జూన్ 9న మెరుపుదాడి చేశారు. 9 మంది మరణించగా.. 33 మంది గాయపడ్డారు. ఉగ్రవాదులు 30 నుండి 40 రౌండ్లు కాల్పులు జరిపారు. ఒక బుల్లెట్ బస్సు డ్రైవర్‌ను తాకింది. అప్రమత్తమైన కండక్టర్ స్టీరింగ్‌ను తన కంట్రోల్‌లోకి తీసుకున్నాడు. ఉగ్రవాదులు ఆయనపై కూడా కాల్పులకు జరపడంలో బస్సు అదుపు తప్పి 200 అడుగుల లోతైన లోయలో పడిపోయింది. అయినా ఉగ్రవాదులు దాడి ఆపలేదు. ఉగ్రవాదులు ఇద్దరూ పాక్‌కు చెందినవారని అధికారులు చెబుతున్నారు.



‘ముఖాలకు మాస్కులు పెట్టుకొని ఉన్న ఆరేడుగురు తీవ్రవాదులు బస్సుపై కాల్పులకు తెగబడ్డారు. తొలుత అన్ని వైపులా కాల్పులు జరిపిన ముష్కరులు బస్సు లోయలో పడగానే అటుగా వచ్చి మళ్లీ కాల్పులు కొనసాగించారు. ఆ సమయంలో తాము చనిపోయి నట్లు నమ్మించేందుకు మౌనంగా ఉండిపోయాం. ఎలాగైనా ఇంటికి తిరిగి వెళ్లడమే ముఖ్యమని అనుకున్నాం. ఓ పది, పదిహేను నిమిషాల తర్వాత స్థానికులు, పోలీసులు వచ్చి మమ్మల్ని కాపాడారు’ అని ప్రాణాలతో బయటపడిన బాధితులు మీడియాకు వెల్లడించారు. యాత్రికులంతా ఢిల్లీ, ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలకు చెందిన వారు.

**గ్రామస్థులపై దాడి**

జూన్10వ తేదీన కథువా జిల్లాలోని హీరానగర్ సెక్టార్‌లోని సైదా సుఖ్‌వాల్ అనే గ్రామంలోకి ఇద్దరు ఉగ్రవాదులు సర్పంచ్ (ప్రధాన్) ఇంట్లోకి తలుపులు బద్దలు కొట్టి ప్రవేశించారు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు సర్పంచ్‌ను కాపాడుకునేందుకు వచ్చారు. ఈ అలజడికి ఉగ్రవాదులు ఆ ఇంటి నుంచి బయటకు వచ్చిన సమయంలోనే పోలీసులు, పారామిలిటరీ బలగాలు అక్కడికి చేరుకున్నాయి. పోలీసుల కాల్పుల్లో ఒక ఉగ్రవాది చనిపోయాడు. ఆ తర్వాత జరిగిన కూంబింగ్‌లో రెండో ఉగ్రవాది కూడా మరణించాడు. ఉగ్రవాదులు రాకముందే అదే గ్రామంలో ఒక మెడికల్ షాపు యజమాని అమర్‌జీత్ సింగ్‌ను ఎవరో గొంతు కోసి చంపారు. ఇది ఉగ్రవాదులే పనే అని అనుమానాలు వ్యక్తమ య్యాయి. ఈ ఘటనకు ముందు ఉగ్రవాదులు పలు ఇళ్లకు వెళ్లి తాగేందుకు నీరు అడిగినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. తమ కదలికలపై గ్రామస్థులకు అనుమానం వచ్చిందని గ్రహించి దాడికి పాల్పడ్డారని తెలుస్తోంది.

**చెక్‌పోస్టుపై దాడి**

ఆ తర్వాత జూన్ 11 న దోడా జిల్లాలోని రాష్ట్రీయ రైఫిల్స్‌కు చెక్‌పోస్టు మీద ఉగ్రవాదులు విరుచుకు పడ్డారు భదర్వా–పఠాన్‌కోట్ రహదారి సమీపంలోని ఈ తాత్కాలిక చెక్‌పోస్టు మీద అర్ధరాత్రి వేళ ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది తమ తుపాకులకు పని చెప్పారు. ఈ ఘటనలో ఒక జవాను గాయపడగా, ఒక ఉగ్రవాదిని మట్టు పెట్టారు. మిగతా ఉగ్రవాదుల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. వరుస ఘటనలు అందరినీ కలవరానికి గురి చేశాయి కశ్మీర్‌లోయకే పరిమితమై ఉగ్రవాద దాడులు జమ్ముకు విస్తరించాయి. వాస్తవానికి పూంఛ్, రాజౌరీ ప్రాంతాలతో పోలిస్తే రియాసీలో ఉగ్ర ఘటనల తీవ్రత తక్కువ. ఇప్పుడు అలాంటి ప్రాంతాల్లో ఉగ్రవాదులు పంజా విసరడం ఆందోళన రేకెత్తిస్తోంది.

**దాడి చేసింది ఎవరు?**

మొదటి దాడి యాత్రికులపైన, రెండోది పౌరుల మీద, మూడోది సైన్యంపై సాగాయి. ఇవి ఆకస్మికంగా కాక, ప్రణాళిక ప్రకారం జరిగినవని గమనించవచ్చు. పాకిస్తాన్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించే లష్కర్–ఎ–తాయిబాకు చెందిన విదేశీ ఉగ్రవాదులు కాల్పులకు తెగబడి ఉండొచ్చని బలగాలు ప్రాథమికంగా అంచనా వేస్తున్నాయి. రియాసీలో దాడి తమ పనేనని పాకిస్తాన్‌కు చెందిన లష్కర్–ఎ–తాయిబా అనుబంధ ముష్కర మూక ‘ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్‌ఎఫ్)’ తొలుత ప్రకటించింది. తర్వాత ఆ ప్రకటనను ఉపసంహరించుకుంది. యాత్రికులే లక్ష్యంగా జమ్మూ కశ్మీర్‌లో పర్యాటక బస్సుపై దాడికి పాల్పడింది తామేనంటూ టీఆర్‌ఎఫ్ ప్రకటించుకుంది. ఇటువంటి మరిన్ని దాడులకు పాల్పడతామని హెచ్చరించింది. జమ్మూ కశ్మీర్ వరుస ఘటనలపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఏ) వెంటనే దర్యాప్తు ప్రారంభించింది. రియాసీ ఘటనలో కీలక నిందితుడి స్కెచ్‌ను పోలీసులు తయారు చేశారు. నిందితుడి ఆచూకీ వెల్లడిస్తే రూ.20 లక్షలు బహుమతిని ప్రకటించారు. ఉగ్రవాద కమాండర్ అబు హమ్జా రాజౌరిలో క్రియాశీల కంగా ఉన్నాడు. అబూ హంజా చిత్రం బయటపడింది. అతడి ఆచూకీ కోసం భద్రతా బలగాల సంయుక్త సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది.

**ఉక్కుపాదం మోపండి: ప్రధాని మోదీ**

జమ్ముకశ్మీర్‌లో నెలకొన్న పరిస్థితులపై ప్రధాని నరేంద్ర మోదీ జూన్ 13న సమీక్ష నిర్వహించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, జాతీయ భద్రత సలహాదారు అజిత్ దోభాల్, జమ్మూ–కశ్మీర్ ఎల్జీ మనోజ్‌సిన్హాలతో మాట్లాడారు. తాజా పరిస్థితులపై ఆరా తీశారు. స్థానిక యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను సిన్హా ప్రధానికి తెలిపారు. సైన్యం ఉగ్ర నిరోధక సామర్థ్యాలను పూర్తి స్థాయిలో వినియోగించు కొని ఉగ్రవాదులను అణచివేయాలని ప్రధాని మోదీ

# పౌరులపై ప్రతీకారం

ఆదేశించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. జూన్ 29నుంచి అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం కానున్న నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లనూ షా సమీక్షించారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు, గాయపడ్డవారికి రూ.50 వేల చొప్పున పరిహారాన్ని జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ప్రకటించారు.

**బాధ్యత లేని విపక్షం**

ఉగ్రవాద ఘటనలు జరిగిన సందర్భంలో రాజకీయాలకు అతీతంగా అధికార విపక్షాలతో పాటు దేశ ప్రజలంతా ఏకతాటిపై నిలవాలి. దురదృష్టవశాత్తు జమ్ముకశ్మీర్ ఘటనలకు విపక్షాలు రాజకీయం కోసం ఉపయోగించుకుంటున్నాయి. జమ్ముకశ్మీర్‌లో శాంతిస్థాపన, ఉగ్రవాద నిర్మూలన ఉత్తదేనంటూ ప్రధాన విపక్షం కాంగ్రెస్ విమర్శించింది. రియాసీ, కథువా, దోడాల్లో జరిగిన ఉగ్రదాడులు పరిస్థితిలో ఏ మార్పురాలేదనడానికి నిదర్శనమని ఆరోపించింది. పదేళ్లుగా మోదీ చెబుతున్నదంతా అసత్యమని వ్యాఖ్యానించింది. ఇతర విపక్షాలు కూడా ఇదే తరహా విమర్శలు చేశాయి.

**దాడుల లక్ష్యం ఏమిటి..?**

జమ్ముకశ్మీర్‌లో వరసగా జరుగుతున్న ఉగ్రవాద ఘటనలు దేశ ప్రజలను మరోసారి ఆందోళనకు గురి చేస్తున్నాయి. ప్రధాని మోదీ, ఎన్డీయే ప్రభుత్వం మళ్లీ అధికారం చేపడుతున్న సమయంలో, బస్సుపై ఉగ్రవాదులు దాడికి తెగబడటం వెనుక కారణం మోదీ ప్రభుత్వం జమ్ము కాశ్మీర్ పరిస్థితుల్ని చక్కదిద్దలేదనే అభిప్రాయాన్ని కలిగించేందుకేనని భావిస్తున్నారు. గతంలో కూడా ఉగ్రవాదులు తమ ప్రతాపాన్ని ప్రదర్శించేందుకు ముహూర్తాలను ఎంచుకున్న సందర్భాలు ఉన్నాయి. 2000లో అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ భారత పార్లమెంట్‌లో ప్రసంగించేందుకు వచ్చారు. అంతకు ముందు రోజు అనంత్‌నాగ్ జిల్లాలోని చిట్టిసింగ్ పోరా గ్రామంలో ఉగ్రవాదులు 35 మంది సిక్కు యాత్రికులను కాల్చి చంపారు. ఇలా ఎన్నో!

ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్ము కశ్మీర్‌ను మిగతా దేశంలో అనుసంధానించేందుకు చేపట్టిన కార్యక్రమాలు చాలావరకూ సత్ఫలితాలు ఇచ్చాయి. సైన్యం ప్రణాళిక ప్రకారం ఉగ్రవాదులను మట్టుపెడుతూ వస్తోంది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ఉపాధి అవకాశాలను పెంచేందుకు చేస్తున్న కృషి ఫలితంగా కశ్మీరీ యువత టెర్రరిజం నుంచి బయటకు వస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తమ ఉనికిని చాటుకునేందుకు ఈ దాడులకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. భారత్‌లో లోక్‌సభ ఎన్నికలు విజయవంతంగా ముగిసిన తర్వాత ఏదో ఒకటి చేయాలని భావించిన పాకిస్తాన్ సరిగ్గా మోదీ ప్రమాణస్వీకార ముహూర్తాన్ని ఎంచుకున్నట్లు స్పష్టమవుతోంది.

**పాకిస్తాన్ ప్రమేయం**

జమ్ముకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు తరువాత ఉగ్రవాద ఘటనలు ఆరవై శాతానికి పైగా తగ్గిపోయాయంటూ ఈ ఏడాది జనవరిలో హోం మంత్రి అమిత్‌షా చెప్పారు. రాళ్లురువ్వడం నుంచి కాల్పుల వరకూ వచ్చిన మార్పును హోంశాఖ కూడా వివరించింది. టెర్రరిజం తగ్గి టూరిజం పెరిగినందుకు ప్రధానమంత్రి తన ఎన్నికల సభలో సంతోషం వ్యక్తం చేశారు. తాజాగా జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కశ్మీర్ ప్రజలు ఎంతో ఉత్సాహంగా ఓటు వేశారు. దాడులకు పాల్పడిన వారు స్థానిక ఉగ్రవాదులు కాదు. సరిహద్దు దాటివచ్చిన వారు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని నిఘావర్గాలు చెబుతున్నాయి. యాత్రికులను లక్ష్యంగా చేసుకొని ఇటువంటి దారుణాలకు పాల్పడటం అత్యంత అరుదు. పర్యాటకాన్ని, తీర్థయాత్రలను దెబ్బతీసే ఇటువంటి ఘాతుకాలకు పాల్పడిన పక్షంలో, ఉపాధి దెబ్బతిని ప్రజలు తిరగబడతారని కశ్మీర్‌లోని రాజకీయ పార్టీలు, వేర్పాటువాద సంస్థలకు తెలుసు. పాకిస్తా



ఉగ్రవాది స్కెచ్


న్‌కు ఇవేమీ పట్టవు. కశ్మీర్‌తో పాటు భారత ప్రజలను భయోత్పాతంలో ముంచడం, శాంతిని భగ్నం చేసి తమ ఉనికిని చాటుకోవడం వారి లక్ష్యాలు.

**ఓజీడబ్ల్యూ సహకారం**

తినేది దేశ ప్రజల సొమ్ము. చేసేది దేశద్రోహం. వీరే ఓవర్ గ్రౌండ్ వర్కర్లు (ఓజీడబ్ల్యూ). జమ్ము కశ్మీర్ రాష్ట్రం ప్రభుత్వంలో ఉగ్రవాదుల సానుభూతి పరులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. గతంలో ఉగ్రవాద చర్యలు బాహాటంగా జరిగేవి. ఇప్పుడు అదును చూసి చేస్తున్నారు. కశ్మీర్‌లో భద్రతాదళాలు చురుగ్గా పనిచేయడంతో ఉగ్రవాదుల ఆటలు అంతగా సాగడం లేదు. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉంటూ ఉగ్రవాదులకు సమాచారం అందిస్తున్నారనే ఆరోపణలపై జమ్ముకశ్మీర్ ప్రభుత్వం ఇటీవలే నలుగురిని తొలగించింది. ఉగ్రవాదుల దాడులు గతంలో పోలిస్తే కాస్త భిన్నంగా జరుగుతున్నాయి. కొన్ని చిన్నచిన్న గ్రూపులు టార్గెటెడ్ కిల్లింగ్స్ చేపడుతున్నాయి. వీరంతా బాగా శిక్షణ తీసుకుని ఉన్నారు. 'జంగిల్ వార్‌ఫేర్'లో ఆరితేరారు. అడవుల్లో రోజుల పాటు మకాంవేసి, గుహల్లో నివసిస్తూ అదును చూసి ఉగ్రవాదులు దాడులకు తెగబడుతున్నారు. త్వరలో భారత సైన్యానికి కొత్త ప్రధాన అధికారి రాబోతున్నారు. మరోవైపు జమ్ము కశ్మీర్‌లో ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఈ దశలో ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగించేందుకు ఉగ్రవాదులు ప్రయత్నాలు చేస్తున్నారు. మూడోసారి నరేంద్రమోదీ ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంలో రియాసీ ఘటన జరగడం వెనుక ఐఎస్ఐ పాత్ర లేదని అనుకోలేం. జమ్ము కశ్మీర్‌లో తాను అనుకున్నది చేసుకుపోగలిగే అవకాశం భారత ప్రభుత్వానికి లేకుండా చేయడం ఈ దాడి ఉద్దేశం. లష్కరే తోయిబా ప్రకటన ఆ విషయాన్ని స్పష్టం చేస్తున్నది. భారత ప్రభుత్వం ఈ కుట్రలను సమర్థవంతంగా తిప్పికొట్టేందుకు సిద్ధమవుతోంది.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

జమ్ముకశ్మీర్‌లో నెలకొన్న పరిస్థితులపై ప్రధాని నరేంద్ర మోదీ జూన్ 13న సమీక్ష నిర్వహించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జాతీయ భద్రత సలహాదారు అజిత్ డోభాల్, జమ్ము-కశ్మీర్ ఎల్జీ మనోజ్‌సిన్హాలతో మాట్లాడారు. తాజా పరిస్థితులపై ఆరా తీశారు. స్థానిక యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను సిన్హా ప్రధానికి తెలిపారు. సైన్యం ఉగ్ర నిరోధక సామర్థ్యాలను పూర్తి స్థాయిలో వినియోగించుకొని ఉగ్రవాదులను అణచివేయాలని ప్రధాని మోదీ ఆదేశించారు.



**అధికారం ఉన్నప్పుడు కన్నూమిన్నూ కానకుండా.. ఎదుటివాళ్లను కనీసం లెక్కచేయకుండా కంటిచూపుతోనే శాసిస్తూ సకల రంగాలనూ, సకల శాఖలనూ కబంధ హస్తాల్లో పెట్టుకుంటే ఏం జరుగుతుందన్నది ప్రజాస్వామ్య వ్యవస్థలో క్రమంగా తేటతెల్లమవుతోంది. ఓవైపు.. ఇబ్బడి ముబ్బడిగా ఆస్తులు పెంచుకోవడం, మరోవైపు నియంతృత్వ పాలనతో ప్రజల ఆస్తులను, ప్రభుత్వ వ్యవస్థలను సొంత జాగీరులా, తమ గడీలుగా మలచుకోవడం, అధికారం తమకే శాశ్వతం అనేలా వ్యవహరించడం ఏ స్థాయికి తీసుకెళ్తుందో, ఎలాంటి అనుభవాలను రుచిచూపిస్తోందో రాష్ట్రంలో కొద్దినెలలుగా కనిపిస్తోంది. ముఖ్యంగా భారత రాష్ట్రసమితి (బీఆర్ఎస్) గా మారిన ఒకప్పటి ఉద్యమపార్టీ తెలంగాణ రాష్ట్రసమితి అగ్రనేతల పరిస్థితి ఇప్పుడు పెనంలోంచి పొయ్యిలో పడినట్లుగా తయారయ్యింది. ఉద్యమపార్టీగా ప్రజల సెంటిమెంట్‌ను అస్త్రంగా మలచుకొని అధికార పీఠంపైకి ఎక్కిన బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు కుటుంబం,రాష్ట్రంలో ఏం జరగాలన్నా, ఏం చేయాలన్నా తమ కనుసన్నల్లోనే సాగాలన్న తీరులో వ్యవహరించింది. అలా పదేళ్ల నియంతృత్వ పాలనకు మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు చరమగీతం పాడారు. కాంగ్రెస్ పార్టీకి అధికార పీఠం అప్పగించారు.**

# నాడు అధికారం


కేసీఆర్


కేటీఆర్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ గత పదేళ్ల పాలన దుర్మార్గాలను,అవినీతి అక్రమాలను బయటపెడుతూ వస్తోంది. సంపాదనే ధ్యేయంగా, కమీషన్లే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, అనుయాయులకు కట్టబెట్టిన సర్కారు సొమ్ము వివరాలను బయటకు లాగుతోంది. దీంతో, కేసీఆర్ కుటుంబం ఉక్కిరిబిక్కిరవుతోంది. ఇన్నాళ్లు రాజభోగాలు అనుభవించిన కుటుంబ సభ్యులు ఏ రోజు ఏ కుంభకోణం బయట పడుతుందో, ఏ కేసు నమోదవుతుందో అన్న భయాం దోళనతో కాలం వెల్లదీస్తున్నారు. ఇటు ప్రభుత్వానికి, అటు కమిషన్లకు, మరోవైపు న్యాయస్థానాలకు ఏమని వివరణ ఇచ్చుకోవాలన్న ఆలోచనల్లో కకావికలమై పోతున్నారు.

**వెంటాడుతోన్న నోటీసులు**
**కష్టాల మీద కష్టాలు...**

అసెంబ్లీ ఎన్నికల తర్వాత కల్వకుంట్ల కుటుంబానికి కష్టాలు మొదలయ్యాయి. పదేళ్ల అధికారాన్ని కోల్పోవడం, కేసీఆర్ బాత్‌రూంలో జారిపడటం వరుసగా జరిగాయి. అధికారం పోవడంతో కీలక నేతలు పార్టీని వీడుతున్నారు. ఇప్పటికే చాలామంది వెళ్లిపోయారు. కేసీఆర్ కూతురు కవిత మద్యం అక్రమ వ్యవహారంలో జైలు పాలయ్యారు. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో గులాబీ పార్టీ తన చరిత్రలో ఎరుగని పరా జయం చవిచూసింది. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్ట్ స్కాం, ఈడి దాడులు, గొర్రెల కొనుగోళ్లలో అక్రమాలు అంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమాలను బయటకు తీస్తోంది.

ఈ నేపథ్యంలో గులాబీ బాస్ తనయుడు, సిరిసిల్ల ఎమ్మెల్యే తారక రామారావుకు ఊహించని షాక్ తగిలింది. తాజాగా తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కేటీఆర్ ఎన్నికను సవాల్ చేస్తూ సిరిసిల్ల కాంగ్రెస్ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి, లగ్సిటి శ్రీనివాసులు వేరువేరుగా పిటిషన్లు దాఖలుచేయగా, కేటీఆర్ తో పాటు ఎన్నికల అధికారులకు, సిరిసిల్ల ఆర్వోలకు న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. తెలంగాణ హైకోర్టు. ఎన్నికల నామినేషన్ అఫిడవిట్‌లో కేటీఆర్ చూపించిన లెక్కలు తప్పుగా ఉన్నాయన్నది ప్రత్యర్థుల అభ్యంతరం. అఫిడవిట్‌లో ఆయన తన ఆస్తుల వివరాలు సరిగా పొందుపరచలేదని ఈ పిటిషన్‌లో ఎత్తిచూపారు. కేటీఆర్ కుమారుడు హిమాన్ష్ పేరుతో ఆస్తులు ఎలా వచ్చాయి? అంటూ పిటిషనర్లు హైకోర్టును ఆశ్రయించారు. ఎన్నికల సమయంలో మైనర్‌గా ఉన్న కుమారుడు పేరుపైన 36 ఎకరాలు ఉన్నాయని, దానికోసం దాదాపు కోటి రూపాయలు ఖర్చు చేశాడని, ఆ డబ్బంతా ఎక్కడిది..? అనే వివరాలను తెలపాలని పిటీషనర్లు దావాలో తెలిపారు. కేటీఆర్ తన కొడుకు హిమాన్ష్ పేరుతో ఆస్తులు కూడబెట్టినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం కేటీఆర్ ఫామ్ హౌస్ కూడా కొడుకు పేరు మీదనే ఉందని సమాచారం. కొడుకు పేరు మీద విదేశాలలో కూడా ఆస్తులు ఉన్నట్లు తెలుస్తోంది. తన భార్య, మైనర్ కూతురు మాత్రమే తనపై ఆధారపడి ఉన్నారని, కొడుకు హిమాన్ష్ తనపై ఆధారపడి లేడని కేటీఆర్ ఎన్నికల సమయంలో పేర్కొన్నారు.

ఈ విషయాన్ని హైలెట్ చేస్తూ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే మహేందర్‌రెడ్డి, లెగిసెట్టి శ్రీనివాస్ విడివిడిగా హైకోర్టులో పిటిషన్ వేశారు. గత ఏడాది మేజర్ అయిన హిమాన్ష్ ఒక్కసారిగా అంత డబ్బు ఎలా చెల్లించారనేది అనుమానాలకు తావిస్తోంది. కొడుకుకు తండ్రి సహాయం చేసి ఉండొచ్చని పిటీషనర్లు పేర్కొంటున్నారు. కోర్టుకు ఒకవేళ కేటీఆర్ వివరణ ఇవ్వకపోతే జైలుకు వెళ్లే పరిస్థితి వస్తుందా..? అనే అంశం ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది.

ఈ కేసును విచారించిన హైకోర్టు, నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ, నోటీసులు ఇచ్చింది.

**మెడకు చుట్టుకుంటోన్న నిర్ణయాలు, పొరపాట్లు :**

అనేక విధాన నిర్ణయాలలో అవినీతి అక్రమాలు జరిగాయనే ఆరోపణల మేరకు జ్యుడిషియల్ కమిషన్లు వెలికితీస్తున్న అంశాలు కేసీఆర్ కుటుంబానికే తగులుతున్నాయి. అధికారులు, ప్రజా ప్రతినిధులను బాధ్యులు చేసి విచారిస్తున్నా.. చివరకు ఆ నిర్ణయాల వెనుక ఉన్నది కేసీఆర్ కుటుంబం అనే రహస్యాలు బయటపడుతున్నాయి. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టులో అంతులేకుండా సాగిన

సుజాత గోపగోని, 6302164068

# నేడు అంధకారం

అవినీతి, కమీషన్లు వంటి అంశాలకు ఇచ్చిన ప్రాధాన్యతను ప్రాజెక్టు నిర్మాణ నాణ్యత విషయం లో చూపలేదనే కఠోర వాస్తవాలు బయటపడు తున్నాయి. దీనిమీద జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలోని న్యాయవిచారణ సంఘం విచారణ చేస్తోంది. గొర్రెల స్కామ్‌లోనూ దాదాపు రూ. వెయ్యి కోట్ల అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై సీఐడీ విచారణ కొనసాగుతోంది. విద్యుత్ కొనుగోలు ఒప్పందాల్లోని అక్రమాలపై జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్ విచారణ జరుపుతోంది. అధికారంలో ఉన్నప్పుడు నియంతృ త్వంగా వ్యవహరించిన కేసీఆర్ కుటుంబానికి ప్రభుత్వం మారగానే చిక్కులు ఎదురవుతున్నాయి.

అధికారం కోల్పోయిన తర్వాత పార్లమెంటు ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చేందుకు ప్రయత్నించిన బీఆర్ఎస్ బొక్కబోర్లా పడింది. ఒక్క సీటు కూడా సాధించ లేకపోయింది. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించు కున్న 39 మందిలో, ఆ పార్టీ నుంచి వెళ్లిపోతున్న వారిని ఆపుకోలేని పరిస్థితి వచ్చింది. ఎమ్మెల్సీలు కూడా పార్టీ మారేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.


కవిత


జస్టిస్ నరసింహారెడ్డి

**షాకిస్తున్న కరెంట్ ఒప్పందం**

రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కుదిరిన ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోలు అంశంతో పాటు యాదాద్రి, భద్రాద్రి థర్మల్ ప్లాంట్ల విషయంపై వివరణ ఇవ్వాల్సిందిగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్ నోటీసులు ఇచ్చింది. అయితే, ఆ కమిషన్‌నే వైదొలగాలంటూ కేసీఆర్ 12 పేజీల లేఖ రాయడం రాజకీయంగానే కాదు.. న్యాయవర్గాల్లోనూ చర్చను లేవనెత్తింది. జూన్ 15వ తేదీ లోగా వివరణ ఇవ్వాలని నోటీసుల్లో కమిషన్ పేర్కొనగా, కేసీఆర్ సమాధానం ఇవ్వడం అటుంచి, తనదైన శైలిలో జవాబిచ్చారు. రాజకీయ కక్షతోనే దురుద్దేశపూర్వకంగా విచారణ కమిషన్ ఏర్పాటు చేశారని లేఖలో ఆక్షేపించారు. తమ ప్రభుత్వ హయాంలో కరెంట్ విషయంలో విప్లవాత్మక మార్పులను చేసి చూపించామన్నారు. అంతేకాదు, విచారణ కమిషన్ బాధ్యతల నుంచి స్వచ్ఛందంగా వైదొలగాల్సిందిగా జస్టిస్ నరసింహారెడ్డికి మాజీ ముఖ్యమంత్రి సూచించారు.

విచారణ నిష్పక్షపాతంగా కాకుండా, సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా జరుగుతోందని ఆ లేఖలో పేర్కొన్నారు. తనను, తమ పార్టీని అప్రతిష్ఠపాలు చేసేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఈ అంశంపై కమిషన్ కూడా స్పందిస్తూ, కేసీఆర్ లేవనెత్తిన అంశాలపై న్యాయ నిపుణులతో చర్చించాల్సి ఉందన్నారు. కేసీఆర్ ఇచ్చిన సమాధానాలకు, వాస్తవాలకు సరిపోల్చాల్సి ఉందని జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్ పేర్కొంది. కేసీఆర్ లేఖ విమర్శలకు తావిచ్చింది. అక్రమాలు జరగకపోతే, అవాస్తవాలపై విచారణ జరుగుతోందనుకుంటే, అప్పటి పరిణామాలపై పారదర్శకంగా సమాధానాలు ఇవ్వొచ్చు కదా అని ప్రభుత్వం, న్యాయనిపుణులు ప్రశ్నిస్తున్నారు.

**ఒప్పందాలపై గుట్టువిప్పిన డిస్కంలు :**

ఛత్తీస్‌గఢ్ నుంచి కరెంటు కొనుగోలు వల్ల భారీ నష్టం వాటిల్లిందని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలు జ్యుడిషియల్ కమిషన్‌కు తెలిపాయి. బహిరంగ మార్కెట్‌లో చౌకగా కరెంటు లభిస్తున్నా, అంతకుమించి సొమ్మును ఛత్తీస్‌గఢ్‌కు చెల్లించాల్సి వచ్చిందని పేర్కొన్నాయి. ఒక్కో యూనిట్‌ను రూ. 3.90లకే కొనేందుకు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వంతో తెలంగాణ సర్కారు విద్యుత్ కొనుగోలు ఒప్పందం (పీపీఏ) చేసుకుందని కేసీఆర్ జ్యుడిషియల్ కమిషన్ ఛైర్మన్‌కు లేఖలో పేర్కొన్నారు.

ఆ పీపీఏ, తదనంతర పరిణామాలపై అటు ప్రభుత్వానికి, ఇటు జ్యుడిషియల్ కమిషన్‌కు డిస్కంలు తాజాగా సమగ్ర సమాచారం అందజేశాయి. ఛత్తీస్‌గఢ్ నుంచి ఒక్కో యూనిట్ కరెంటు రావడానికి అయిన ఖర్చు రూ. 5.64లకు చేరడంతో నష్టం వాటిల్లినట్లు పేర్కొన్నాయి. యూనిట్ కొనుగోలు ధర రూ. 3.90 మాత్రమే అని కేసీఆర్ తెలిపారు. కానీ, 2017 నుంచి 2022 వరకు కొన్న 17,996 మిలియన్ యూనిట్లకు ఛత్తీస్‌గఢ్‌కు తెలంగాణ డిస్కంలు రూ. 7,719 కోట్లు చెల్లించాయి. ఇంకా రూ. 1,081 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందని డిస్కంలు చెబుతున్నాయి. విద్యుత్ సరఫరా లైన్ ఛార్జీలు రూ. 1,362 కోట్లు దీనికి అదనం. ఇవన్నీ లెక్కిస్తే ఒక్కో యూనిట్ ఖర్చు రూ. 5.64 అయిందని డిస్కంలు వెల్లడించాయి. ఒప్పందం ప్రకారం రూ. 3.90 చొప్పున చెల్లించాల్సిన ధరతో పోలిస్తే దాదాపు రూ. 3,110 కోట్ల అదనపు భారం పడిందని తెలిపాయి.

**మూడు నెలలుగా తీహార్ జైల్లో కవిత :**

ఇక.. అటు చూస్తే కేసీఆర్ కూతురు కవిత ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్ అయి మూడు నెలలు దాటింది. ఢిల్లీ మద్యం విధానం, మనీలాండరింగ్ కేసులో మార్చి 15న ఈడీ అధికారులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. రెండు దఫాలుగా 10రోజుల ఈడీ కస్టడీ అనంతరం మార్చి 26న ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. 14 రోజులకు ఒకసారి కవిత జ్యుడీషియల్ కస్టడీని కోర్టు పొడిగిస్తూ వస్తోంది. తీహార్ జైల్ లో జ్యుడీషియల్ కస్టడీలో ఉండగానే.. ఏప్రిల్ 11న కవితను సీబీఐ అధికారులు అరెస్టు చేశారు. మూడు రోజుల సీబీఐ కస్టడీ అనంతరం సీబీఐ కేసులోనూ రౌస్ అవెన్యూ కోర్టు కవితకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. ఆ కేసులో జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు మే 20 వరకు పొడిగించింది. కోర్టు అనుమతితో జైల్లో పలు పుస్తకాలను చదువుతూ ధ్యానం, ఆధ్యాత్మిక చింతనలో కవిత గడుపుతున్నారు. లిక్కర్ కేసులో ఈడీ, సీబీఐల అరెస్టులను సవాల్ చేస్తూ, బెయిల్ ఇవ్వాలని కవిత దాఖలు చేసిన మధ్యంతర, రెగ్యులర్ బెయిల్ పిటిషన్లను ఇప్పటికే రౌస్ ఎవెన్యూ కోర్టు తిరస్కరించింది.

ఇలా వరుసబెట్టి చిక్కులు ఎదురవుతుండటం కల్వకుంట్ల ఫ్యామిలీని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. చివరకు కుటుంబసభ్యులందరూ జైలుకు వెళ్లక తప్పని పరిస్థితులు దాపురించాయని... విచారణ సంస్థలు, న్యాయ కమిషన్లతో పెట్టుకొని వివాదాలను మరింత జఠిలం చేసుకుంటున్నారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

కళింగ దేశం లేదా ఒడిశాను దర్శిస్తే ఒకటే అనిపిస్తుంది. పేదరికానికి చిరునామా వంటి కలహండి అక్కడ ఉంది. మొత్తంగా వెనుకబడిన రాష్ట్రమని కూడా చెప్పుకుంటాం. కానీ అక్కడి సాంస్కృతిక సంపద, కళాత్మక దృష్టి, హస్త కళా వైభవం అద్భుతం. ఇదే కళింగవాసులకు ఒక గొప్ప సంస్కారాన్ని నేర్పించిందనిపిస్తుంది. జూన్ 13న జరిగిన రాష్ట్ర ప్రభుత్వ ప్రమాణ స్వీకారోత్సవంలో ఇదే ప్రతిఫలించింది. మొదటిసారి అక్కడ భారతీయ జనతా పార్టీ గిరిజన నాయకుడు మోహన్‌చరణ్ మాఝి నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రభుత్వం ఏర్పడిన కొన్ని గంటలలోనే మంత్రి మండలి మొత్తం పూరీ వెళ్లి జగన్నాథుడికి మంగళ హారతి కార్యక్రమంలో పాల్గొన్నది. అలాగే తమ ఎన్నికల హామీ మేరకు జగన్నాథ మందిర నాలుగు ద్వారాలు తెరిపించారు.




# ఒడిశాలో బీజేపీ

ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ, ఇతర బీజేపీ పెద్దలు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, జేపీ నడ్డా, నితిన్ గడ్కరీ వంటి వారంతా హాజరయ్యారు. వారితో పాటు 24 సంవత్సరాల పాటు ఒడిశాను పాలించిన బిజూ జనతాదళ్ నాయకుడు నవీన్ పట్నాయక్ కూడా హాజరయ్యారు. ఆయనను బీజేపీ నాయకులు సాదరంగా స్వాగతించారు. ఇదొక సత్సంప్రదాయం. ఇలా గతంలో ఎప్పుడూ జరగలేదని కాదు. కానీ ఇటీవలి కాలంలో నవీన్‌లోనే ఆ సంస్కారం కనిపించింది. కార్యక్రమం తరువాత ప్రధాని మోదీతో నవీన్ కొద్దిసేపు ముచ్చటించారు కూడా. దేశంలోని చాలా ప్రతిపక్షాల మాదిరిగా నవీన్ పట్నాయక్ కేంద్రంతో లేదా బీజేపీ ప్రభుత్వంతో గిల్లికజ్జాలు పెట్టుకోలేదు. బీజేపీ ప్రభుత్వ నిర్ణయాలను కొన్నింటిని ఆయన సమర్థించారు. కొన్ని బిల్లుల విషయంలో వాకౌట్ చేశారు కూడా. నిజంగానే నవీన్ బీజేడీ ఒక నిర్మాణాత్మక ప్రతిపక్షంలా వ్యవహరించి, మార్గదర్శకంగా నిలిచింది.

భువనేశ్వర్‌లోని జనతా మైదాన్‌లో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. గవర్నర్ రఘుబర్‌దాస్ మోహన్‌చరణ్‌తో ప్రమాణం చేయించారు. ఉప ముఖ్యమంత్రులుగా కనకవర్ధన్ సింగ్, ప్రభాతి పరిదా ప్రమాణం చేయగా, ఎనిమిది మంది కేబినెట్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఐదుగురు స్వతంత్ర హోదా కలిగిన మంత్రులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. మోహన్ చరణ్ ఒడిశాకు మూడో గిరిజన ముఖ్యమంత్రి. గతంలో ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన హేమానంద్ బిస్వాల్, గిరిధర్ గమాంగ్ గిరిజనులే. అత్యంత సాధారణ కుటుంబం నుంచి వచ్చిన మోహన్‌చరణ్ ఇప్పుడు ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన వయసు 52 ఏళ్లు. మోహన్‌చరణ్ తండ్రి సెక్యూరిటీ గార్డుగా పనిచేసేవారు. సర్పంచ్‌గా ప్రజాజీవితం ఆరంభించిన మోహన్‌చరణ్ ఆర్ఎస్ఎస్ కార్యకర్త. పట్టభద్రుడైన తరువాత సరస్వతీ విద్యామందిర్‌లోనే కొద్దికాలం ఉపాధ్యాయునిగా పనిచేశారు. తరువాత న్యాయవాద వృత్తిలో కొద్దికాలం ఉన్నారు. కేంఝర్ శాసనసభ నియోజక వర్గం నుంచి 2000, 2009, 2019, 2024లో వరసగా ఎన్నికయ్యారు. గత శాసనసభలో బీజేపీ సభా పక్ష కార్యదర్శిగా, చీఫ్ విప్‌గా పనిచేశారు. ఆయన గతంలో ఎప్పుడూ మంత్రి పదవిలో లేరు. 147 స్థానాలు ఉన్న ఒడిశా శాసనసభలో బీజేపీ 78 స్థానాలు సాధించింది. బిజూ జనతాదళ్ 51 స్థానాలు గెలిచింది. కాంగ్రెస్‌కు 14 స్థానాలు వచ్చాయి. ఇతరులు నాలుగు స్థానాలు గెలుచుకున్నారు.

ఈ ఎన్నికల ప్రచారంలో పూరీ జగన్నాథుడి అంశం కీలకంగా ఉందని అనుకోవాలి. ప్రమాణ స్వీకారోత్సవం తరువాత సాయంత్రమే మంత్రి మండలి మొదటి సమావేశం కూడా జరిగింది. 13వ తేదీ నుంచే జగన్నాథ స్వామి మందిరం నాలుగు ద్వారాలు తెరిపించి ఉంచాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు బీజేపీ ఎన్నికలలో హామీ ఇచ్చింది. కొవిడ్ ప్రవేశించిన తరువాత ఆలయంలోకి ప్రవేశం మీద ఆంక్షలు విధించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా తన ఎన్నికల ప్రచారంలో ఈ అంశం లేవనెత్తారు. నాలుగు ద్వారాలను తక్షణమే



అత్యంత సాధారణ కుటుంబం నుంచి వచ్చిన మోహన్‌చరణ్ ఇప్పుడు ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన వయసు 52 ఏళ్లు. మోహన్‌చరణ్ తండ్రి సెక్యూరిటీ గార్డుగా పనిచేసేవారు. సర్పంచ్‌గా ప్రజాజీవితం ఆరంభించిన మోహన్‌చరణ్ ఆర్ఎస్ఎస్ కార్యకర్త. పట్టభద్రుడైన తరువాత సరస్వతీ విద్యామందిర్‌లోనే కొద్దికాలం ఉపాధ్యాయునిగా పనిచేశారు. తరువాత న్యాయవాద వృత్తిలో కొద్దికాలం ఉన్నారు.

జాగృతి డెస్క్



# తొలి ప్రభుత్వం

తెరిపించడంతో పాటు, ఆలయ రక్షణ, సుందరీకరణకు రూ. 500 కోట్ల కార్పస్ నిధిని ఏర్పాటు చేయడానికి మంత్రిమండలి ఆమోదం తెలిపింది. అయితే బిజూ జనతా దళ్ ప్రభుత్వం మీద విమర్శలు కురిపించి ఇరుకున పెట్టిన జగన్నాథ మందిరం రత్నభాండార్ తాళం గురించి మంత్రి మండలి ఏమీ నిర్ణయం తీసుకోలేదు. ఆ తాళం గల్లంతయిందని వార్తలు వచ్చాయి. రత్నభాండార్‌ను 1978లో ఆఖరిసారి తెరిచారు. అయితే 13వ తేదీ ఉదయమే కొత్త ముఖ్యమంత్రి తన మంత్రులతో కలసి జగన్నాథస్వామిని దర్శించి, హారతి ఇచ్చారు. నాలుగు గేట్లను దగ్గర ఉండి తెరిపించారు.

మరొక ఎన్నికల హామీ, 100 రోజులలో చేపట్టే కార్యక్రమంగా చెప్పుకున్న వరికి కనీస మద్దతు ధర పెంపుపై కూడా మంత్రిమండలి నిర్ణయం తీసుకుంది. కనీస మద్దతు ధరను క్వింటాల్‌కు 3.100 పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. మహిళలకు ఇచ్చిన సుభద్ర పథకం అమలుకు కూడా మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. రెండేళ్ల కాలవ్యవధిలో చెల్లుబాటు అయ్యే విధంగా రూ. 50,000 చెక్కులను ఇవ్వాలని నిర్ణయించారు. ★



చర్చ-1

# పాఠాలు నేర్పే ఫలితాలివి!

**బీజేపీ తన గమనాన్ని, నడతను సరి చేసుకోవలసిన అవసరాన్ని లోక్‌సభ 2024 ఎన్నికల ఫలితాలు సూచించాయి. అనేక కారణాల వల్ల వారికి తగినంత అనుకూలంగా ఫలితం రాలేదు. అయితే పార్టీకి తన లోటుపాట్లను అంగీకరించే నిజాయతీ ఉండటం, దిద్దుబాటు చర్యలు తీసుకునేందుకు అంగీకరించడం ప్రశంసించవలసిన విషయం. మితిమీరిన ఆత్మవిశ్వాసంతో ఉన్న బీజేపీ కార్యకర్తలకు, అనేకమంది నాయకులకు 2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాలు ఒక రియాలిటీ చెక్. ప్రధానమంత్రి నరేంద్ర మోదీజీ 400+ నినాదం తమకు లక్ష్యమని, ప్రతిపక్షాలకు సవాలు అనే విషయాన్ని వారు గుర్తించలేదు. క్షేత్ర స్థాయిలో కష్టించి పనిచేసి లక్ష్యాలను సాధించినప్పటికీ సోషల్ మీడియాపై పోస్టర్లను, సెల్ఫీలను పంచుకోలేదు. మోదీ కాంతిలో ప్రకాశాన్ని అనుభవిస్తూ తమ లోకంలో తాముండటం వల్ల వారు వీధులలో ఎలుగెత్తుతున్న గొంతుకలను వినలేదు. నేను ముందస్తుగానే విశ్లేషిస్తున్నాను. ఈ ఎన్నికలలో సంక్లిష్టమైన ఫలితాల నుంచి నేర్చుకోవలసిన అనేక పాఠాలు కూడా ఉన్నాయి.**

ఈ ఎన్నికలలో భారతీయ జనతాపార్టీ కోసం ఆర్ఎస్ఎస్ పని చేయలేదన్న అపోహ లేదా పరోక్ష నిందను నేను మొదటగా ప్రస్తావించాలి. సూటిగా చెప్పాలంటే, ఆర్ఎస్ఎస్ అనేది బీజేపీ క్షేత్రస్థాయి శక్తి లేదా దళం కాదు. నిజానికి, ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ అయిన బీజేపీకి తనదైన కార్యకర్తలు ఉన్నారు. ఓటర్లను చేరుకోవడం, పార్టీ అజెండాను వివరించడం, తత్సంబంధిత సాహిత్యాన్ని, ఓటరు కార్డు తదితరాలను పంచే రొటీను ఎన్నికల పని దానిదే. ఆర్ఎస్ఎస్ దేశాన్ని, పౌరులను ప్రభావితం చేసే సమస్యల గురించి ప్రజల్లో అవగాహన కల్పిస్తోంది. ఒక్క 1973–1977 కాలంలో మినహా, ఆర్ఎస్ఎస్ ఎప్పుడూ ప్రత్యక్ష రాజకీయాల్లో పాలు పంచుకోలేదు. అది అసాధారణమైన సమయం కావడంతో ప్రజాస్వామిక పునరుద్ధరణ కోసం అది పని చేసింది.

2014లో 'నూరు శాతం ఓటింగ్'కు పిలుపిచ్చింది. ఈ ప్రచారం ఫలితంగా చెప్పుకోదగిన రీతిలో ఓటింగ్ శాతం పెరగడమే కాదు, ప్రభుత్వం/ పాలనలో కూడా మార్పు కనిపించింది. ఈసారి కూడా ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ఓటును ఒక విధిగా భావించి వెళ్లి ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేసేందుకు 10–15 మందితో చిన్న స్థాయిలో స్థానిక, వీధి, భవన సముదాయాలు, కార్యాలయ స్థాయి సమావేశాలను నిర్వహించాలని అధికారికంగా నిర్ణయించారు. వాటిలో జాతి నిర్మాణం, జాతీయ సమగ్రత, జాతీయ శక్తులకు సమర్థన వంటి అంశాలను కూడా ప్రస్తావించారు. కేవలం ఢిల్లీలోనే అటువంటి సమావేశాలను 1,20,000 నిర్వహించారు. నేను ఆఖరుసారి వినే సమయానికి ముంబైలో 60,000 సమావేశాలు జరిగాయి. కనుక, ఎంత తక్కువ చేసి చెప్పినా అటువంటి సమావే

శాలు 20 లక్షలకు పైగా నిర్వహించారని చెప్పవచ్చు.

**అభ్యర్థుల ఎంపికలో సమగ్ర విధానం**

మోదీజీనే 543 స్థానాలలో పోటీ చేస్తారన్న భావనకు పరిమిత విలువే ఉంటుంది. స్థానిక నాయకులను, వారు చేసిన పనిని విస్మరించి అభ్యర్థులను మార్చి, వేరొకరిని వారిపై రుద్దినప్పుడు, ఫిరాయింపుదారులకు ప్రాధాన్యతను ఇచ్చినప్పుడు ప్రతిస్థానంలోనూ మోడీనే అన్న భావన స్వీయ పరాజయానికి దారి తీస్తుంది. ఆలస్యంగా వచ్చిన వారికి స్థానం కల్పించేందుకు బాగా పని చేస్తున్న పార్లమెంటేరియన్లను బలి చేయడం బాధపెడుతుంది. ఈసారి అభ్యర్థులలో దాదాపు 25శాతం అభ్యర్థులు వలసపక్షులే. గత హిమాచల్ ప్రదేశ్ ఎన్నికలలో 30శాతంమంది తిరుగుబాటు చేయడంతో బీజేపీ పరాజయం పాలైన అనుభవాన్ని ఎదుర్కొన్నప్పటికీ, ఇది జరిగింది. స్థానిక సమస్యలు, అభ్యర్థి ట్రాక్ రికార్డు ముఖ్యమైనవేనన్నది వాస్తవం. స్థానిక బీజేపీ కార్యకర్తలు ఆసక్తి చూపకపోవడానికి ఇది కూడా ఒక కారణం.

**అందుబాటులో లేని నేతలు**

గత కొన్ని ఏళ్లుగా బీజేపీ లేదా ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, సాధారణ పౌరుల ఫిర్యాదు ఏమిటంటే, మంత్రులను మరచిపొండి, తమ స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలను కలుసుకోవడం అత్యంత క్లిష్టం లేదా అసాధ్యం కావడం. తమ సమస్యల పట్ల స్పందన లేకపోవడం మరొక కోణం. బీజేపీ నుంచి ఎన్నికైన ఎంపీలు, మంత్రులూ ఎప్పుడూ 'బిజీ'గా ఎందు కుంటారు? తమ నియోజక వర్గాలలో ఎందుకు కనిపించరు? సందేశాలకు స్పందించడం ఎందుకంత కష్టం? ఐదేళ్ల కాలంలో తన నియోజకవర్గంలో కనీసం మూడుసార్లు తీవ్రంగా పర్యటించిన ఎంపీలు ఎవరైనా ఉన్నారా అంటే, వారిని వేళ్లపైనే లెక్కించవచ్చు. హిందూ-సిక్కు సమైక్యతను ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన సాంస్కృతిక సంస్థ ఎటువంటి అధికారిక కార్యాలయం, సిబ్బంది లేకుండా మూడేళ్ల తర్వాత ఏర్పాటైంది. మహారాష్ట్రలో గత బీజేపీ-శివసేన ప్రభుత్వం ఉన్న సమయంలో మంత్రి 'బిజీ'గా ఉన్నందున ఇలా జరిగింది. కాగా, ఎంవీయే ప్రభుత్వం వచ్చిన వారంలోనే దానిని రద్దు చేయడం మరో విచిత్రం. మహాయుతి ప్రభుత్వం తిరిగి రావడంతో గత ఏడాదిగా ఆ బృందం నియామకం కోసం ఎదురు చూస్తోంది!



రతన్ శార్దా

నిరంతరం ట్విట్టర్, ఫేస్‌బుక్ వంటి సామాజిక వేదికలపై వేగంగా స్పందించే నేతలు బీజేపీ-ఆర్ఎస్ఎస్ కార్యకర్తల హత్యలు జరిగినప్పుడు మాత్రం సాధారణంగా మౌనం పాటిస్తుంటారు. తన కార్యకర్తలను బీజేపీ నాయకత్వం పట్టించుకోదన్న భావన వేళ్లూనుకుంది. కాస్త స్పందించి, బహిరం గంగా వారికి మద్దతును చూపడం అంత క్లిష్టమైన పనా? రాముడిని, హిందూ ధర్మాన్ని నిరంతరం అవమానపరిచే వారికి ఎర్రతివాచీతో ఆహ్వానం లభిస్తుండగా, ఆమె కేవలం 'హదీజ్'ను మాత్రమే ప్రస్తావించిందని నేను పదే పదే చెప్పినప్పటికీ, నూపుర్ శర్మ వంటి చిన్న వయసు నేతను బహి రంగంగా, కటువుగా నిందించారు. ఒకవేళ ఆమె తప్పు చేసిందనుకున్నా, మీకోసం ముందువరుసలో నిలబడే యోధులను అలాగేనా చూసేది? పశ్చిమ బెంగాల్, కర్నాటక, తమిళనాడు లేదా కేరళ వంటి క్లిష్టమైన యుద్ధక్షేత్రాలలో కార్యకర్తలు భద్రతా భావనతో ఎలా ఉండగలరు?

**అనవసర రాజకీయం**

అనవసరమైన రాజకీయాలకు, నివారించదగిన వ్యూహాలకు మంచి ఉదాహరణ మహారాష్ట్ర. ఒకపక్కన విడిపోయిన శివసేన, బీజేపీలకు తగినంత మెజారిటీ ఉన్నప్పటికీ అజిత్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ ఫ్యాక్షను బీజేపీలో చేరింది. ఇంటిలో గొడవల కారణంగా మరొక రెండు మూడేళ్లలో ఎన్సీపీ శక్తిని కోల్పోయి, శరద్‌పవార్ తెరపై నుంచి అదృశ్యమయ్యే వాడు. ఇటువంటి తప్పుడు అడుగు ఎలా వేశారు? ఇటువంటి కాంగ్రెస్ భావజాలానికి వ్యతిరేకంగా పోరాడి, వేధింపులకు గురైన బీజేపీ మద్దతుదారులు ఈ పరిణామంతో బాధపడ్డారు. ఒక్క దెబ్బతో బీజేపీ తన బ్రాండ్ విలువను తగ్గించుకుంది. మహారాష్ట్రలో మొదటిస్థానంలో ఉండేందుకు ఏళ్ల తరబడి పోరాటం చేసిన తర్వాత అది కూడా ఎటువంటి తేడా లేకుండా మరొక రాజకీయ పార్టీ అయిపోయింది.

కాషాయ తీవ్రవాదం-హిందువులకు వేధింపులు అనే అబద్ధపు ప్రచారాన్ని చురుకుగా ప్రోత్సహించి, 26/11 ఆర్ఎస్ఎస్ కుట్ర అని, ఆర్ఎస్ఎస్ ఒక తీవ్రవాద సంస్థ అనే ముద్ర వేసిన కాంగ్రెస్ నాయకులు తాము అంతకుముందు చేసిన వ్యాఖ్యలకు పశ్చాత్తాపాన్ని కానీ, తమ బాస్‌ల ఒత్తిడి కారణంగా అలా మాట్లాడమంటూ క్షమాపణను కానీ చెప్పకుండానే బీజేపీ నేతలుగా చేర్చుకోవడం పెద్ద తప్పు. ఇది బీజేపీ స్థాయిని తక్కువగా చూపడమే కాదు, ఆర్ఎస్ఎస్ సాను భూతిపరులను తీవ్రంగా బాధపెడుతోంది. కేవలం బీజేపీ నాయకులు మాత్రమే నిజమైన రాజకీయాలను అర్థం చేసుకోగలరని, ఆర్ఎస్ఎస్ బంధువులు పల్లెటూరి బైతులనే తప్పుడు అహంకారం చూసి నవ్వుకోవడం తప్ప ఏం చేయగలం? గత కొన్ని సంవత్సరాలలో నావంటి వ్యక్తులు కొన్ని ఆందోళనలను వ్యక్తం చేసినప్పుడు, "నువ్వు మరీ సున్నితంగా ఉన్నావు, అంతా బానే ఉంది,' అంటూ వివిధ నాయకులు స్పందించారు. మరింత వినోదాన్ని కలిగించే విషయం ఏమిటంటే, ఏవో కొన్ని సమస్యలపై బీజేపీని మేం విమర్శించి నప్పుడు అత్యుత్సాహంతో కూడిన సోషల్ మీడియా యోధులు మా వంటి వారిని ట్రోల్ చేయడం.

**వివిధ వర్గాలతో చర్చల ప్రాముఖ్యత**

మోదీ 3.0 నుంచి ఆశిస్తున్నవి అంటూ నేను రాసిన గత వ్యాసంలో, సెమినార్ హాళ్లలో బాగా స్థిరపడిన వ్యక్తుల భావనలను రుద్దడం కాకుండా ప్రభుత్వ అధికారులు వివిధ వర్గాలతో, బృందాలతో చర్చించి, వారి ఉద్దేశంలో అభివృద్ధి అంటే ఏమిటి అని తెలుసుకొని అమలు చేస్తే బాగుంటుందని సూచించాను. ఆ పంథాలోనే ప్రతిష్ఠాత్మక ఆలోచనలు కలిగి ఉన్న ఒక ఒక మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్ చేపట్టిన పనికి నేను సాక్షిని. అతడు అటువంటి వందలాది సమావేశాలను నిర్వహించి, అటు ప్రైవేటు, ఇటు ప్రభుత్వ మద్దతు లేక పోవడంతో చేతులు కాల్చుకున్నాడు. ఈ యత్నంలో అనేక సునిశిత విషయాలు తెలిశాయి. క్షేత్రస్థాయి లోని బీజేపీ కేడర్ ఈ పనిని తప్పనిసరిగా చేయగలదు. ప్రజలతో పునః అనుసంధానం కావడానికి, వారి నుంచి తెలుసుకుని, ప్రభుత్వానికి ఇన్‌పుట్లను అందించడానికి ఇది ఒక గొప్ప మార్గం. అటువంటి సంభాషణలు జరిగి ఉంటే నడతను మార్చుకోవడమే కాదు, భూసేకరణ చట్టాలు, వ్యవసాయ చట్టాలు, అగ్నివీర్ పథకం వంటి కీలక

చట్టాలను చర్చల ద్వారా కాపాడుకొని ఉండేవారు.

**హిందుత్వ**

ఎవరికి నచ్చినా, నచ్చకపోయినా బీజేపీకి కేంద్ర ఇతివృత్తం హిందుత్వమే. దాని శ్రేయోభిలాషులను కలిపి ఉంచే జిగురు అది. జాతీయ పునరుద్ధరణకు దారి తీసే సాంస్కృతిక పునరుజ్జీవన ప్రాముఖ్యతను బాగానే అర్థం చేసుకున్నాం. వికాస్, విరాసత్ (వారసత్వం) అన్న మోదీజీ నినాదాలు దానికి సంకేతమే. ఈ చర్యలు, ధర్మం పట్ల సానుకూలత కారణంగా ఆధ్యాత్మిక, మతభావన పెరిగాయి. అయితే, మన సాంస్కృతిక జాతీయతావాదం దేనిపై ఆధారపడి ఉన్నదో దానికి సంబంధించిన కీలక అంశాలపై దృష్టి పెట్టలేదు. చర్చల్లో పాయింట్లు గెలుచుకున్నా, వాటిపై చర్య తీసుకోకపోవడం వల్ల ఎవరికీ మేలు జరుగదు.

ఈ విషయంపై కీలక ఓటర్ బేస్ చాలా విచారంగా ఉన్నది. ఉదాహరణకు, ధార్మిక జ్ఞాన వ్యవస్థలను లేదా విద్యను సెక్యులర్ ప్రభుత్వాలు పెంచి పోషించవు . ఆ పని హిందువులు చేయాలి. కానీ, హిందూ దేవాలయాలలో భక్తులు సమర్పించుకునే డబ్బు అంతా ప్రభుత్వాల వద్ద ఉంటుంది. హిందువులకు కంటి తుడుపుగా ఆ నిధులను వినియోగించి, ఎక్కువ నిధులను ఇతర సెక్యులర్, హిందువేతర ప్రయోజనాలకు ప్రభుత్వం వినియోగిస్తుంది. కళ, సంస్కృతి, విద్య, పరిశ్రమలకు ఆలయాలను కేంద్రంగా చేయాలన్న ఆలోచన సాకారం కావాలంటే ముందుగా వాటిని ప్రభుత్వ నియంత్రణ నుంచి తప్పించాలి.

– ఏళ్ల తరబడి విద్యా వ్యవస్థ, పాఠ్యపుస్తకాల గురించి బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ విమర్శల వర్షం కురిపించాయి. నూతన విద్యావిధానం రూపకల్పనే ఎక్కువ సమయం తీసుకుంది. దానిని ఇంకా అమలు చేయవలసి ఉంది. కానీ, సిబిఎస్ఇ పుస్తకాలను మార్చడం నుంచి బీజేపీని ఎవరు ఆపారు? కొత్త పాఠ్యపుస్తకాలను అందించడం ఆర్‌ఎస్‌ఎస్‌కు సాధ్యమవుతుందా? విచారకరమైన విషయం ఏమిటంటే, అదే వామపక్షవాదులు, సెక్యులరిస్టులు ఏడాది కింద వరకూ తమ బోర్డుల్లో ఉన్నారని ఎన్‌సిఆర్‌టి ఖరారు చేసింది. 2014 నుంచి ఒక తరం విద్యార్జన చేయడమే కాదు ఆ పక్షపాతపూరిత కథనంతో ప్రభావితమైంది.

– గోవును అక్రమ రవాణా చేసేవారికన్నా గోవును పరిరక్షించేవారు ఎక్కువమంది మరణించారు. వారి పట్ల ఎటువంటి సానుభూతి చూపలేదు.

– ఎఎస్ఐ ఆస్తులపై తప్పుదోవ పట్టించే బోర్డులను సాంస్కృతిక మంత్రిత్వ శాఖ మార్చలేకపోయింది. మొగలు కట్టడాలను పరిరక్షించి, సుందరీకరణ కోసం ఆగా ఖాన్ ఫౌండేషన్ నుంచి నిధులు అందుకుంది. కానీ ప్రాచీన హిందూ కోటలు, ఇతర కట్టడాలకు అంత అదృష్టం లేదు. చాలావరకూ అవి నిర్లక్ష్యానికి గురవుతున్నాయి.

– ఈ చట్టాన్ని దుర్వినియోగం చేస్తూ ఏ ఆస్తులనైనా కబ్జా చేసేందుకు వక్ఫ్ చట్టం ముస్లింలకు అనుమతిస్తుంది. ఈ భూకబ్జా చట్టాన్ని తాకను కూడా తాకకుండా అలా వదిలివేయడమే కాదు, దానిలో మార్పులు చేస్తారా, రద్దు చేస్తారా అన్న విషయాన్ని ఎక్కడా ప్రస్తావించలేదు.

**విభజన రాజకీయాల నుంచి ముప్పు**

విద్యా హక్కు చట్టంలో మైనార్టీలపై దానిని అమలు చేసేందుకు మినహాయింపును 93ఎ సవరణ ద్వారా ప్రవేశపెట్టారు. తమ వ్యవస్థలను కాపాడుకోవడానికి అనేకమంది హిందూ మార్గాన్ని వదిలిపెట్టారు. ఈ మినహాయింపును తొలగించడం అన్నది సెక్యులరేతర లేదా మతపరమైన చర్య అయ్యేది. అనేక అద్భుతమైన మైనార్టీ సంస్థలు కూడా పేదలకు సేవ చేయాలి.

అటువంటి అజెండాతో సమాజంలో విధ్వంసాన్ని సృష్టించాలని భావిస్తున్నారా అన్న విషయం గురించి కాంగ్రెస్, దాని స్నేహితులు ఆలోచించాలి. ఈసారి ఎన్నికలలో వారు రాణించారు. వారు అదే అజెండాని ముందుకు తీసుకువెళ్లడానికి ఇష్టపడతారు కానీ, దాని మూల్యం? వారు తిరిగి వివేకవంతమైన రాజకీయాలకు తిరిగి రావాలి. తర్కంతో, డేటాతో బీజేపీ వారిని తీవ్రంగా ఎదుర్కొనాలి. కార్టూన్లు గీయడం, మెమెలు సృష్టించడం అన్నది మంచి స్పందన కాదు. ఐటి సెల్‌ను పునర్వ్యవస్థీకరించి, పున:శిక్షణకు పంపవలసి ఉంది. కులం, మతం ఆధారంగా ప్రతిపక్షం ఆడుతున్న ఆటలకు స్పందన తగినంతగా లేదు.

1960ల నాటి భావనల వల్ల ఆర్థిక అశాంతికి ఆస్కారం ఏర్పడింది. 1960ల నాటి కమ్యూనిస్టు నమూనా దాదాపు 11 కోట్లమంది అమాయక పౌరుల మరణానికి దారి తీసిందన్న విషయాన్ని మోదీజీ లేవనెత్తి, పట్టి చూపేవరకు గుర్తించలేదు. అది మేధోపరమైన అలసత్వమా?

**బీజేపీని, హిందువులను ఫాసిస్టులుగా ముద్రవేసేందుకు అంతర్జాతీయ యత్నాలు, కృత్రిమ మేధస్సు నుంచి ముప్పు**

ఈ ముప్పు కనిపిస్తున్నప్పటికీ, సానుకూల చర్యలు లేకపోవడమన్నది తీవ్రమైన సామాజిక సమస్యలకు దారి తీసింది. ఎస్సీ/ఎస్టీ వర్గాలకు చెందిన పది శాతం ఓట్లను, పెద్ద సంఖ్యలో సీట్లను కూడా బీజేపీ కోల్పోవడమే కాదు, తన పట్ల అనుమానాలు తలెత్తడాన్ని కూడా ఎదుర్కొంది. సామాజిక వేదికలు, ఎన్నికల వేదికలపై ఖండనలు సరిపోవు. దీనికి గంభీరమైన ప్రతిస్పందన ఉండాలి. రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తారని, రిజర్వేషన్లను రద్దు చేస్తారనే తప్పుడు వార్తలను మొత్తం ఎన్నికల సమయంలో ప్రచారం చేసినటువంటి వ్యక్తులను బీజేపీ తక్షణమే కోర్టుకు లాగాలి. ప్రతిపక్షం కూడా ఇది రెండువైపులా పదునున్న కత్తి అని, అది తమను కూడా గాయపరచగలదనే విషయాన్ని గుర్తించాలి. అది మన సమాజాన్ని, దేశాన్ని తప్పనిసరిగా బాధపెడుతుంది. ఎఐ ఉత్పత్తి చేసిన తప్పుడు/అబద్ధపు కథనాలను, ఫేక్ వీడియోలను, తప్పుడు వార్తలపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలి.

ప్రత్యామ్నాయంగా ఈ దేశానికి, రాజ్యాంగానికి తామే కస్టోడియన్లమని ప్రతిపక్షం భావిస్తే, అది అధికారాన్ని చేజిక్కించుకోవడం కోసం ఇటువంటి విధ్వంసక పద్ధతులను మానుకోవాలి. ఈ కొత్త సవాళ్లకు బీజేపీ ఎంత చురుకుగా సమాధానమిస్తోందో చూస్తున్నాం. తమ లోటుపాట్లను అంగీకరించి, దిద్దుబాటు చర్యలు తీసుకునే నిజాయితీ బీజేపీకి ఉంది. అందువల్లనే ఎన్నో తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొని అది ఉన్న చోటుకు చేరుకోగలిగింది. ఈ తాత్కాలిక వైఫల్యాన్ని కూడా అది అధిగమించగలదు. కఠిన పరిశ్రమతో అది నూతన ప్రాంతాలలో గెలుపొందడం అన్నది సానుకూల వార్త. అయితే, అబద్ధపు వార్తలు, పెద్దగా పట్టించుకోని స్థానిక నాయకుల కారణంగా తాను మద్దతు కోల్పోయిన ప్రాంతాలలో ప్రజల విశ్వాసాన్ని తిరిగి అది చూరగొనగలగాలి. తన కీలక సైద్ధాంతిక అంశాలపైన పునఃశిక్షణ, బృందాలను పునర్వ్యవస్థీకరించడంతో బలంగా తిరిగి వచ్చి ప్రజల, శ్రేయోభిలాషుల మనసులను గెలుచుకుంటుందనే నమ్మకం నాకుంది.

**– ఆర్గనైజర్ – జూన్ 16, 2024**



# అరుంధతీ

రచయితలైతే దేశం గురించి ప్రతికూలంగా మాట్లాడే హక్కు సహజంగా వస్తుందా? నోబెల్ పురస్కారం వచ్చినందుకో, బుకర్ బహుమానం తీసుకున్నందుకో ప్రభుత్వాన్నీ, అధికార పక్షాన్నీ నోటికి వచ్చినట్టు తిట్టవచ్చా? భావ ప్రకటనా స్వేచ్ఛ అంటే దేశ విభజనను ప్రోత్సహిస్తూ ఇష్టారాజ్యంగా మాట్లాడడానికి అనుమతా? విశ్వవిద్యాలయాలలో ఆచార్య పదవి ఉంటే వాళ్లు ఏదైనా వ్యాఖ్యానించవచ్చునా? కుదరదు, అది ప్రజాస్వామ్యం కూడా కాదు. కానీ, కొంతమంది ఉదారవాదులు, రచయితలు, హక్కుల కార్యకర్తలు భారతదేశంలో తాము ఏమైనా మాట్లాడవచ్చునన్న తీరులో ప్రవర్తిస్తున్నారు. అందులో ప్రథమురాలు అరుంధతీ రాయ్. ఈవిడకే బుకర్ పురస్కారం వచ్చింది. నోబెల్ బహుమతి గ్రహీత అమర్త్యసేన్ కూడా ఈ కోవకే చెందుతారు. ఈ జాబితా కొల్లేరు చాంతాడంత ఉంది. అలాంటి ధోరణి కొన్ని ప్రభుత్వాల హయాంలో, కొంతకాలం సాగవచ్చు. ఎల్లకాలం సాగదు. ఇప్పుడు జరిగినది అదే. 'గాడ్ ఆఫ్ స్మాల్ థింగ్స్' రచయిత్రి అరుంధతీరాయ్‌ని (ఉపా) కింద ప్రాసిక్యూట్ చేయడానికి ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా జూన్ 14న అనుమతి ఇచ్చారు. ఈమెతో పాటు కశ్మీర్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్యుడు (అంతర్జాతీయ న్యాయశాస్త్ర అధ్యయన విభాగం) షేక్ షౌకత్ హుసేన్‌ను ప్రాసిక్యూట్ చేయడానికి వీకే సక్సేనా అనుమతి ఇచ్చారు. గడచిన అక్టోబర్‌లో భారత శిక్షాస్మృతి 196 సెక్షన్ కింద వారిపై కేసు నమోదుచేయడానికి సక్సేనా అనుమతి ఇచ్చారు.

రాయ్, హుసేన్‌ల ఆ ప్రసంగాలపై కశ్మీర్‌కు చెందిన సామాజిక ఉద్యమకారుడు సుశీల్ పండిట్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటు కోర్టులో ఫిర్యాదు చేశారు. కోర్టు ఆదేశాల మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఐపీసీలోని పలు సెక్షన్ల కింద నమోదైన కేసుల విచారణకు అక్టోబరులో ఆమోదం తెలపగా, తాజాగా ఉపా కింద విచారణకు అంగీకారం తెలిపారు. వారితో పాటు కశ్మీరీ వేర్పాటువాద నాయకుడు సయ్యద్ ఆలీ షా గిలానీ, ఢిల్లీ యూనివర్సిటీ మాజీ లెక్చరర్ ఎస్ఏఆర్ గిలానీ, ప్రముఖ రచయిత వరవరరావులపైనా కేసులు నమోదయ్యాయి.

అక్టోబర్ 21,2010న దేశ రాజధాని ఢిల్లీలోని ఎల్‌టీజీ స్టేడియంలో జరిగిన బహిరంగ చర్చా కార్యక్రమంలో ఈ ఇద్దరు విద్వేషాలు రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారన్నదే అభియోగం. కశ్మీర్ అంశానికి సంబంధించిన ఆ చర్చ– 'స్వాతంత్ర్య ఒక్కటే పరిష్కారం' అన్నదే. అలాగే భారతదేశం నుంచి కశ్మీర్‌ను విభజించడం అన్న అంశం కూడా చర్చలో ఉంది. ఈ వివాదం మీద నవంబర్ 29,2010న ఎఫ్ఐఆర్ నమోదైంది. కానీ ఇంతకాలం చర్యలు లేవు. ఎఫ్ఐఆర్‌లో రాయ్, హుసేన్‌ల పేర్లతో పాటు, కశ్మీర్ వేర్పాటువాద నాయకుడు సయ్యద్ అలీ షా జిలానీ, ఢిల్లీ విశ్వవిద్యాలయం మాజీ ఆచార్యుడు సయ్యద్ అబ్దుల్ రెహమాన్ జిలానీ పేర్లు కూడా ఉన్నాయి. వీరందరి మీద నమోదైనది దేశద్రోహం కేసే. సయ్యద్ అలీ షా జిలానీ, అబ్దుల్ రెహమాన్ కేసు విచారణలో ఉండగానే చనిపోయారు.


ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ అరుంధతీరాయ్ ప్రాసిక్యూషన్‌కు అనుమతి ఇచ్చారన్న వార్త వెలువడగానే యథాప్రకారం అర్బన్ నక్సల్స్, టుక్డే టుక్డే గ్యాంగ్, ఉదారవాదులు, కాంగ్రెస్, కమ్యూనిస్టులు బీజేపీ మీద విరుచుకుపడ్డారు. గవర్నర్ ఇచ్చిన అనుమతిలో హేతుబద్ధత లేదనీ, ఉన్నదంతా ఫాసిస్టు పోకడేననీ సీపీఎం తేల్చిపారేసింది. 14 సంవత్సరాల కేసులో ఇప్పుడు ప్రాసిక్యూషన్‌కు అనుమతించడం సిగ్గుచేటనీ, ఖండించదగినదనీ ఆ పార్టీ తీవ్రంగా వాపోయింది. గాడ్ ఆఫ్ స్మాల్ థింగ్స్ నవలలో సీపీఎం దేవుడు ఈఎంఎస్ నంబూద్రిని

# ఆరుగురు ఎస్పీ ఎంపీల సభ్యత్వం పోయినట్టే?

బీజేపీ కంచుకోట ఉత్తరప్రదేశ్‌లో ఇండీ కూటమి విజయ 'రహస్యాలు' ఒక్కొక్కటిగా దేశ ప్రజల దృష్టికి వస్తున్నాయి. 2024 ఎన్నికలలో ఆ రాష్ట్రంలో బీజేపీ సగం స్థానాలను కోల్పోయి 33 సీట్లకు పరిమితమైంది. ఎన్‌డీఏ కూటమికి 36 స్థానాలు దక్కాయి. ఇండీ కూటమి 43 స్థానాలు గెలిచింది. ఇది దేశాన్ని విస్మయపరిచిన మాట నిజం. ఏ ఒక్క సర్వే కూడా ఊహించలేదు. గెలవడమే ధ్యేయంగా కరుడగట్టిన నేరగాళ్లను, తీర్పుల కోసం వేచి ఉన్న వాళ్లను ఎన్నికలలో నిలబెట్టింది సమాజ్ వాదీ పార్టీ. నిజానికి ఉత్తరప్రదేశ్‌ను గూండా రాజ్యం చేసిన ఘనత ఎస్పీదే. ఈ ఎన్నికలలో ఆ పార్టీతో పొత్తు పెట్టుకున్నది కాంగ్రెస్. ఎస్పీ మోచేతి నీళ్లతో ఇండీ 43 స్థానాలు గెలిచింది. ఇప్పుడు వీరిలో ఆరుగురు ఎంపీల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా ఉంది. వీళ్లంతా పెద్ద పెద్ద నేరాలతో విచారణను ఎదుర్కొంటున్నవారే. చట్టం ప్రకారం రెండు సంవత్సరాల శిక్ష పడితే చట్టసభలలో ప్రవేశానికి అర్హత కోల్పోతారు. ఆ ఆరుగురు ఎంపీల మీద విచారణ కూడా జరిగింది. తీర్పు మాత్రం వెలువడవలసి ఉంది. ఆ మేరకు రెండేళ్లకు మించి శిక్ష పడితే అంతే సంగతులు.

ఈ ఆరుగురిలో పేరుమోసిన నేరగాడు రాజకీయవేత్త అఫ్జల్ అన్సారీ. ఈ సంవత్సరం ఆరంభంలో

# రాయ్‌కు అరదండాలు సిద్ధం





మావోయిస్టులతో, కశ్మీర్ వేర్పాటువాది యాసిన్‌మాలిక్‌తో రాయ్

రాయ్ వేరేకోణంలో చిత్రించినందుకు ఆనాడు ఆగ్రహించిన సీపీఎం విమర్శలకు పాల్పడిన విషయాన్ని కూడా మరచిపోయిందని చెప్పాలి. మరిచిపోయిందో లేదా అరుంధతి ప్రాసిక్యూషన్‌ను ఇప్పుడు బీజేపీకి వ్యతిరేకంగా మలుచుకునే కక్కుర్తి యోచనో! అసమ్మతి గళాన్ని అణచివేయడానికి ఫాసిజం ప్రయత్నిస్తున్నదని కాంగ్రెస్ నాయకుడు హరిప్రసాద్ బీకే వ్యాఖ్యానించాడు. మేధావులను, కళాకారులను, రచయితలను, కవులను, సామాజిక కార్యకర్తలను అణచివేయడానికి ఫాసిజం ప్రయత్నిస్తున్నదని అతడు ముక్తాయించాడు. ఎలాంటి ఫాసిజానికి వ్యతిరేకంగా భారతీయులు ఓట్లు వేశారో, సరిగ్గా అదే ఫాసిజాన్ని ప్రవేశపెట్టడానికి బీజేజీ ప్రయత్నిస్తున్నదని టీఎంసీ ఎంపీగా ఎన్నికైనా మొహువా మొయిత్రా వ్యాఖ్యానించారు. దీనికి బీజేపీ సరిగ్గానే స్పందించింది. మొన్న ఎస్‌డీపీఐని అడ్డంగా సమర్థించిన రాజకీయ పార్టీలే ఇప్పుడు కశ్మీరీ వేర్పాటువాదులకూ మద్దతు ఇస్తున్నాయని పార్టీ అధికార ప్రతినిధి షెహజాదా పూనావాలా వ్యాఖ్యానించారు. అయితే రాయ్ గతంలో చేసిన వ్యాఖ్యలకు కూడా ఈ పార్టీల సమర్ధన ఉంటుందా?

తనను కారాగారంలోకి నెట్టినా మావోయిస్టుల సాయుధ తిరుగుబాటుకు మద్దతుగానే ఉంటానని 2010 జూన్‌లోనే అరుంధతీ రాయ్ ప్రకటించారు. నక్సలైట్లు చేస్తున్న పోరాటం అంటే గాంధీ మార్గంలో గన్నులు పట్టుకుని చేస్తున్నదే తప్ప మరొకటేమీ కాదని రాయ్ తేల్చిపారేశారు. అయినా ఇది ప్రస్తుత సందర్భంలో విజయవంతం అవుతుందో లేదో కూడా చెప్పలేమని అంటూనే, ఇంకో తింగర మాట కూడా అన్నారు. ఆమె హింసకు మద్దతు ఇవ్వదట. 2010లోనే ఆమెను తమ వాదన వినిపించడానికి మావోయిస్టులు దంతేవాడ అటవీ ప్రాంతానికి పిలిచారు. తరువాత మావోయిస్టుల పంథాను, గణపతి వంటి నేతలను శ్లాఘిస్తూ రాయ్ రాసిన వ్యాసాలను సంకలనం చేసి 'వాకింగ్ విత్ ది కామ్రేడ్స్' అనే పుస్తకంగా వెలువరించారు. అయితే తరువాత ఆమె నక్సలైట్లను గన్నులు ధరించిన గాంధేయవాదులు అనలేదని వివరణ ఇచ్చారామె. అవే మాటలను ఒక పుస్తకం మీద బ్లర్బ్‌గా ప్రచురించినప్పటికీ తన ఉద్దేశం వేరుగా ఉందని చెప్పారు. నక్సలైట్లు జీవన శైలి విషయంలో గాంధీయన్లకు మించిన గాంధీయన్లని మాత్రమే అన్నానని చెప్పారామె. తరువాత ప్రభుత్వానికీ, మావోయిస్టులకూ మధ్య చర్చలకు మధ్యవర్తిత్వం వహించవలసిందని మావోయిస్టులూ కూడా కోరారు. అయితే రాయ్ అందుకు నిరాకరించారు. ఇదిలా ఉండగా కేంద్రపాలిత ప్రాంతమైన జమ్మూ-కశ్మీర్‌లోని పాఠశాలల్లో జాతీయగీతం జనగణమన ఆలపించడాన్ని తప్పనిసరి చేస్తూ పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి సర్క్యులర్ జారీ చేశారు. ప్రయివేటు పాఠశాలలకు కూడా ఇది వర్తిస్తుంది. పాఠశాలల్లో ఉదయం జరిగే అసెంబ్లీల్లో దీన్ని ఆలపించాలని నాలుగేళ్ల క్రితమే ఆదేశాలు ఇచ్చినా అవి సక్రమంగా అమలుకాకపోవడంతో మళ్లీ ఈ సర్క్యులర్ పంపించారు. ★


చనిపోయిన గూండా/ రాజకీయవేత్త ముఖ్తార్ అన్సారీ సోదరుడు ఇతడు. అన్సారీ చేసిన గూండాగిరీతో ఇప్పటికే అతడికి కోర్టు నాలుగేళ్ల శిక్ష విధించింది. అయితే ఆ తీర్పు మీద అలహాబాద్ హైకోర్టు స్టే విధించింది. దీనితో అతడు లోక్‌సభకు పోటీ చేసే అవకాశం వచ్చింది. అయితే అన్సారీ మెడకూ కత్తికీ దూరం చాలా తక్కువ. ఈ వేసవి సెలవుల తరువాత జూన్‌లో కోర్టులు మళ్లీ తెరుచుకున్న తరువాత నాలుగేళ్ల శిక్షను ఖరారు చేసినట్టయితే ఎంపీ పదవి ఊడిపోతుంది.

అజాంగఢ్ ఎంపీ ధర్మేంద్ర యాదవ్ మీద నాలుగు కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఆ కేసులతో కోర్టు రెండేళ్లకు మించి శిక్ష విధిస్తే ఇతడి ఎంపీ పదవి కూడా పోతుంది. ఎన్‌ఆర్‌హెచ్ఎం స్కామ్‌కు సంబంధించి జౌన్‌పూర్ ఎంపీ బాబుసింగ్ కుష్వాహ మీద పాతిక కేసులు ఉన్నాయి. అవన్నీ కొత్తవేమీ కాదు. బీఎస్‌పీ నేత మాయావతి హయాంలో పెట్టినవి.



మేనకాగాంధీని సుల్తాన్‌పూర్‌లో ఓడించిన రాంభూల్ నిషాద్ పరిస్థితి కూడా ఇదే. ఇతడు ఎనిమిది కేసులను ఎదుర్కొంటున్నాడు. అందులో ఒకటి గ్యాంగ్‌స్టర్ చర్యలతో నమోదైనదే. చందౌలీ ఎంపీ వీరేంద్ర సింగ్, షహరాన్‌పూర్ ఎంపీ ఇమ్రాన్ మసూద్‌లు కూడా ఇలా తీవ్రమైన కేసులను ఎదుర్కొంటున్నవారే. ఈ ఆరుగురు మీద మనీలాండరింగ్, బెదిరించడం, గ్యాంగ్‌స్టర్ పనులు వంటి నేరాలతో కేసులు నమోదైనాయి. ఈ కేసులతో విచారణతో రెండేళ్లకు మించి జైలు శిక్ష పడుతుంది. ఇలా నేరాలతో రెండేళ్లు దాటి శిక్ష పడి పార్లమెంట్ సభ్యత్వం కోల్పోయిన వాళ్లు పలువురు ఉన్నారు. మహమ్మద్ అజాం ఖాన్, ఖాబూ తివారీ, విక్రమ్ సయానీ, అశోక్ చెందేల్ ఇందుకు ఉదాహరణ. వీళ్లంతా అటు గూండాగిరీ, ఇటు రాజకీయం నెరపినవారే. ★

# ఇంగ్లండ్ హిందువుల మేనిఫెస్టో విడుదల




జూలై 4న బ్రిటిష్ పార్లమెంట్‌కు ఎన్నికలు జరుగుతున్నాయి. రాబోయే ప్రభుత్వం తమకు ఎలాంటి ప్రయోజనాలు చేకూర్చాలో చెబుతూ అక్కడి హిందువులు 32 పేజీలతో ఒక మేనిఫెస్టోను జూన్ 12న విడుదల చేశారు. ఆ దేశ చరిత్రలో ఇలా హిందువులు మేనిఫెస్టో విడుదల చేయడం ఇదే మొదటిసారి. హిందువుల ఓట్లు కోరుకుంటున్న పార్టీలు ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత తమ ప్రయోజనాల కోసం ఏమి చేయవలసి ఉంటుందో వారు అందులో వివరించారు. తమ డిమాండ్లను ఆమోదిస్తున్నట్టు అభ్యర్థులంతా సామాజిక మాధ్యమాల ద్వారా వెల్లడించాలని కూడా వారు కోరారు. ఈ మేనిఫెస్టోకు తక్షణమే స్పందన వచ్చింది. కన్సర్వేటివ్ పార్టీ అభ్యర్థులు బాబ్ బ్లాక్‌మన్, రాబర్ట్ బక్‌లాండ్, రాహేశ్ సింగ్, థెరిసా విల్లేర్స్ ఆ మేనిఫెస్టోను స్వాగతించారు. హిందువుల సంక్షేమం కోసం, ఐక్యత కోసం పనిచేస్తున్న 13 సంస్థలు ఈ మేనిఫెస్టోను రూపొందించాయి. అందులో యూకే హిందూ కౌన్సిల్, బ్రిటన్ హిందూ ఫోరమ్, యూకే హిందూమందిర్ నెట్వర్క్, హిందూ దేవాలయాల జాతీయ సమితి, యూకే ఇస్కాన్ ఉన్నాయి. ఇంగ్లండ్‌లో దాదాపు పది లక్షల మంది హిందువులు ఉన్నారు. ప్రస్తుతం ఇంగ్లండ్‌లో పెచ్చరిల్లుతున్న హిందూ వ్యతిరేకతను మేనిఫెస్టో నిరసించింది. దీనిని మత విద్వేష నేరంగా పరిగణించాలని కూడా కోరింది. భారత సార్వభౌమాధికారానికి సవాలు విసురుతున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని కూడా మేనిఫెస్టో కోరింది. ఇటీవలి అక్కడి దేవాలయాల మీద జరుగుతున్న దాడులను ఆపడానికి ప్రత్యేక భద్రత కల్పించాలని డిమాండ్ చేసింది. పాఠశాలల్లో హిందూత్వ బోధనకు అనుమతించాలని, హిందువులు స్థాపించుకున్న పాఠశాలలకు ప్రభుత్వ నిధులు పెంచాలని కూడా కోరింది. హిందూ పూజారుల రాకకు ఉద్దేశించిన వీసాల సంఖ్యను పెంచాలని, ఇంగ్లండ్ రాగోరుతున్న హిందువుల తల్లిదండ్రుల వీసాలను కూడా పెంచాలని మేనిఫెస్టో అభ్యర్థించింది. ఇంగ్లండ్ కోసం పోరాడిన సైనికుల కోసం స్మారకస్తూపం నిర్మించాలని, మరణించిన మూడు రోజులలోనే అంత్యక్రియలకు అవకాశం కల్పిస్తూ హిందువుల స్మశానవాటికల సంఖ్యను పెంచాలని కూడా కోరింది. హిందువుల ధార్మిక జీవితాన్ని అర్థం చేసుకోవడానికి అభ్యర్థులు ప్రయత్నించాలని కూడా మేనిఫెస్టో పిలుపునిచ్చింది. ★

# కర్ణాటక కోర్టు ప్రాంగణంలో 'పాకిస్తాన్ జిందాబాద్' నినాదం



కర్ణాటకలో పాకిస్తాన్ ప్రేమికులు రోజు రోజుకీ పెరుగుతున్నారు. ఆ మధ్య సాక్షాత్తు శాసనసభలోనే పాకిస్తాన్ జిందాబాద్ నినాదం వినిపించారు. జూన్ 11న బెలగావి వద్ద ఒక కోర్టులోనే ఒక గ్యాంగ్‌స్టర్ పాకిస్తాన్ జిందాబాద్ అంటూ అరిచి, చుట్టూ ఉన్నవారి చేత దెబ్బలు తిన్నాడు. గ్యాంగ్‌స్టర్ జయేశ్ పూజారి మీద ఉన్న పెండింగ్ కేసుల విచారణకు కోర్టుకు తీసుకువచ్చారు. ప్రాంగణంలోకి ప్రవేశించగానే పాకిస్తాన్ జిందాబాద్ అంటూ అరిచాడు. దీనితో అక్కడే ఉన్న జనానికి చిర్రెత్తుకు వచ్చి పోలీసులు ఉన్నా పూజారిని గెంటి పారేశారు. అయితే తన మీద జరిగిన ఈ దాడి రాజకీయ కక్షతో చేసినదని అతడు చెప్పుకున్నాడు. పూజారి ప్రస్తుతం బెలగావి వద్ద హిండాల్గా కేంద్ర కారాగారంలో ఉన్నాడు. 2018 నాటి ఒక కేసు విచారణ కోసం కోర్టుకు తెచ్చారు. అప్పుడే అతడు ఈ ఘనకార్యం చేశాడు. ఆనాటి పోలీసు డైరెక్టర్ జనరల్ అలోక్ కుమార్‌ను బెదిరించాడని పూజారి మీద అభియోగం. అప్పుడే పాకిస్తాన్‌కు జేకొట్టడం మొదలుపెట్టాడు. దీనితో చిర్రెత్తిన జనం, కొందరు న్యాయవాదులు ఇతడిని గట్టిగా లాగేశారు. పూజారి అంటే తక్కువ వాడేమీ కాదు. రూ. 100 కోట్లు ఇవ్వాలంటూ గత ఏడాది ఇతడు కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కూడా బెదిరించాడు. దక్షిణ కన్నడ ప్రాంతానికి చెందిన పూజారి రెండు హత్య కేసులలో శిక్ష అనుభవిస్తున్నాడు. కోర్టు ప్రాంగణంలోకి రాగానే పాకిస్తాన్ అనుకూల నినాదాలు ఎందుకు చేశాడో తెలియడం లేదని, కారణాలు అన్వేషిస్తున్నామని పోలీసులు చెప్పారు. అక్కడ ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం కదా, అదే పూజారి ధైర్యం అయి ఉండాలి. ★

ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ 2014లో బాధ్యతలను స్వీకరించిన అనంతరం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటపై నుంచి చేసిన తొలి ఉపన్యాసంలో 'స్వచ్ఛ భారత్' గురించి మాట్లాడినప్పుడు అనేకమంది నవ్వుకున్నారే తప్ప దేశాభివృద్ధికి అది తొలి అడుగు అని భావించలేదు, ఊహించలేదు. అభివృద్ధి చెందుతున్న, కనీస మౌలిక సదుపాయాలు లేని దేశంగా భారత్‌కు ప్రపంచంలో ఉన్న ఇమేజ్‌ను చెరిపివేసి, అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలిపేందుకు ఇదే మొదటి చర్య అవుతుందనుకోలేదు. స్వచ్ఛ భారత్ నుంచి గ్రామాలలో బహిరంగ మలవిసర్జన వరకు అసలు రాజకీయ, ఆర్థిక అంశాలనే భావన కూడా మన రాజకీయ పార్టీలకు అప్పటివరకూ లేదు. దేశాన్ని అభివృద్ధి పట్టాలను ఎక్కించి, దానిని వికసిత భారతమనే గమ్యానికి చేర్చేందుకు ఇది తొలి యత్నం. గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అంతరాన్ని తగ్గించేందుకు, మొత్తంగా దేశంలోని ప్రతి పౌరుడు కడుపు నింపుకుని, ఆత్మగౌరవంతో జీవించేందుకు జరుగుతున్న ప్రయత్నాలను మనందరం తెలుసుకోవలసిందే.



# వికసిత భారత్ దిశగా మరింత వడివడిగా..

భౌతిక సంపద, సాంస్కృతిక, ఆధ్యాత్మికతల పరంగా అంబరాన్ని చుంబించిన భారత దేశాన్ని తిరిగి సుప్రతిష్టం చేసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో రూపొందించిన పత్రమే 'వికసిత భారత్' 2047. భారతదేశం రాజకీయ స్వాతంత్ర్యాన్ని సాధించిన ఒక శతాబ్దంలోనే దానిని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలని సంకల్పించిన ప్రధాని మోదీ ఉద్దేశానికి ఇది బ్లూప్రింట్. సంపన్న దేశం లేదా దేశ సౌభాగ్యం అన్నది కేవలం నినాదం కాదు. సామాజిక పరివర్తనలు, సాంకేతిక ఆవిష్కరణలు, ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిలపాలనే కృషికి చుక్కాని ఈ వికసిత భారత్ సంకల్పం.

ఆర్థిక వృద్ధి నుంచి సమ్మిళిత అభివృద్ధి వరకూ, సాంస్కృతిక ఆవిష్కరణలను స్వీకరించే వరకూ అనేక అంశాలు ఇందులో పొందుపరిచారు. ప్రతి పౌరుడు ఆర్థిక వ్యవస్థలో భాగస్వామి అయ్యేలా వారిని బలోపేతం చేయడం వికసిత భారత కీలక లక్ష్యం. బలమైన, సమ్మిళిత, పూర్తి స్థాయిలో ఉపాధి, వ్యవస్థాపక అవకాశాలు కలిగిన ఆర్థిక వ్యవస్థను రూపొందించడమే లక్ష్యంగా ఈ ప్రభుత్వం పెట్టుకుంది. పెట్టుబడులను ప్రోత్సహించడం, ఆర్థిక వృద్ధిని ముందుకు తీసుకువెళ్లడం, వివిధ పరిశ్రమలలో ఆవిష్కరణలను పెంపొందించడం వంటివన్నీ ఇందులో భాగమే. వాణిజ్య వ్యాపారాల విస్తరణకు తగిన పర్యావరణాన్ని సృష్టించడం, తద్వారా ఉపాధిని పెంచడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందనేందుకు 'మేడ్ ఇన్ ఇండియా', 'డిజిటల్ ఇండియా', 'స్టార్టప్ ఇండియా'లే మంచి ఉదాహరణలు. డిజిటీకరణ, దేశీయ ఉత్పత్తి, వృద్ధి చెందుతున్న స్టార్టప్ సమాజ సాయంతో లక్షల కోట్లమంది ప్రజలను దారిద్ర్యం నుంచి బయటపడేసి, దేశ సంపూర్ణ ఆర్థిక సామర్థ్యాన్ని గ్రహించాలని మోదీ ఆశిస్తున్నారు.

ప్రతి పౌరుని జీవన ప్రమాణాలను మెరుగుపరిచి, నిలకడైన వృద్ధిని ప్రోత్సహించేందుకు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను కల్పించడం అన్నది వికసిత భారత్ దార్శనికతలో మరొక కీలక అంశం. దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాలలో ఉన్న అంతరాలను పూరించి, ప్రభుత్వం ప్రపంచ స్థాయి రహదారులు, రైళ్లు, రేవులను నిర్మించడం నుంచి డిజిటల్ అనుసంధానతను పెంచడం, పట్టణ మౌలిక సదుపాయాలను నవీకరించడం వరకూ పలు పనులను చేపట్టింది. ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండే గృహాలను అందించడం, అనుసంధానతను పెంచడం ద్వారా జీవించదగిన, నిలకడైన నగరాలను నిర్మించేందుకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన, భారతమాల, సాగరమాల, స్మార్ట్ సిటీస్ మిషన్ వంటి ప్రాజెక్టులకు కట్టుబడి ఉంది. వందే భారత్ రైళ్లు, ఉడాన్ చొరవ వంటివన్నీ కూడా సాధారణ పౌరుడికి ఆటంకాలు లేని ప్రయాణ అనుభవాన్ని కల్పిస్తున్నాయి. దీనితో పాటుగా నగరాలలో, మెట్రో రైళ్ల విస్తరణ కూడా ప్రజలకు ఎంతో సౌకర్యాన్ని అందిస్తోందన్న విషయం ప్రత్యేకంగా చెప్పవలసిన పని లేదు. ఉత్పాదకను పెంచి, ఆర్థిక సామర్థ్య శక్తిని వెలికితీసి, మౌలిక సదుపాయాలలో పెట్టుబడి ద్వారా పౌరుల సాధారణ జీవన ప్రమాణాలను పెంచేందుకు జరుగుతున్న కృషి బృహత్తరమైంది.


సమ్మిళిత అభివృద్ధి, సామాజిక సంక్షేమం నుంచి ఆర్థిక వృద్ధి ఫలాలు అందరికీ మేలు చేకూర్చాలన్నది వికసిత్ భారత్ ప్రాధాన్యతలలో ప్రధానమైంది. బడుగు బలహీన వర్గాలకు, అణచివేతకు గురవుతున్న



మరుగుదొడ్లు

వర్గాలకు తోడ్పాటునందించేందుకు, సామాజిక భద్రతను, ఆరోగ్య సంరక్షణను, విద్యను విస్తరింప చేసేందుకు అనేక మైలు రాయి చొరవలను ప్రభుత్వం చేపట్టింది. 'ఆయుష్మాన్ భారత్, స్వచ్ఛభారత్ అభియాన్, బేటీ బచావో, బేటీపఢావో, ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన' వంటి పథకాలన్నీ ఆరోగ్యం సంరక్షణ, సమ్మిళిత ఆర్థిక విధానాలు, జెండర్ సమానత్వం, స్వచ్ఛత వంటి అంశాలకు ప్రభుత్వం ఎంతగా కట్టుబడి ఉందో సూచిస్తాయి. సామాజిక సంక్షేమానికి ప్రాధాన్యతను ఇవ్వడం ద్వారా పౌరులంతా భౌతిక వృద్ధిని సాధించేలా, మరింత సమ్మిళిత, సమ సమాజాన్ని సృష్టించేందుకు ప్రధాని మోదీ తన యత్నంలో సఫల మయ్యారనే చెప్పాలి. 'జన ఔషధీ కేంద్రాల' ఏర్పాటు వంటి చొరవల ద్వారా ఔషధాలపై 80 శాతం రాయితీ ఇచ్చి పేద, మధ్య తరగతి కుటుంబాలకు రూ. 30వేల కోట్ల రూపాయలను ఆదా చేశారంటే, ఆశ్చర్యంగా అనిపిస్తోంది కదూ? కానీ అది నిజం.

ఇక పర్యావరణ పరిరక్షణ విషయానికి వస్తే, మరింత స్వచ్ఛమైన, హరిత భారత్‌ను సృష్టించాలన్నది వికసిత భారత్ లక్ష్యం. ఇందుకోసమై ప్రభుత్వం పునరుజ్జీవ ఇంధన వినియోగం, జల సంరక్షణ, పరిశుభ్రతను ప్రోత్సహించడం కోసం స్వచ్ఛ భారత్ అభియాన్, జల జీవన్ మిషన్, జాతీయ సౌర మిషన్



'స్వచ్ఛ భారత్'

వంటి చొరవలను అమలు చేస్తోంది. ప్రపంచ స్థాయిలో నిలకడైన అభివృద్ధి సూత్రాలను, అంతర్జాతీయ సౌర కూటమిని ప్రధాని మోదీ సమర్ధించారు. పర్యావరణ సమస్యలను తగ్గించి, భవిష్యత్ తరాలకు నిలకడైన భవిష్యత్తును అందించడాన్ని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అందుకే, అది పరిరక్షణ చొరవలను, వాతావరణ మార్పులను తట్టుకోగల మౌలిక సదుపాయాలు, పునరుజ్జీవ ఇంధనానికి ప్రోత్సాహాన్ని అందిస్తోంది. గుర్తింపు పొందిన అంతర్జాతీయ పర్యావరణ ప్రమాణాలను సమర్ధించేందుకు కట్టుబడి ఉండడమే కాక, 2030 నాటికి తమ వ్యవస్థాపిత విద్యుత్ ఇంధన సామర్థ్యాన్ని శిలాజేతర ఇంధనాల నుంచి ఉత్పత్తి చేసేందుకు భారత్ కట్టుబడి ఉంది.

పాలనలో పారదర్శకతను, సామర్థ్యాన్ని పెంచేందుకు సాంకేతికతను ఉపయోగించుకోవడం అన్నది వికసిత భారత్ కీలక లక్ష్యాలలో ఒకటిగా ఉంది. 'ఆధార్, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డిబిటి)' వంటి వేదికల ద్వారా సబ్సిడీల, సంక్షేమ ప్రయోజనాల పంపిణీని క్రమబద్ధం చేసి, లీకేజీలను తగ్గించి, లక్షిత లబ్ధిదారులకు నేరుగా అవి చేరేలా ఏర్పాట్లు చేసింది. దాదాపు 10 కోట్ల నకిలీ ఎంట్రీలను తొలగించి, ఆర్థిక లీకేజీలను విజయ వంతంగా నిర్మూలించేందుకు డిబిటి తోడ్పడింది. అలాగే, డిబిటి అన్నది దాదాపు మూడు లక్షల కోట్ల రూపాయలు దేశంలోని దళారుల చేతుల్లో పడకుండా కాపాడింది.

అదనంగా, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలు డిజిటల్ ఆరోగ్య మౌలిక సదుపాయాలను సృష్టించేందుకు సాంకేతికతను ఉపయోగించు కున్నాయి. తద్వారా పౌరులు తేలికగా, ఎటువంటి ఆటంకాలూ లేకుండా ఆరోగ్య సంరక్షణ సేవలను వినియోగించుకునేందుకు తోడ్పడింది. మొత్తం మీద, సంక్షేమ ప్రయోజనాల కోసం సాంకేతికతను ఉపయోగించుకోవాలన్న ప్రభుత్వ ఉద్ఘాటన అన్నది సమ్మిళిత వృద్ధి, పౌరులందరినీ సాధికారం చేయడం కోసం అది ఎంతగా కట్టుబడి ఉన్నదో పట్టి చూపుతుంది.

ప్రధాని మోదీ వికసిత భారత దార్శనికతో స్ఫూర్తి చెందిన భారత్ నేడు ప్రతి రంగంలోనూ గణనీయ మైన పురోగతిని సాధిస్తోంది. అది చంద్రుడి దక్షిణ ధ్రువంపై అడుగిడిన తొలి దేశంగా కావచ్చు లేదా ప్రపంచంలోనే అతిపెద్ద మూడవ ఆర్థిక వ్యవస్థ దిశగా వడివడిగా అడుగులు వేయడం కావచ్చు, భారత్ నిస్సందేహంగా అభివృద్ధి మార్గంలో పరుగులు తీస్తున్నది. 'ప్రషాద్', 'స్వదేశ్ దర్శన్' వంటి పథకాల ద్వారా భారతీయ సంస్కృతి ప్రపంచ వేదికపై విస్తృతమైన ప్రచారాన్ని పొందడమే కాదు దేశీయంగా సాంస్కృతిక పునరుజ్జీవనానికి దోహదం చేశాయన్నది మన కళ్ల ఎదుట కనిపిస్తున్న విషయం.

భారతదేశ సంపూర్ణ సామర్థ్యాన్ని వెలికతీయడం ద్వారా ముందెన్నడూ లేనంత అభివృద్ధి, సంపన్నత దిశగా మళ్లించేందుకు ఉద్దేశించిన ప్రతిష్ఠాత్మక, సంచలనాత్మక ప్రణాళికే వికసిత భారత్ దార్శనికత. జన్ భాగీదారీ (ప్రజల భాగస్వామ్యం)నే ఆధారంగా మరింత బలమైన, సమ్మిళిత సమాజ ఏర్పాటే దేశ విజయానికి ఆధారం కావాలన్నది దీని లక్ష్యం. ఇందుకు అదనంగా, ప్రభుత్వం మౌలికసదుపాయాల అభివృద్ధి, సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, నిలకడైన పర్యావరణంపై ప్రభుత్వం దృష్టి పెడుతోంది.

**ఇప్పుడు వికసిత భారత్ దిశగా చేపట్టిన పథకాల అభివృద్ధి చూద్దాం**

**స్వచ్ఛభారత్ మిషన్**

ప్రధాని నరేంద్ర మోదీ 'స్వచ్ఛ భారత్ మిషన్'ను ప్రకటించినప్పుడు దాని ప్రాముఖ్యతను అర్థం చేసుకున్నవారు అతి తక్కువమంది అన్నది నిర్వివాదం. స్త్రీల భద్రత నుంచి ఆరోగ్యం వరకూ ఇందులో ఇమిడి ఉన్నాయి కనుకనే ప్రధాని ఈ పథకాన్ని యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించి అమలు చేశారు.

ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలపై దృష్టి పెట్టి ఈ పథకాన్ని అమలు చేయడం ప్రారంభించారు. పారిశుద్ధ్యంతో పాటుగా, మరుగుదొడ్లు లేని కారణంగా గ్రామాలలో స్త్రీలు బహిరంగ మలవిసర్జన చేయాల్సిన అవసరం లేకుండా వారికి ఇజ్జత్ ఘర్‌ల పేరుతో మరుగుదొడ్లను నిర్మించడం ప్రారంభించారు. ఈ పథకం ప్రకటన అనంతరం భారత్‌లో పారిశుద్ధ్య కవరేజీ అనేది 2014లో 39 శాతంగా ఉండగా, 2019లో నూటికి నూరు శాతాన్ని సాధించింది. ఈ పథకం కింద 11 కోట్ల మరుగుదొడ్లను నిర్మించడం దేశంలో 80 శాతం గ్రామాలు బహిరంగ మలవిసర్జన రహితం (ఓపెన్ డిఫెకేషన్ ఫ్రీ– ఓడీఎఫ్)

కాగా, ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలోని 4.89 లక్షల గ్రామాలు ఓడీఎఫ్ ప్లస్ హోదాను దక్కించుకున్నాయి. వీటికి అదనంగా నాలుగు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఓడీఎఫ్ ప్లస్ మోడల్ హోదాను సాధించి, పారిశుద్ధ్య పద్ధతుల్లో అద్భుతాలను ప్రదర్శిం చాయి. దీనిని బట్టి ప్రజలు ఎంత ఉత్సాహంగా పాల్గొన్నారో, పథకం ఎంత పద్ధతిగా అమలు అయిందో అర్థం చేసుకోవచ్చు.

పాఠశాలల్లో మరిన్ని మరుగుదొడ్లను నిర్మించిన కారణంగా ఆడపిల్లల డ్రాపౌట్ రేట్లు తగ్గిపోయాయి. ఆడపిల్లలకు ఇది చాలా సున్నితమైన అంశంగా ఉండేది కనుకనే వారు మధ్యలోనే చదువు మానుకో వలసి వచ్చేది. అలాగే, పని ప్రదేశాలలో కూడా వీటి నిర్మాణం పని చేసే మహిళలకు మేలు చేసింది.

ఈ మరుగుదొడ్ల నిర్మాణాలతో పలు వృత్తి పనులవారికి–మేస్త్రీలు, కూలీలు, పారిశుద్ధ్య పనివారు వంటివారికి ఉపాధి అవకాశాలు ఏర్పడ్డాయి. వీటి ప్రణాళిక, అమలుతో పాటుగా, పారిశుద్ధ్య కార్యక్ర మాల పర్యవేక్షణలో మహిళలు ఎక్కువగా పాలుపంచు కున్నందున వారికే ఎక్కువ ఉపాధి అవకాశాలు లభించాయి. ఇవన్నీ కలిసి దేశంలో మహిళల నేతృత్వంలో అభివృద్ధిని ప్రభావితం చేశాయి.

ఇక పట్టణ ప్రాంతాల విషయానికి వస్తే 2022 అక్టోబర్ నాటికి దాదాపు 70 లక్షల ఆవాసాల, కమ్యూనిటీ, ప్రజా మరుగుదొడ్ల నిర్మాణం అయ్యాయి. పట్టణ/ నగర భారతం బహిరంగ మలవిసర్జన రహిత హోదాను సాధించింది. మొత్తం 4,715 పట్టణ స్థానిక సంస్థలూ పూర్తిగా ఓడీఎఫ్ అని ప్రకటించాయి. దేశంలో మార్పుకు ఈ పథకం నాంది పలికిందనడం అసమంజసం కాదు.

ఈ పథకం మహిళలకు నెలసరి పారిశుద్ధ్యాన్ని పాటించడం గురించి అవగాహనను పెంచడంలో విజయవంతం అయింది. ముఖ్యంగా, పారిశుద్ధ్య సౌకర్యాలు పెరగడం అన్నది మహిళల్లో నెలసరికి సంబంధించి ఆరోగ్యవంతమైన అలవాట్లు చేసుకోవడానికి తోడ్పడింది. జాతీయ ఆరోగ్య, కుటుంబ సర్వే –5 ప్రకారం దాదాపు 78శాతం మహిళలు, ఆడపిల్లలు ఆరోగ్యవంతమైన నెలసరి


పీఎం అవాస్ యోజన



పద్ధతులను ఉపయోగిస్తున్నారు.

**ప్రపంచ పటంలో భారత ఆర్థిక వ్యవస్థ**

**ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన**

న్యూఢిల్లీలో 2014 ఆగస్టు 28న 1.5 కోట్ల ఖాతాలతో ఆరంభమైన ఈ యోజన కారణంగానే నేడు మనం వాడుతున్న యుపిఐ సాధ్యమైంది. అత్యంత నిరుపేదలను బ్యాంకు ఖాతా సౌకర్యంతో అనుసంధించాలని ప్రభుత్వం సంకల్పించింది. ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను నేరుగా ఈ అకౌంట్ల లోకి పంపడం ద్వారా ఎంతో అవినీతిని ప్రభుత్వం అరికట్టగలిగింది. ఈ ఖాతా తెరిచిన వారికి డెబిట్ కార్డు కూడా ఇవ్వడమే కాదు, దీనితో ప్రతి పేద కుటుంబానికీ లక్ష రూపాయల మేరకు బీమా రక్షణ కల్పించారు.

పథకాన్ని అవహేళన చేసినవారికి నేడు ఆ గణాంకాలను చూస్తే కళ్లు తిరుగుతాయి. ప్రభుత్వ గణాంకాల ప్రకారం 2023 నవంబర్ వరకూ తెరిచిన ఖాతాల సంఖ్య 51.04 కోట్లు కాగా, 28.29 కోట్లు మహిళ కోసం చేసినవి. గ్రామీణ, పాక్షిక పట్టణ ప్రాంతాల్లో తెరిచిన ఖాతాలు 34.04 కోట్లు కాగా, 34.63 కోట్ల ఖాతాదారులకు 'రూపే' డెబిట్ కార్డులను జారీ చేశారు. దేశంలో 2015 ఆగస్టు నాటికి 17.9 కోట్లుగా ఉన్న జన్‌ధన్ ఖాతాల సంఖ్య 2023 నాటికి మూడు రెట్లు పెరిగి 51 కోట్లకు చేరుకుంది.

ఈ ఖాతాల కారణంగా, ఆ పేద కుటుంబాలకు ఉజ్జ్వల గ్యాస్ కనెక్షన్, డైరెక్ట్ బెనిఫిటి ట్రాన్సఫర్ సదుపాయం, పిఎం కిసాన్ సమ్మాన్ యోజన వంటి వాటికి ఇచ్చే నిధులు నేరుగా వారి ఖాతాల్లోకి చేరుతున్నాయి. ముఖ్యంగా కొవిడ్ సమయంలో ఈ ఖాతాదారులకు ప్రత్యక్ష ప్రయోజనాలు చేరాయి. ఈ ఖాతాల కారణంగా 2023 అక్టోబర్ నాటికి 100 శాతం గ్రామాలు బ్యాంకింగ్ సౌకర్యంతో అనుసంధానమయ్యాయి. అక్షరాస్యతతో సంబంధం లేకుండా నేడు చిన్నస్థాయి వ్యాపారులు, హాకర్లు కూడా యుపిఐ వాడుతున్నారంటే అందుకు ఆధారం ఈ ఖాతాలేనన్నది నిర్వివాదం.

प्रधानमंत्री जन-धन योजना

मेरा खाता भाग्य विधाता

**గ్రామీణ విద్యుదీకరణ**

వికసిత భారత్ దిశగా మరొక పెద్ద అడుగు ప్రతి గ్రామాన్నీ విద్యుద్దీకరించడం . భారత ప్రభుత్వం వివిధ పథకాలు చేపట్టినప్పటికీ, ఏప్రిల్ 1, 2015 నాటికి 18,542 గ్రామాలను విద్యుదీకరించలేదు. 69వ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా 15 ఆగస్టు, 2015లో ప్రధానమంత్రి మిగిలిన గ్రామాలన్నింటినీ 1000 రోజుల్లో రాష్ట్రాలు, స్థానిక సంస్థల తోడ్పాటుతో విద్యుదీకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ దిశలో ఏప్రిల్ 28, 2018లో దేశంలోని మొత్తం గ్రామాలను విద్యుదీకరించి మైలురాయి విజయాన్ని సాధించారు. మణిపూర్ రాష్ట్రంలోని లీసంగ్ అన్నది విద్యుదీకరించిన ఆఖరి గ్రామం కావడం విశేషం. ఈ విషయాన్ని 2018లో అంతర్జాతీయ ఇంధన ఏజెన్సీ (ఐఇఏ) గుర్తించడమే కాదు, 2018 ప్రపంచ విజయ గాథలలో ఒకటిగా దీనిని ప్రశంసించింది. దాదాపు రూ. 1.85 లక్షల కోట్ల పెట్టుబడితో భారత ప్రభుత్వం 100 శాతం గ్రామీణ విద్యుదీకరణను సాధించింది.

ఈ పథకంలో భాగంగా, ప్రభుత్వం 18374 గ్రామాలకు, 2.86 కోట్ల ఆవాసాలకు విద్యుత్ కనెక్షన్లను అందించడం ద్వారా ఈ లక్ష్యాన్ని సాధించింది. వీటితో పాటుగా, ఉన్నవాటికి తోడు 2927 కొత్త సబ్ స్టేషన్లను జోడించి, ఉనికిలో ఉన్న 3965 సబ్‌స్టేషన్లను ఆధునీకరించి, 6,92,200 పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్లను స్థాపించడమే కాక 1,13,938 సర్క్యూట్ కిలోమీటర్(సికెఎం)ల ఫీడర్లను వేరు చేసి, 8.5 లక్షల సర్క్యూట్ కిలోమీటర్ల మేర హైటెన్షన్, లోటెన్షన్ లైన్లను జోడించింది/మార్చింది.

ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన మరుక్షణం నుంచే నరేంద్ర మోదీ సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. దేశంలో అత్యంత నిరుపేదలను కూడా దృష్టిలో పెట్టుకుని, అవి వారికి ఏదో ఒకరకంగా లబ్ధి చూకూర్చేలా పథకాలు రూపొందించి అమలు చేశారు. అంతర్జాతీయ స్థాయిలో దేశ హోదానే మార్చివేసేలా ప్రధాని అమలు చేసిన పథకాలు అందుకోని వారు తక్కువ. దేశ పురోగతిలో ప్రజలు కూడా పాలుపంచుకునే విధంగా రూపొందించిన పథకాలు – **గ్రామీణ విద్యుదీకరణ, జీఎస్‌టి, స్టార్ట్ అప్ ఇండియా, ఆయుష్మాన్ భారత్** వివరాలు వచ్చేవారం మరిన్ని తెలుసుకుందాం. ★

కథ

# సంసా

**శాస్త్రిగారి కథనం:** "శాస్త్రిగారూ! హార్థిక శుభాకాంక్షలండీ! మీరు నిన్న సభలో భగవద్గీత వ్యాఖ్యానం, పామరులకు సైతం అరటిపండు వలచి నోట్లో పెట్టినట్టు ఎంత అద్భుతంగా చేశారండి! అంత పెద్ద జాయింట్ కలెక్టర్ మిమ్మల్ని మెచ్చుకొని, మీ ఆటోగ్రాఫ్ అడగడం మామూలు విషయం కాదు కదా!" గోపాల్, సుబ్రహ్మణ్యం చేతులు పట్టి ఊపేస్తూ ఉద్వేగంగా అంటుంటే నా మొహం నిజంగానే వెయ్యి ఓట్ల బల్బులా వెలిగిపోయింది.

"మిమ్మల్ని బ్రాంచ్ మేనేజర్ పిలుస్తున్నారండి!" ఎప్పుడూ నమస్తే కూడా పెట్టని గుమాస్తా వచ్చి, వినయంగా చేతులు జోడించి విషయం చెప్పడంతో ఆశ్చర్యపోయాను.

బ్రాంచ్ మేనేజర్ ఎందుకు పిలిచారు, మళ్లీ ఎందులో, ఏ తప్పు దొరికిందో, ఏ చీవాట్లు తినాల్సి వస్తుందో అని భయపడుతూ ఛాంబర్ లోకి అడుగు పెట్టాను. అయితే నేను ఊహించిన దానికి భిన్నంగా అక్కడ జరుగుతుందని ఆ క్షణంలో కనీసం కలలో కూడా ఊహించలేదు. అక్కడ చేరిన నన్ను కూర్చోబెట్టి, "హార్థిక శుభాకాంక్షలయ్యా! నిన్న మీరు చేసిన వ్యాఖ్యానం చాలా అద్భుతంగా ఉంది. ఇంతటి మేధావి, మా మిత్రుడు అయినందుకు గర్వపడు తున్నాను. సాయంత్రం మీకు ఆఫీసులో సన్మానం ఉంది. కాదనకూడదు" అన్నారు.

"అది మీకు ఎలా తెలిసింది సర్?" అన్నాను అయోమయంగా.

"భలేవాడివోయ్! వీడియో తీసి మన ఆఫీసు వాట్సప్ గ్రూపులో ఎవరో పెట్టారయ్యా. మీరు చూడలేదా ఏంటి? అందులో వ్యాఖ్యానం, జాయింట్ కలెక్టర్ గారు మెచ్చుకొని ఆటోగ్రాఫ్ అడిగి, శాలువా, మెమొంటోలతో చేసిన సత్కారం అన్నీ ఉన్నాయి"

"పొద్దటి నుండి ఫోన్లు రావడం వల్ల, నేను వాట్సాప్ చూడలేదండి" అంటూ ఆయన పొగడ్తలకు తబ్బిబ్బవుతూ బయటపడ్డాను.


సాయంత్రం ఆఫీస్ అయిపోగానే, బలవంతాన సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి, "సెలబ్రిటీల జాబితాలోకి చేరబోతున్నావు, అనేదానికి ఇదొక సంకేతమేమో, మీలాంటి వాడు మా ఆఫీసులో ఉన్నందుకు మేమెంతో గర్వ పడుతున్నాం. ఇది మన ఆఫీస్ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప జేస్తుంది కూడా" అంటూ నాకు పూలదండ వేసి, శాలువా కప్పి, అందరి కరతాళధ్వనుల మధ్య ఘనంగా సన్మానించడంతో నా ఛాతీ రెండంగుళాలు పెరిగింది.

అందరూ నాతో ఫోటోలు, సెల్ఫీలు దిగడానికి పోటీపడ్డారు. నాకు ఎంతో సంతోషం అనిపించింది. ఇన్ని రోజులు ఆఫీసులో ఒక అనామకుడిగా, మౌనమునిలా ఎవరేమన్నా పట్టించుకోకుండా ఒక జడ పదార్థంలా ఉన్న నన్ను అందరూ చులకనగానే చూసేవారు. కానీ సంగీత సాహిత్యాలలో ఉన్న నా విద్వత్తునంతా జోడించి, రేయనక పగలనకా చేసిన కృషి వల్ల ఈ భగవద్గీత విశ్లేషణ సులభంగా అందరికీ అర్థమయ్యే రీతిలో ఆకట్టుకునే విధంగా చెప్పగలుగు తున్నాను. అలా నిన్న జరిగిన కార్యక్రమం మొత్తానికి ఆఫీసులో పెద్ద సంచలనమే రేపింది.

అయినా నేను వారికి కాఫీ కూడా ఆఫర్ చేయలేకపోయాను. ఎందుకంటే నేను ఐదంకెల్లో సంపాదిస్తున్నా మా ఆవిడ పాకెట్ మనీ కింద ఇచ్చేది కేవలం రెండు రోజులకి ఒక వంద రూపాయలు మాత్రమే కాబట్టి! బయటకు ఎక్కడికి వెళ్లినా, నేను ఖర్చు ఎవరికోసం పెట్టలేను.

రోజు కన్నా రెండు గంటలు ఆలస్యంగా చాలా సంతోషంతో, ఇంట్లోకి అడుగు పెట్టాను.

"ఏంటి? కనీసం ఫోన్ చేసినా పలకరా? రావడానికి ఇంత ఆలస్యమెందుకయింది? కూరగాయలు, సామాన్లు నిండుకున్నాయి. నాకొంట్లో బాలేదని ఈ రోజు సాయంత్రం వచ్చాక తెస్తానని చెప్పారు కదా!" అంటూ గుమ్మంలోనే సంచీ డబ్బులు చేతిలో పెట్టింది శ్రీమతి. తొలిసారి నేను చూసిన విశాలాక్షికి ఈమెకు ఏమాత్రం పొంతన లేదని



పించింది. నా కళ్ల ముందు గతం సినిమా రీలులా తిరిగింది.

* * *

అవి నేను ఉద్యోగం సంపాదించిన తొలి రోజులు. గుడి బయట ఎడమ చేతిలో పుస్తకంతో, కుడిచేతిలో పైకి తొంగి చూస్తున్న పుస్తకాల బ్యాగ్‌తో నిలబడ్డ ఆమె రూపయి నా మనసును దోచుకుంది.

అట్టే ఆలస్యం కాకుండా మరో రెండు రోజుల్లో నాకు పెళ్లి చూపులు జరిగాయి. ఆ పెళ్లి చూపుల్లో నా ఎదురుగుండా ఉన్న ఆమెను చూడగానే నేను నిజంగా ఆశ్చర్యచకితుణ్ణి అయిపోయాను.

మొదటి చూపులోనే నాకు నచ్చేసిందని ఇంట్లో చెప్పాను. ఆమె చూపుల్లోనే నేను కూడా నచ్చానని అర్థమైంది. వెంటనే నిశ్చితార్థానికి ముహూర్తాలు పెట్టేసారు. నిశ్చితార్థం అయ్యాక మొదటిసారిగా ఎంతో కుతూహలంతో, వాళ్ల ఇంటికి వెళ్లాను. కొత్తగా అల్లుడు వచ్చాడని అందరూ ఆత్మీయంగా పలకరించారు.


# తంతో సరిగమలు

నామని సుజనాదేవి

నేను హాల్లోకి వెళ్లబోతుంటే అక్కడ ఆమె చేతిలో పుస్తకాల్ని చూసిన నాకు సంతోషంగా అనిపించింది. కానీ మరుక్షణం ఆమె అక్కడ త్రాసుతో కూర్చున్న అతని తక్కెడలో పుస్తకాలు పెట్టడం చూసి నా గుండె వేయి వక్కలయ్యింది. అతను అవన్నీ బయట ఉన్న తోపుడు బండిపై వేసుకొని, జేబులోనుండి చిల్లర డబ్బులు తీసి ఆమెకిచ్చి వెళ్లిపోయాడు. నాకేం అర్థం కాలేదు.

"అదేనండి. డిగ్రీ అయిపోయిందిగా! ఇక పుస్తకాలతో నాకేం పని? ఇప్పుడు సిలబస్ కూడా మారిపోయింది. అందుకే కూడా ఎవరూ కొనుక్కోవ డానికి రావడం లేదు. అందుకే కేజీల లెక్కన అమ్మేశాను" అంటూ లోపలికెళ్లింది. నాలో అగ్ని పర్వతం బద్దలైంది.

నాకింకా ఒక్క క్షణం కూడా అక్కడ నిలవా లనిపించలేదు. ఎక్కడెక్కడో తిరిగి ఇంటికొచ్చాక "అమ్మా! నాకీ సంబంధం వద్దమ్మా" అంటూ విషయం చెప్పాను.



"ఇంతేనా? పెళ్లయితే ఆమే మారుతుంది. నిశ్చితార్థం అయితే సగం పెళ్లి జరిగిపోయినట్లే. ఆడపిల్ల జీవితమంటే ఆటలనుకున్నావా!" అంటూ మెడలు వంచి పెళ్లి చేశారు. అలాని ఆమె అంటే నాకేమీ వ్యతిరేకత లేదు. కానీ పుస్తకాల పట్ల ఆమె అభిప్రాయమే, నా గుండెల్ని ముక్కలు చేసింది.

పుస్తకాలతో ముచ్చట పెడుతూ, చదువుతూ, రాసుకుంటూ అలా వదిలేసిన వాటిని కోపంతో నాపైకి విసిరేసేది. "అసలే ఇల్లు చిన్నగా అంటే, అందులో దిక్కుమాలిన సంత ఇదొకటి" అంటూ నేను ఎంతో జాగ్రత్తగా ఎన్నో సంవత్సరాల నుండి సేకరించి, అతి కష్టం మీద దాచుకున్న, అద్భుతమైన, అరుదైన అక్షర సరస్వతులైన గ్రంథాలన్నీటిని కోపంగా అట్టపెట్టెలో పెట్టి అటకెక్కించేసింది. దానికి చెదలు పట్టిన రోజు నేను ఎవరో చనిపోయినంతగా, ఎంతగా ఏడ్చానో నాకే తెలుసు.

నేను ఇంక ఆమెతో కాదనుకొని, నేనే, మొత్తం ఒక డాక్టరు శస్త్ర చికిత్స చేసేప్పుడు ఎంత శ్రద్ధగా, భక్తిగా చేస్తాడో అంతలా పుస్తకాలన్నింటినీ తుడిచి వాటన్నింటికీ అట్టాలు వేసి జాగ్రత్తగా దాచుకున్నాను. ఎప్పుడు ట్రాన్స్ఫర్ అయినా ఇల్లు మారాల్సి వచ్చినా ఇక నాకు అది గండం అన్నట్లే! అప్పుడు ప్రపంచంలోని తిట్లన్నీ నా మీదనే ప్రయోగించేది. వినివిని అలా ఊరకుండిపోవడం అలవాటై పోయింది. పిల్లలైనా కనీసం నా మాట విని, నా బాధను గమనిస్తారా? అంటే అదీ లేదు.

"ఎందుకు నాన్నా! అమ్మ ఒక్కతి ఇన్ని పనులు చేసుకుంటున్నా, నువ్వు గుర్తించవు. పైగా ఇంకా పుస్తకాలన్నీ ఇంటినిండా పేర్చి, తలనొప్పి చేస్తావు" అంటారు.

చిన్న ఇల్లు అయినా నాకంటూ వ్యక్తిగత స్థలం లేనందుకు బాధపడేవాడిని. ఈ బాధంతా తీరాలంటే నాకిష్టమైనట్లుగా ఒక స్థలం కొనుక్కుని, అందులో చాలా పెద్ద గదిని, నా పుస్తకాలకు కేటాయించుకుని అందులో, 'నా సంగీత క్యాసెట్లు, నా సౌండ్ సిస్టం, కేవలం నా పుస్తకాలు, నేనే ఉండాలి' అనుకునేవాడిని. ఆ కోరిక నాతో పాటే అలా అలా ఎదిగి శాఖోపశాఖలై విస్తరించింది.

దానితో ఎలాగైనా ఇద్దరం కలిసి అతికష్టంపై అందరికీ ఇష్టమైన స్థలాన్ని తీసుకుని ప్లాన్ గీయించాం. కానీ ఇక్కడ కూడా నాకు చుక్కెదురయ్యింది. అంత పెద్ద ఇంటిలో కేవలం నాకు, నా పుస్తకాలకు వాళ్లు ఇచ్చింది కేవలం ఆరడుగుల చిన్న గది మాత్రమే. నా జీతం, నా డబ్బులు, నా కష్టంతో కట్టుకునే ఇంట్లో కూడా నాకు స్వతంత్రం లేదని నా మనసు బాధగా మూలిగింది.

కొత్త ఇంటికి వచ్చాక నా సంగీత సాహిత్య ప్రపంచమంతా నా గదే అయిపోయింది. అక్కడ కూర్చుంటే ముళ్ళపూడి వెంకట రమణ వచ్చి పక్క కూర్చుని ముచ్చటిస్తున్నట్లు ఉంటుంది. ఆయన చమత్కారాలతో నవ్విస్తున్నట్లుం టుంది. ఆరుద్ర నా వీపు నిమిరినట్లుంటుంది. రాబిన్ సన్ వచ్చి నా తల మీద చేయివేసి అభయమిచ్చినట్లుగా, నా వీపు తట్టినట్లుగా, నా మాటలు ఆలకించి నట్లుగా, నాతో కలిసి నవ్వినట్లుగా ఉంటుంది. అలా అలా అందరూ ఆత్మీయుల్లా తమ మాటలతో, పాటలతో నన్ను సేదదీరుస్తున్నట్లనిపిస్తుంది. ఇలా ఆ పుస్తకాలతో నా అనుబంధం అనేది చాలా అపురూపమైనది. దాన్ని చెప్పడానికి మాటలు లేవు. వివరించడానికి భాష చాలదు. నోరు మూగబోతుంది. మౌనభాషకు మించిన భాష ఉండదని అర్థమవుతుంది. కానీ ఇన్ని మాటలాడే నా ప్రాణం అనుకున్న పుస్తకాలు, నా అనుకునే మనుషులు ఎవరికి కూడా ఏమీ కాకపోవడం చాలా చాలా విచారకరమైన, దురదృష్టకరమైన విషయం. అందుకే అక్కడే నా మనసు విరిగిపోయింది. అందుకే ఎప్పుడూ నా ప్రపంచంలో నేనుంటాను.

ఆఫీస్‌కు వెళ్లానా, వచ్చానా! కేవలం తినడానికి పిలిచినప్పుడు వెళ్లి మౌనంగా కంచం ఖాళీ చేసి వచ్చి నా ఊహల్లో, నా లోకంలో నేను మైమరిచి పోతూ ఉంటాను. అప్పుడు శాంత బెనగల్ స్వరం నాకు వినపడుతుంది. ఘంటసాల రారమ్మని పిలుస్తున్నట్టు ఉంటుంది. బాలసుబ్రమణ్యం స్వరనీరాజనంతో

చెవుల్లో అమృతధార వొలికినట్లు ఉంటుంది. వెన్నెల గోదారిలో స్నానం చేసినట్లు ఉంటుంది. అందని చందమామ అందినట్లు ఉంటుంది. నేల నింగి కలిసినట్లు ఉంటుంది. ఇలా నాలోని మధుర భావనలు, నేను, నా పుస్తకాలతో మాట్లాడు కుంటూ ఉండిపోతాను. ఇదంతా ఇంట్లో వారికి నా పిచ్చి పీక్స్‌కి వెళ్లినట్లు, నేనొక పిచ్చివాడిలాగా, మానసిక రోగిలాగా కనిపిస్తాను. అది నాకు వింతగా అనిపించదు. వారి దృష్టి దోషం కింద కనపడుతుంది.

అందుకే ఎవరినీ పట్టించుకోకుండా, నాకు ఎంతో నచ్చిన వారి పుస్తకాలని పూర్తిగా అనువాదం చేసి, ఈ తరానికి అందులోని మాధుర్యాన్ని పంచి పెట్టడానికి ఒక తపస్సులాగా రోజూ అనువాదం చేయడం మొదలు పెట్టాను.

అక్కడ కూర్చుంటే చాలు! ఆ పుస్తకాలు నన్ను పలకరిస్తాయి, ముచ్చట్లు పెడతాయి. సేద తీరుస్తాయి, నా గోడు వింటాయి, నన్ను సేదదీరుస్తాయి.

* * *

**విశాలాక్షిగారి కథనం:**

'ఏంటో ఈ మనిషి? ఏ మాత్రం లౌక్యం తెలియదు. ఈ కాలంలో పుట్టాల్సిన వ్యక్తి కాదు. ఏదో ఇక్ష్వాకుల కాలంలోనో, కాకతీయ కాలంలోనో పుట్టాల్సిన వ్యక్తి. కేవలం నాలుగు కాసులు సంపాదించి రాగానే తన బాధ్యత తీరిపోయిందను కుంటాడు.

పెళ్లయి వచ్చిన కొత్తలో రెండు సంవత్సరాలు అలా వదిలేస్తే, మొత్తం ఇల్లంతా పుస్తకాల కొట్టు చేశాడు. చేతికి నెలాఖరు వచ్చేసరికి పైసా లేకుండా అడుక్కుతినేట్లు చేశాడు. అందుకే ఈ ఇంటి బాధ్యత అంతా నా నెత్తిన వేసు కున్నాను. కేవలం ఆఫీసుకు వెళ్లొచ్చి డబ్బులు నా చేతుల పోయడమే తెలుసు ఆయనకి. తర్వాత బావిలోని నీరులా ఊరుతున్న ఖర్చులకు, కుండలోని నీటిలా ఎదుగూ బొదుగూ లేని జీతాన్ని ఎంతకని సర్ధగలను? ఆయనకి మరీ లేదనకుండా డబ్బులు ఇస్తూ, కడుపు కట్టుకుని అంతో ఇంతో వెనకేస్తూ, ఆఖరికి ఒక స్థలం అయితే కొనిపించగలిగాను.

పుస్తకాలు ముట్టుకున్నా, తీసేసినా పెద్ద భూకంపం వచ్చినట్లు, అగ్నిపర్వతం బద్దలైనట్లు, వీరభద్రుడి అవతారమెత్తుతాడు. మరి మేము చేసే దాంట్లో తప్పేంటో అడిగితే మాత్రం, అర్థం కానట్లు మమ్మల్ని వింత పురుగును చూసినట్లు చూస్తాడు.

ఆయనకంటూ ఆయన లోకానికి, కొత్త ఇంటిలో ఉన్నదే చిన్నస్థలం అంటే నాకు ఆరుగజాలేనా అంటాడు. అదే ఎక్కువ.

ఈ మనిషిని పట్టుకుని ఈ సంసారాన్ని ఈదడం, కుక్కతోక పట్టుకొని గోదారి ఈదినట్టే! పిల్లలకి ఫీజులకు డబ్బులు లేక, నా ఒంటిపై ఉన్న బంగార

"నిజానికి ఇది నాకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నాను. ఆయన భార్యగా ఉన్నందుకు నేను ఎంతో గర్విస్తున్నాను. మొదటి నుండి ఆయన లోకం ఎప్పుడూ పుస్తకాలే! నేను కేవలం రెండవ భార్యను మాత్రమే! ఆయన మెదటి అర్ధాంగి ఆ పుస్తకాలే! అందులో మమేకమైపోతారు.



మంతా తాకట్టు పెట్టి, గుట్టుగా పరీక్షలకు కడితే, జీతమంతా తీసుకుని నాకు బిచ్చమేస్తావు అంటారు. నేనేమైనా తింటున్నానా? నా మొహం చూస్తే కదా, నేను ఆ బంగారం తాకట్టు పెట్టిన విషయం తెలిసేది! ఏదో ఈ మాత్రం మంగళసూత్రం కూడా 'ఫలానా ఆయన భార్య మరీ బోసిమెడతో ఉంది' అను కోకుండా, ఆయన పరువు కోసం ఉంచుకున్నదే తప్ప, నాకోసం కాదు కదా! ఇంత చేస్తున్నా, ఆయనకి ఎప్పుడు ఏమి చేయలేదని నా మీద కోపమే! ఎన్నటికీ నేను ఆయనకు అర్థం అవుతానో?

* * *

**శాస్త్రిగారి కథనం:**

ఆరోజు ప్రభుత్వం కేంద్రసాహిత్య అవార్డులను వెల్లడించింది. అందులో ఆ ఏడాది ఉత్తమ అనువాదగ్రంథం కింద నేను రాసిన, నా 'రెప్పపాటు స్వప్నం' ఎంపికైందని తెలియగానే, ఇలా తెలిసిందో లేదో విలేకరులంతా ఇంటిని చుట్టుముట్టారు. అందరూ ఇంటర్వ్యూ తీసుకోవడం, అన్ని పత్రికలు, టీవీ ఛానల్ లు నాతో ముఖాముఖికి పోటీ పడడం జరిగిపోయాయి.

ఒకేసారి ఒక సెలబ్రిటీ ఇల్లులాగా ఇల్లంతా ప్రశంసల పరంపర! సరిగ్గా అదే సమయంలో పిల్లలకి కూడా నీట్‌లో రిజల్ట్స్ వెల్లడించారు. అందులో కవల పిల్లలైన ఇద్దరూ ఒకరు మెడిసిన్‌లో మరొకరు ఇంజనీరింగ్‌లో ఆలిండియా ర్యాంక్ సంపా దించారు. దానితో ఇల్లు మొత్తం ఆత్మీయుల ప్రశంసల, వర్షంలో తడిచి ముద్దయ్యింది.

తెల్లవారి పత్రికలో మా నలుగురి ఇంటర్వ్యూ వచ్చింది. అందులో నా ఇంటర్వ్యూలో "మీకు ఈ అవార్డు రావడానికి మీ వెన్నుతట్టి ప్రోత్సహించింది ఎవరు?" అన్న ప్రశ్న. దానికి నా సమాధానం, "నా అర్ధాంగి! కేవలం ఆఫీసు, నా వ్యాపకం, వృత్తి, ప్రవృత్తి తప్ప మరో వ్యాపకం లేకుండా నా బాధ్యత, గృహిణి బాధ్యతలు అన్నీ తన భుజస్కంధాల మీద వేసుకొని పిల్లల్ని ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తూ వారికి కావలసిన సదుపాయాలు, పుస్తకాలు సమకూరుస్తూ, తెలుసుకుంటూ వారికోసం తన విజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ, మొత్తం ఇంటి కోసం తాను కొవ్వొత్తిలా కరిగిపోయింది. పిల్లలు కూడా ఎప్పుడు నన్ను ఏ విషయంలోనూ ఇబ్బంది పెట్టలేదు. నన్ను నన్నుగా గౌరవించారు కాబట్టే ఈ యజ్ఞాన్ని, నేను కలలుగన్న స్వప్నాన్ని నేను నెరవేర్చుకోగలిగాను. కాబట్టి ఈ అవార్డును నేను నా కుటుంబ సభ్యులకి అంకితం ఇస్తున్నాను" అని.


ఇక శ్రీమతికి వేసిన ప్రశ్న, "ఆయన భార్యగా, మేధావులైన పిల్లల తల్లిగా మీరు ఎలా ఫీలవుతున్నారు?" అని.

"నిజానికి ఇది నాకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నాను. ఆయన భార్యగా ఉన్నందుకు నేను ఎంతో గర్విస్తున్నాను. మొదటి నుండి ఆయన లోకం ఎప్పుడూ పుస్తకాలే! నేను కేవలం రెండవ భార్యను మాత్రమే! ఆయన మెదటి అర్ధాంగి ఆ పుస్తకాలే! అందులో మమేకమైపోతారు. ఇంతటి అవార్డు ఆయనను వరించడానికి నన్ను ఆయన కారణంగా చూపించినా, నిజానికి నేను ఆయనకు చేసింది ఏమీ లేదు. అయినా ఆయన నన్ను అందరి మధ్య ఇంత గౌరవంగా నిలబెట్టినందుకు సర్వదా కృతజ్ఞురాలిని" ఆమె సమాధానం.

ఇక పిల్లల సమాధానం, "అందరి ఇళ్లల్లోగా మాకు కేవలం చదువు మాత్రమే చదువుకోమని ఏనాడు అమ్మానాన్న చెప్పలేదు. మేము ఏది చేసినా అది చేసే వెసులుబాటు ఆ స్వేచ్ఛ మాకు ఇచ్చారు. నాన్న ఎన్నడు మమ్మల్ని ఇదే చదవమని ఇబ్బంది పెట్టలేదు. అమ్మ కూడా అంతే! మాకు ఎవరి రంగాల్లో ఎవరికి ఏది ఇష్టమైతే, అది మేము నచ్చిన అంశంగా ఎంచుకునే అవకాశం ఇచ్చారు. నచ్చిన అంశం కాబట్టి కష్టమైనా ఇష్టంగానే భరించాం. అందుకే అందులో మమేకం కాగలిగాము. అనుకున్నది సాధించగలిగాము" అని.

మొత్తానికి అన్నిపత్రికల్లో మాది"ఆదర్శమైన కుటుంబం"అని రావడం, బంధాల గొప్పతనాన్ని తెలియజేసి నన్ను సంతోషంలో ముంచెత్తడమే కాదు, ప్రపంచంలో ఎనిమిదవ వింతకి గురిచేసింది.

వచ్చేవారం కథ..
**తాతయ్యగారి పొలం**
–శరత్ చంద్ర






ప్రపంచ విలువిద్య పోటీలలో తెలుగు రాష్ట్రాల ఆర్చర్, 'విజయవాడ బాణం' జ్యోతి సురేఖ జైత్రయాత్ర కొనసాగుతోంది. స్వర్ణపతకాల వేట అప్రతిహతంగా సాగిపోతోంది.

# ప్రపంచ విలువిద్యలో 'బెజవాడ బాణం'

అంతర్జాతీయ క్రీడారంగంలో తెలుగు రాష్ట్రాల యువతులు, మహిళలు వెలిగిపోతున్నారు. బాక్సింగ్‌లో నిఖత్ జరీన్, చదరంగంలో గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి, బ్యాడ్మింటన్లో పీవీ సింధు భారత పతాకాన్ని రెపరెపలాడిస్తుంటే.. విలువిద్య క్రీడలో జ్యోతి సురేఖ పతకాలను పండిస్తోంది. గత మూడేళ్లుగా ఒకేతీరుగా రాణిస్తూ మహిళల కాంపౌండ్ టీమ్, వ్యక్తిగత, మిక్సిడ్ టీమ్ విభాగాలలో అత్యుత్తమ క్రీడాకారిణిగా గుర్తింపు సంపాదించింది.

**మూడు విభాగాలలోనూ మేటిగా....**

అత్యంత పురాతన, ఇతిహాస క్రీడగా పేరు పొందిన విలువిద్యను నేటి ఆధునిక కాలంలో రెండు విధాలుగా (రికర్వ్, కాంపౌండ్) విభజించారు. అయితే.. రికర్వ్ అంశానికి మాత్రమే ఒలింపిక్స్ లో పతకం అంశంగా చోటు కల్పించినా.. కాంపౌండ్ తరహా విలువిద్యను ప్రపంచ, ఆసియా స్థాయుల్లో నిర్వహిస్తున్నారు.

దక్షిణ భారత దేశంలో విలు విద్యకు చిరునామాగా నిలిచిన విజయవాడ నుంచి అంతర్జాతీయ స్థాయికి దూసుకొచ్చిన 'బంగారు బాణమే' జ్యోతి సురేఖ వెన్నం. కాంపౌండ్ విభాగం మహిళల టీమ్, వ్యక్తిగత, మిక్సిడ్ టీమ్ విభాగాలలో మేటి ఆర్చర్‌గా గుర్తింపు సంపాదించిన ఆమె డజన్లకొద్దీ పతకాలతో తన ప్రస్థానం కొనసాగిస్తోంది.

**నెలరోజుల వ్యవధిలో మూడు స్వర్ణాలు....**

ప్రపంచ మహిళల కాంపౌండ్ టీమ్ విభాగంలో భారతజట్టు కేవలం నెలరోజుల వ్యవధిలో మూడు టీమ్ బంగారు పతకాలు గెలుచుకోడంలో జ్యోతి సురేఖ కీలకపాత్ర పోషించింది.

ప్రపంచ విలువిద్య సమాఖ్య..పురుషుల, మహిళల విభాగాలలో ప్రపంచ పోటీలను నాలుగు అంచెలుగా నిర్వహిస్తూ వస్తోంది. దక్షిణ కొరియా నగరం యోచియోన్ వేదికగా ముగిసిన 2024-ప్రపంచకప్ రెండో దశ పోటీలలో సైతం జ్యోతి సురేఖ వెన్నం, పర్నీత్ కౌర్, ఆదితి స్వామిలతో కూడిన భారతజట్టుకు ఎదురే లేకపోయింది. టర్కీ జట్టుతో బంగారు పతకం కోసం జరిగిన పోరులో భారతజట్టు 232- 226 పాయింట్ల తేడాతో విజేతగా నిలిచింది. కేవలం 30 రోజుల వ్యవధిలో భారతజట్టు వరుసగా రెండవ, మొత్తం మీద టీమ్ మూడో స్వర్ణ పతకం గెలుచుకొంది.

టీమ్ విభాగంలో బంగారు పతకం సాధించడం భారత మహిళా కాంపౌండ్ జట్టుకు ఇది మూడోసారి. షాంఘై వేదికగా ముగిసిన స్టేజ్-1 ఫైనల్లో ఇటలీని, పారిస్ వేదికగా గతేడాది ముగిసిన స్టేజీ-4 పోరులో స్వర్ణ పతకాలు నెగ్గిన భారతజట్టు..ప్రస్తుత సీజన్ స్టేజీ -2లో సైతం స్వర్ణ విజేతగా నిలిచింది. మహిళల కాంపౌండ్ వ్యక్తిగత విభాగంలో స్వర్ణ పతకంతో పాటు.. పురుషులు, మహిళలు కలసి పాల్గొనే మిక్సిడ్ టీమ్ విభాగంలో కూడా జ్యోతి సురేఖ అలవోకగా స్వర్ణాలు సాధించగలుగుతోంది.

**11 ఏళ్ల వయసులో విలువిద్య లోకి.....**

విజయవాడకు చెందిన ఇరవై ఎనిమిదేళ్ల జ్యోతి సురేఖ మూడేళ్ల చిరుప్రాయంలోనే ఈతపోటీలలో పాల్గొనడం ద్వారా తన క్రీడాజీవితాన్ని ప్రారంభించింది. 4 సంవత్సరాల 11 నెలల వయసులోనే ప్రకాశం బరాజ్ వద్ద కృష్ణానది ఆ గట్టు నుంచి ఈ గట్టు వరకూ గల 5 కిలోమీటర్ల దూరం ఈది 2002 లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించింది. ఈ ఘనత సాధించిన అత్యంత పిన్నవయస్కురాలైన స్విమ్మర్ గా నిలిచింది. 11 సంవత్సరాల వయసులో విలువిద్య సాధన మొదలు పెట్టిన సురేఖ ఆ తర్వాత మరి వెనుదిరిగి చూసింది లేదు. కాంపౌండ్ విభాగంలో మేటి మహిళా ఆర్చర్‌గా గుర్తింపు తెచ్చుకొన్న ఆమె గత 13 సంవత్సరాల కాలంలో మొత్తం 45కు పైగా అంతర్జాతీయ విలువిద్య పోటీలలో భారత్‌కు ప్రాతినిథ్యం వహించింది.

ఇందులో ఐదు ప్రపంచ టోర్నీలు, రెండు ఆసియా క్రీడలు, 21 ప్రపంచకప్ పోటీలు, 5 ఆసియా విలువిద్య పోటీలు, 3 ఆసియాకప్ టోర్నీలు, రెండు ప్రపంచ విశ్వవిద్యాలయ క్రీడలు, రెండు జూనియర్ ప్రపంచకప్ టోర్నీలు, దక్షిణాసియా క్రీడలు సైతం ఉన్నాయి. 24సార్లు జాతీయ విలువిద్య పోటీలలో పాల్గొన్న సురేఖ ఏకంగా 58 పతకాలు సాధించింది. ఇందులో 36 స్వర్ణ, 13 రజత, 9 కాంస్యాలు సైతం ఉన్నాయి.

**2022 ఆసియా క్రీడల్లో అరుదైన ఘనత...**

చైనాలోని హాంగ్జు వేదికగా ముగిసిన 19వ ఆసియాక్రీడల విలువిద్యలో మూడు బంగారు పతకాలు సాధించిన అథ్లెట్ గా జ్యోతి సురేఖ రికార్డు నెలకొల్పింది.

భారత అథ్లెట్లు సాధించిన మొత్తం 28 బంగారు పతకాలలో జ్యోతి సురేఖ సాధించినవే మూడు ఉండటం ఓ అరుదైన ఘనతగా మిగిలిపోతుంది.

కాంపౌండ్ ఆర్చరీ మహిళల వ్యక్తిగత, టీమ్ విభాగాలతో పాటు మిక్సిడ్ విభాగంలో బంగారు పతకాలు, గాంగ్జు ఆసియా క్రీడల్లో అత్యధికంగా మూడు బంగారు పతకాలు సాధించిన భారత మహిళగా, ఇద్దరు బారత అథ్లెట్లలో ఒకరిగా నిలిచింది.

**ప్రపంచ పోటీలలో....**

ఇప్పటి వరకూ ఐదు వేర్వేరు ప్రపంచ విలువిద్య పోటీలలో పాల్గొన్న సురేఖ మొత్తం ఆరు పతకాలు సాధించింది. ఇందులో నాలుగు రజత, రెండు కాంస్యాలు ఉన్నాయి. 2017 నుంచి 2024 వరకూ జరిగిన ప్రపంచ విలువిద్య కాంపౌండ్ విభాగం పోటీలలో భారత్ ఇప్పటి వరకూ సాధించిన మొత్తం 15 పతకాలలో సురేఖ నెగ్గినవే తొమ్మిది వరకూ ఉన్నాయి. జాతీయ, అంతర్జాతీయ పోటీలలో నిలకడగా రాణిస్తూ దేశానికే గర్వకారణంగా నిలిచిన జ్యోతి సురేఖను భారత ప్రభుత్వం 2017లో అర్జున పురస్కారం తో గౌరవించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగం ఇచ్చి ఆదరించింది. మరికొద్ది వారాలలో పారిస్ వేదికగా జరుగనున్న 2024 ఒలింపిక్స్‌లో సైతం భారత్‌కు సురేఖ ఏదో ఒక పతకం అందించాలని కోరుకొందాం. ★



క్రీడా కృష్ణ, 84668 64969
సీనియర్ జర్నలిస్ట్

# దిగువ సభలో మహిళామణులు..

**చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు అమోదం పొందిన (ఇంక అమలులోకి రాలేదు) తరువాత జరిగిన పద్దెనిమిదవ లోక్ సభ ఎన్నికల్లో మహిళా సభ్యుల సంఖ్య అంతంత మాత్రమే. మొత్తం మీద 797 మంది మహిళా అభ్యర్థులు పోటీ పడగా 74 మంది విజయం సాధించారు. గత (2019) ఎన్నికల్లో కంటే నలుగురు తగ్గారు. 1991 నుంచి ఇప్పటి వరకు వారి సంఖ్య క్రమంగా పెరుగుతూ వస్తున్నప్పటికీ, వారి జనాభా, ఓటర్ల దామాషాలో మాత్రం లేదని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.**

1991 ఎన్నికల్లో మొత్తం సభ్యుల్లో 9 శాతం అంటే 49 నియోజకవర్గాల్లో మహిళలు ఎన్నికయ్యారు. ఆ సంఖ్య 2004 ఎన్నికల్లో 45కు (8.3 శాతం) పడిపోయింది. 2009 ఎన్నికల్లో 58 (10.7 శాతం) మంది, 2014లో 62 (11.4శాతం) మంది ఎన్నిక కాగా, 2019లో 78 మంది నెగ్గారు. తాజా ఎన్నికల్లో 74 మంది




ఎన్నికయ్యారు. ఇలా వారి ఎన్నిక ఎగుడు దిగుడుగానే కొనసాగుతూనే వస్తోంది. మహిళలకు ఇన్ని స్థానాలు కేటాయించాలని నిర్దిష్టమైన నిబంధన లేకపోవడమే కాక, ప్రాధాన్యతల ఆధారంగానే పార్టీలు సీట్లు కేటాయిస్తూ వస్తున్నాయి. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) వివరాల ప్రకారం, ఈ ఎన్నికల్లో బీజేపీ 69 మంది మహిళలను పోటీకి నిలపగా 30 మంది (43.4శాతం) విజేతలుగా నిలిచారు. గత ఎన్నికల్లో ఆ పార్టీ తరపున 56 మంది పోటీ పడగా 41 మంది (73.2 శాతం) విజయం సాధించారు. కాగా కాంగ్రెస్ తరపున గత ఎన్నికల్లో 52 మందికి కేవలం ఆరుగురు, ఈ దఫా 41 మందికి 13 మంది (34 శాతం) నెగ్గుకొచ్చారు. ప్రాంతీయ పార్టీలకు సంబంధించి మహిళా ఎంపీల విషయంలో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ముందుంది. 12 మంది అభ్యర్థులకుగాను 11 మంది విజయకేతనం ఎగురవేశారు. మునుపటి ఎన్నికల్లో ఆ పార్టీ తరపున 9 మంది గెలిచారు. (రాంవిలాస్) పార్టీ, నేషనల్ కాంగ్రెస్ పార్టీ 40 శాతం చొప్పున, జార్ఖండ్ ముక్తి మోర్చా, బిజూ జనతాదళ్ 33 శాతం వంతున, రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ)29 శాతం, నవాజ్ వాది పార్టీ 20 శాతం మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాయి. డీఎంకే తరపున ముగ్గురు, జనతాదళ్ (యు),లోక్ శక్తి పార్టీల తరపున ఇద్దరేసి, తెలుగుదేశం, నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (శరత్ చంద్రపవార్), యువజన శ్రామిక రైతు కాంగ్రెస్, రాష్ట్రీయ జనతాదళ్ తరపున ఒక్కొక్కరు నెగ్గారు. రాష్ట్రాల వారీగా, పశ్చిమ బెంగాల్‌లో అత్యధికంగా 11 మంది (టీఎంసీ) అభ్యర్థులు కాగా, తరువాతి స్థానాల్లో మహారాష్ట్ర (7), ఉత్తర ప్రదేశ్ (7), మధ్య ప్రదేశ్ (6), మహారాష్ట్ర (5) , తమిళనాడు (5)చోట్ల గెలిచారు. కాగా కేరళలో ఒక్కరూ విజయం సాధించలేదు.

కుమారి సెల్జి (కాంగ్రెస్), కంగనా రానౌత్, హేమమాలిని (బీజేపీ), డింపుల్ యాదవ్, ఇక్రా చౌధురి (సమాజ్ వాద్ పార్టీ), మీస భర్తి (ఆర్జేడీ) మొహూయ్ మైత్రా, కనిమొళి (డీఎంకె), సుప్రియా సూలే (ఎన్సీపీ) తదితన ప్రముఖులు విజయం సాధించారు.

కేంద్ర ఎన్నికల సంఘంతో పాటు ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ కారణంగా దశాబ్దకాలంగా జరిగిని వివిధ ఎన్నికల్లో మహిళా ఓటింగ్ శాతం మెరుగుపడింది. గత సార్వత్రిక ఎన్నికల్లో పురుష ఓటర్లను మించిపోయారు. ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కేరళ, చత్తీస్ గఢ తదితర దజను రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలో మహిళలు అత్యధికంగా ఓటు హక్కు వినియోగించుకున్నారని ఎన్నికల సంఘం గణాంకాలు చెబుతున్నాయి. నరేంద్రమోదీ పదేళ్ల కిందట తొలిసారిగా ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టి, ఢిల్లీ ఎర్రకోటపై నుంచి చేసిన ప్రసంగంలో మహిళా సమస్యలను ప్రధానంగా ప్రస్తావించడం కూడా ఆయన పాలన పట్ల వారిలో విశ్వాసం పాదుకుంది. అప్పటి వరకు 40 శాతం మందికి కూడా వ్యక్తిగత మరుగుదొడ్లులేని లేని దుస్థితిని ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, ప్రవేశపెట్టిన స్వచ్ఛ భారత్ అభియాన్ మహిళా జీవనశైలి మెరుగుదలకు తొలి మెట్టయ్యింది.

'పార్లమెంట్‌లో మహిళా విస్తృత ప్రాతినిధ్యం అవసరం ఉంది. అన్ని పార్టీలు వారికి అవకాశం కలిగించవలసి ఉంది. దురదృష్టవశాత్తు చాలా రాజకీయ పక్షాలు మహిళలకు సమాన అవకాశాలు, సమాన హక్కుల అంశాన్ని గుర్తించడంలేదని పశ్చిమ బెంగాల్‌లోని బరాసత్ నియోజవర్గం టీఎంసీ నూతన సభ్యురాలు కకోళి ఘోష్ దస్తిదార్ వ్యాఖ్యానించారు.

కాగా, కొత్త మంత్రి వర్గంలో ఏడుగురు మహిళలకు స్థానం దక్కింది. గత మంత్రివర్గంలో కంటే మూడు తగ్గాయి. ఈ ఏడుగురిలోనూ ఇద్దరు (నిర్మలాసీతారామన్, అన్నపూర్ణాదేవి) కేబినెట్ హోదా పొందగా, మిగిలిన వారు సహాయ మంత్రులు.


**– జాగృతి డెస్క్**

# శ్రీరామదూతం శిరసా నమామి

ఆది నుండి అనేక మంది మహాత్ములు ధర్మ సంస్థాపన కోసం తమ విలువైన తపఃశక్తిని వినియోగిస్తూ భారతావనిని పవిత్రం చేశారు. వారే సిద్ధులు, జ్ఞానులు, యోగులు, అవధూతలు, వివిధ సంప్రదాయాలకు చెందిన సాధు సత్పురుషులు. వీరందరూ భగవంతుని ప్రతినిధులు. అందులో అవధూతలది ప్రత్యేక స్థానమనే చెప్పాలి. ఆది గురువైన దత్తాత్రేయుని వారసులే ఈ అవధూతలు. విశేషమైన జ్ఞానాన్ని కల్గి ఉంటారు. వీరికి అవధులు లేవు. ఉన్మత్త వేషధారులై లోక సంచారం చేస్తూ ఉంటారు. విచిత్రమైన ప్రవృత్తి కలిగి ఉన్నప్పటికి వీరు నిరాడంబరులు, నిష్కల్మష హృదయులు. అందరిపట్ల సమదృష్టి కలిగి ఉంటారని అవధూతగీత చాటి చెబుతోంది. అవధూత సంపూర్ణ విముక్తికి ప్రతీక అని, ఎల్లప్పుడు తన ఆత్మని ఎరుకలో ఉంచు కొని నడిచే వాడని అవధూతోపనిషత్తు పేర్కొంది.

వర్తమాన కాలంలో కూడ మన మధ్యనే తిరిగిన, తిరుగుతున్న మహనీయులు ఎందరో ఉన్నారు. అలాంటి వారిలో షిరిడీ సాయి, పుట్టపర్తి సత్యసాయి, రమణ మహర్షి, వెంకయ్య స్వామి, మొగిలిచర్ల వేణు దత్తాత్రేయస్వామి, రామకృష్ణ పరమహంస, శ్రీపాద శ్రీ వల్లభులు, నృసింహ సరస్వతి, ముమ్మడి వరం బాలయోగి వంటి వారు ప్రముఖులు, అందులో అవధూతలకే అవధూత, అవధూత పదనిర్దేశకులు, శివబిలాధిపతి, దివ్యగురు భగవాన్ శ్రీ రామదూత స్వామి కూడా ఒకరు. నడయాడే దత్తుడిగా ప్రసిద్ధి పొందిన ఆయన దీనజనోద్ధరణే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు. అనాథలను, అభాగ్యులను, ఆర్తులను అక్కున చేర్చుకొని వారికి అండగా నిలుస్తున్నారు. అంతేకాకుండా ఆసేతు హిమాచల పర్యంతం ఎందరో సాధకులను మోక్ష మార్గం వైపు నడిపిస్తున్న మహాగురువు ఆయన.

సరిగ్గా అరవై ఏళ్ల క్రితం జూన్ 18, 1964న రామదూత స్వామి శ్రీశైలంలో మార్తాటు లక్ష్మీనరసు, రంగమాంబ దంపతులకు జేష్ఠ కుమారుడిగా జన్మిం చారు. మహాపురుషుల జననం కోసం అనుక్షణం ప్రకృతి తపిస్తూ ఉంటుంది. వారి జననానికి కొన్ని హేతువులు ఆధారాలవుతాయని పెద్దలు చెబుతారు.



వెంపటి మృడాని

ఆయన తల్లి గర్భంలో ఉన్న సమయంలో ఆమెకు ఎన్నో దివ్యానుభూతులు కలిగేవి. వేద పండితుల వేదఘోష, వీణమీటిన శబ్దాలు, ఢమరుక నాదాలు, గజ్జల మోతలు వినిపించేవి. యక్షులు, గంధర్వులు, కిన్నెరులు, కింపురుషులు, ప్రమథ గణాలు, మహర్షులు... ఇలా అందరూ దర్శనం ఇచ్చేవారు.

**తపోసాధన**


శ్రీరామదూత స్వామి తమ ఏడవ ఏటనే పురందరేశ్వరుడు అనే యోగితో కలసి సాధన కోసం వెళ్లి శ్రీశైలం మలక్క గుహల్లో సుమారు ఏడాదిన్నర పాటు తపోదీక్షలో గడిపారు. అక్కడ వారికి కొండస్వామి, మృకుందుడు, కౌశిక స్వామి వంటి మునుల సాంగత్యం లభించింది. తమ తొమ్మిదో ఏట భైరవకోనలో గురుదేవుడు వేణుగోపాల స్వామిని దర్శించి మంత్రోపదేశం పొందారు. అనంతరం, సిద్ధేశ్వరం, భైరవకోన, హిమాలయాలు, మాలకొండ గుహలు, గోనీ ప్రాంతపు ఎర్రకొండల్లో తపమాచ రించారు. అటు తరువాత పిమ్మట గురువుల ఆజ్ఞమేర కు సర్వమానవకళ్యాణానికి బద్ధకంకణు లయ్యారు.

**బ్రహ్మనాగరి విశిష్ఠత**

అన్ని భాషలకు మూలాధారమైన బీజాక్షర భాషే బ్రహ్మనాగరి భాష. శివుడి ఢమరుకనాద శబ్ద తరంగాలను బ్రహ్మదేవుడు ఆది మహావిష్ణువు సహాయంతో బీజాక్షరాలుగా మలచాడు. అందుకే ఈ భాషకు బ్రహ్మనాగరి అను పేరు వచ్చింది. దీని గురించి పూర్తి వివరాలు వేద మహాగాయత్రీ చేతుల్లోని పంచమవేదంలో ఉన్నాయి. పురావస్తు శాస్త్రవేత్తలు కొందరు ఈ భాషమీద పరిశోధనలు జరిపి కృతయుగపునాటి భాష అని తేల్చారు. ఈ బీజాక్షరాలను దత్తాత్రేయుడు మాలగా మెడలో ధరిస్తాడు. ఒక్క బీజాక్షరం మీద ఆధిపత్యం సంపాదించడానికి ఒక్కజీవితకాలం సరిపోదు. అటువంటిది 108 బీజాక్షరాల మీద సంపూర్ణ ఆధిపత్యం కలిగి ఉండడమే కాక వీటిని చదవగలిగి, రాయగలిగిన ఏకైక భారతయోగివర్యులు ఈ భూ ప్రపంచంలో రామదూతస్వామి వారు.

**సువర్ణలక్ష్మీ వ్రతం**

అవధూత వరేణ్యులైన రామదూత స్వామి లోకానికి అందించిన మహిమాన్విత వ్రతరాజమే సువర్ణలక్ష్మీ దాంపత్య వ్రతం. దీనినే 'దాంపత్య సంవర్ధిని' వ్రతం అని కూడ అంటారు. ఆలుమగల మధ్య అన్యోన్యతను పెంపొందించడంలో ఈ వ్రతానికి సాటి మరొకటిలేదు. రాక్షస గురువైన శుక్రాచార్యులు కృతయుగంలో మొట్టమొదటిగా దీనిని ప్రవేశపెట్టారు. కలియుగంలో సిద్ధాగ్రగణ్యులైన



స్వామి వారు తపస్సు ద్వారా దివినుండి భువికి తెచ్చి అమ్మవారి దివ్యకాంతులను ఇంటింటా ప్రసరింపచేసి దారిద్ర్య నిర్మూలనకు తోడ్పడుతున్నారు. ఈ అమ్మ వారు గోలోకనాయికి అని, త్రిముఖ దత్తాత్రేయ స్వామివారి మెడలో ఉంటుందని, త్రిమూర్తులు సహితం ఈ అమ్మవారి పాదధూళిని దర్శించి వారివారి కార్యక్రమాలను కొనసాగిస్తారని పురాణ కథనం. ఇంతటి మహాశకిమంతమైన వ్రతం, శాంతి ఆనందాలను, సౌభాగ్యాన్ని సిరిసంపదలను ప్రసాదిస్తూ, భక్తజనులపాలిట చింతామణిగా విరాజిల్లుతోంది.

**అనాథాశ్రమం**

శ్రీరామదూత స్వామి వారి ఆశ్రమం నిరు పేదలు, దీనజనుల పాలిట కల్పతరువుగా, కామధేను వుగా విలసిల్లుతోంది. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా చేపూరి గ్రామంలో కొలువు తీరిన ఈ పవిత్రక్షేత్రంలో అగస్త్యమహాముని నూరు క్రతువులు చేశారని స్థల పురాణం. అందుకే ఎంతటి మొండి వ్యాధులైనా ఇట్టే మటుమాయమవు తాయని అక్కడి భక్తుల గట్టి నమ్మకం. 2000 సం॥లో జపాన్ శాస్త్రజ్ఞులు కొంతమంది ఆశ్రమానికి వచ్చి ప్రపంచపు సెంటర్ పాయింట్ అని తెలిపారు. ఇక్కడ పేద ప్రజలకు, విద్యార్థులకు ఉచిత విద్య, వైద్య సదుపా యాలను కల్పిస్తున్నారు. నిత్యాన్నదానం కూడా జరుగుతుంది. ప్రకృతి వైపరీత్యాల సందర్భాలలో కూడా తమవంతు సహకారాన్ని అందిస్తూ ఉంటారు. స్వామి వారు ప్రవచించిన పంచతత్వాలు... సత్యం, ధర్మం, దానం, అహింస, శీలం అనే వాటిలో ఏ ఒక్కటి ఆచరించినా మనిషే దేవుడవుతాడని అంటుంటారు స్వామివారు. అందరం దిశగా పయనిద్దాం. ★

# బాల జాగృతి

## తెలుసుకుందాం

# కద్రి మంజునాథ దేవాలయం - మంగళూరు

కర్ణాటకలోని మంగళూరు ప్రాంతం కద్రి కొండపై వెలసిన ఆలయమిది. ఈ స్వామిని కద్రి మంజునాథ స్వామి అని పిలుస్తారు. ఈ ఆలయాన్ని 10-11వ శతాబ్దం మధ్యలో నిర్మించినట్లు చారిత్రక ఆధారాలు తెలుపుతున్నాయి. పరమ శివుడే ఇక్కడ మంజునాథ స్వామి రూపంలో కొలువై ఉన్నాడని భక్తుల విశ్వాసం. ఈ ఆలయంలో ఏటా బెల్లి రథోత్సవం (వెండి రథోత్సవం) వైభవంగా నిర్వహిస్తారు.



## కథ | పిసినారి గోపయ్య ఆటకట్టు!

ఆ ఊళ్లో గోపయ్య మహా పిసినారిగా పేరు పొందాడు. బాగా డబ్బున్నవాడయినా, అతను తన కొడుకు రామయ్యకు కూడా పిసినారి చేష్టలు నేర్పడం చూసి, అందరూ ఆశ్చర్యపోయేవారు.

ఒకసారి గోపయ్య, రామయ్యకు పండగ బట్టలు కుట్టే ఏర్పాటు చేశాడు.

అయితే, దర్జీ ధర్మయ్యకు బట్టలు కుట్టిన కూలీ ఎగవేయాలని పథకం వేశాడు. అందుకు ధర్మయ్యతో ఎలా మాట్లాడాలో, కొడుక్కు నేర్పాడు.

అయితే, తీరా పండగనాడు కొడుకును పాతబట్టల్లో చూసి గోపయ్య ఆశ్చర్యపోయాడు.

"ఏరా, కుట్టిన కొత్తబట్టలు తెచ్చుకోలేదా?" అని ప్రశ్నించాడు.

"దర్జీ ధర్మయ్య, తన కూలీ డబ్బులు ఇవ్వనిదే కుట్టిన బట్టలు ఇవ్వనన్నాడు" అని చెప్పాడు రామయ్య.



## పద్యం

**సద్గోష్ఠి సరియు నొసగును**
**సద్గోష్ఠియె కీర్తిఁ బెంచు సంతుష్టిని నా**
**సద్గోష్ఠియె యొనగూర్చును**
**సద్గోష్ఠియె పాపములను జంపు కుమారా!**

**భావం :** ఓ కుమారా! సజ్జనులతో సహవాసము, మాట్లాడుట సంపదలను కలిగించును. కీర్తిని వృద్ధికి తెచ్చును, తృప్తిని కలిగించును, పాపములను పోగొట్టును. కాబట్టి సజ్జనులతో స్నేహము అవశ్యము చేయతగినది.

## శ్లోకం

**వజ్రాదపి కఠోరాణి**
**మృదూని కుసుమాదపి**
**లోకోత్తరాణాం చేతాంసి**
**కోహి విజ్ఞాత మర్హసి**

**భావం :** మానవోత్తముల మనసు వజ్రం కంటే కఠినమైనది. అదే సమయంలో పువ్వు కంటే కూడా మృదువైనది. ఎవరికైనా వారి చేతలను తెలుసుకోవడం దుర్లభమే.

## జత పరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| త్యాగం | ప్రహారి |
| తీరము | దిటము |
| దిశ | చాగం |
| దృఢము | దెస |
| ప్రాకారము | దరి |

జవాబులు : త్యాగం–చాగం; తీరము–దరి; దిశ–దెస; దృఢము–దిటము; ప్రాకారము–ప్రహారి.

నిర్వహణ : నయనశ్రీ

## భారత స్వాతంత్ర్య సమరయోధులు

### మహేంద్ర మోహన్ చౌదరి



ప్రముఖ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు మహేంద్ర మోహన్ చౌదరి ఏప్రిల్ 12, 1908న జన్మించారు. అస్సాం రాష్ట్రంలో స్వాతంత్ర్య ఉద్యమంలో చౌదరి కీలక పాత్ర పోషించారు. ఉద్యమంలో భాగంగా 1932, 1941, 1945లో మూడుసార్లు జైలుకు వెళ్లారు. స్వాతంత్ర్యం తర్వాత రాజకీయాల్లోకి ప్రవేశించిన ఆయన 1970 నుండి 1972 వరకు అస్సాం ముఖ్యమంత్రిగా పనిచేశారు. అనంతరం పంజాబ్ గవర్నర్‌గానూ పనిచేశారు.



"చిన్న పిల్లవాడు డబ్బులు తెస్తూ, దారిలో పోగొట్టుకుంటాడనే భయంతో, నాన్న కూలీ డబ్బులివ్వలేదని ధర్మయ్యకు చెప్పలేదా?" అని అడిగాడు గోపయ్య కోపంగా.

"ఆ మాటే చెప్పాను, నాన్నా! నువ్వు దారిలో డబ్బులు పోగొట్టుకోకుండా తేగలిగినంత పెద్దవాడివి అయ్యే వరకూ ఆగుతానన్నాడు ధర్మయ్య" అని చెప్పాడు రామయ్య. ధర్మయ్య తన ఆట కట్టించాడని తెలుసుకున్న గోపయ్య.. కొత్త దుస్తులు తెచ్చుకునేందుకు రామయ్యకు డబ్బు లిచ్చాడు. ★

## జనరల్ నాలెడ్జ్

1. ఇటీవలి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీ విజయం సాధించి అధికారంలోకి వచ్చింది?
2. ఒడిశాలో ఏ పార్టీ కొత్తగా అధికారాన్ని ఏర్పాటు చేసింది?
3. ఏ రోజున నరేంద్ర మోదీ మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశారు?

జవాబులు : 1. టీడీపీ, జనసేన, బీజేపీ; 2. బీజేపీ; 3. జూన్ 9

## మెదడుకు మేత

విరిస్తే పెళపెళమంటూ విరిగే గుండ్రని ఆకు.. ఏమిటది?

జవాబు : అప్పడం

## మంచిమాట

**మనిషికి నిజమైన ఆనందం లభించేది కేవలం వారి ఆలోచనల్లోంచే!**

– గౌతమ బుద్ధుడు




# వారఫలాలు

24-30 జూన్ 2024



సింహంభట్ల సుబ్బారావు
6300674054

**మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం**

మధ్యమధ్యలో కొన్ని ఇబ్బందులు ఎదురైనా అధిగమిస్తారు. పాత బాకీలు వసూలవుతాయి. అనుకున్న కార్యక్రమాలు పూర్తిచేసే వరకూ విశ్రమించరు. ఒక సమస్య నుంచి బయటపడే అవకాశం. వ్యాపారస్తులు కొత్త భాగస్వాములను చేరదీస్తారు. ఉద్యోగులకు విధుల్లో ప్రతిబంధకాలు తొలగుతాయి. పారిశ్రామికవర్గాలు, కళాకారులు, పరిశోధకుల యత్నాలు సఫలం. 28,29 తేదీల్లో ధనవ్యయం. కనకధారా స్తోత్రాలు పఠించండి.

**వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు**

కొన్ని ఇబ్బందులు చికాకు పరచినా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి విజయం సాధిస్తారు. అనుకున్న కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. వివాహాది యత్నాలు సానుకూలమవుతాయి. ఆదాయం సంతృప్తినిస్తుంది. వ్యాపారస్తులకు ఊహించని లాభాలు అందుతాయి. ఉద్యోగస్తులకు ఉన్నత హోదాలు రాగలవు. 24,25 తేదీల్లో మానసిక అశాంతి. కుటుంబంలో సమస్యలు. అంగారక స్తోత్రాలు పఠించండి.

**మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు**

ముఖ్యమైన కార్యక్రమాలను సజావుగా పూర్తిచేసి సత్తాచాటుకుంటారు. విద్యార్థులకు అనుకూల ఫలితాలు కనిపిస్తాయి. ఉద్యోగయత్నాలు సానుకూలం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారస్తులకు పెట్టుబడులు అనూహ్యంగా లభిస్తాయి. పారిశ్రామికవర్గాలు, పరిశోధకులు, రచయితలకు అవకాశాలు పెరుగుతాయి. 25,26 తేదీల్లో ధనవ్యయం. శారీరక రుగ్మతలు. అంగారక స్తోత్రాలు పఠించండి.

**కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష**

ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. కొత్త కార్యక్రమాలు చేపట్టి సమయానికి పూర్తి చేస్తారు. ఆదాయం మరింత పెరిగి అవసరాలు తీరతాయి. స్థిరాస్తి వృద్ధి. ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. వ్యాపారస్తులకు లాభాలు ఉత్సాహాన్నిస్తాయి. ఉద్యోగులకు విధుల్లో ప్రతిబంధకాలు తొలగుతాయి. రాజకీయవేత్తలు, కళాకారులు, రచయితలకు ఆదరణ పెరుగుతుంది. 26,27 తేదీల్లో వృథా ఖర్చులు. శారీరక రుగ్మతలు. దత్తాత్రేయ స్తోత్రాలు పఠించండి.

**సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం**

ఆత్మీయులు, శ్రేయోభిలాషులు సహాయ సహకారాలు అందిస్తారు. ఆదాయం గతం కంటే మరింత మెరుగుపడుతుంది. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారస్తులకు లాభాలు ఉత్సాహాన్నిస్తాయి. ఉద్యోగులకు ప్రమోషన్లు దక్క వచ్చు. పారిశ్రామికవేత్తలు, కళాకారులు, రచయితలకు ఆశయాలు నెరవేరతాయి. 28,29 తేదీల్లో దుబారా ఖర్చులు. దూర ప్రయాణాలు. కనకధారా స్తోత్రాలు పఠించండి.

**కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు**

అనుకున్న కార్యక్రమాలను పట్టుదలతో పూర్తి చేస్తారు. రాబడి కాస్త పెరిగి అవసరాలు తీరతాయి. వాహనాలు, ఆభరణాలు కొంటారు. ఎంతటి వారినైనా మాటలతో ఆకట్టుకుంటారు. ఉద్యోగులకు కొత్త హోదాలు దక్కుతాయి. పారిశ్రామిక, రాజకీయవేత్తలు, కళాకారులకు కలిసివచ్చే సమయం. 24,25 తేదీల్లో దూరప్రయాణాలు. ఆంజనేయ దండకం పఠించండి.

**తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు**

సన్నిహితుల నుంచి కీలక సమాచారం అందుతుంది. ఆస్తుల వ్యవహారాలలో చికాకులు తొలగి లబ్ధి పొందుతారు. ఆలయాలు సందర్శిస్తారు. ఇంటి నిర్మాణయత్నాలు సానుకూలం. వ్యాపారస్తులు అనుకున్న లాభాలు అందుకుంటారు. రాజకీయవేత్తలు, కళాకారులు, రచయితలకు లక్ష్యాలు నెరవేరతాయి. 25,26 తేదీల్లో ఖర్చులు పెరుగుతాయి. ఆకస్మిక ప్రయాణాలు. లక్ష్మీస్తోత్రాలు పఠించండి.

**వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ**

మొదట్లో కొన్ని ఇబ్బందులు, సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. ఆదాయం సంతృప్తికరంగా ఉండి రుణాలు సైతం తీరుస్తారు. విద్యార్థుల కలలు ఫలించే సమయం. ఆధ్యాత్మిక కార్యక్రమాలపై దృష్టి సారిస్తారు. వ్యాపారస్తులకు పెట్టుబడులు సమకూరతాయి. పారిశ్రామికవేత్తలు, పరిశోధకులకు మరింత అనుకూల పరిస్థితి. 27,28 తేదీల్లో వృథా ఖర్చులు. సుబ్రహ్మణ్యేశ్వరుని పూజించండి.

**ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం**

ఆదాయం అంతగా కనిపించక డీలా పడతారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ప్రముఖులతో పరిచయాలు కాస్త ఉత్సాహాన్నిస్తాయి. ఇంటి నిర్మాణాలు మధ్యలో విరమిస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. కళాకారులు, పరిశోధకులు, వైద్యులకు కొన్ని సమస్యలు ఎదురు కావచ్చు. 25,26 తేదీలలో శుభవార్తలు. వాహన యోగం. ఆదిత్య హృదయం పఠించండి.

**మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు**

అనుకున్న కార్యక్రమాలు ఎట్టకేలకు పూర్తి చేస్తారు. ఆత్మీయులు, బంధువులతో సఖ్యత నెలకొంటుంది. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు. పొరపాట్లు సరిదిద్దుకుని నిర్ణయాలు మార్చుకుంటారు. నిరుద్యోగులకు శుభవార్తలు అందుతాయి. వ్యాపారస్తులకు పెట్టుబడులకు తగినంత లాభాలు అందుతాయి. 29,30 తేదీల్లో దూరప్రయాణాలు. కుటుంబంలో చికాకులు. శారీరక రుగ్మతలు.

**కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు**

చేపట్టిన కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. మీ శక్తియుక్తులు అందరూ గుర్తిస్తారు. సమాజసేవలో భాగస్వాములవుతారు. ఆస్తుల వ్యవహారాలలో చికాకులు తొలగుతాయి. వ్యతిరేక పరిస్థితులు అనుకూలంగా మారతాయి. నిరుద్యోగులు, విద్యార్థులకు భవిష్యత్తుపై భరోసా ఏర్పడుతుంది. వ్యాపారస్తులకు కొత్త ఉత్సాహం. 24,25 తేదీలలో దూర ప్రయాణాలు. శివపంచాక్షరి పఠించండి.

**మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి**

ఆలోచనలు కార్యరూపం దాల్చి ఏ కార్యక్రమం చేపట్టినా విజయంసాధిస్తారు. విద్యార్థుల ప్రతిభ వెలుగులోకి వస్తుంది. పలుకుబడి మరింత పెరుగుతుంది. కొత్త కాంట్రాక్టులు దక్కించుకుంటారు. వ్యాపారస్తులకు పెట్టుబడులు సమకూరతాయి. ఉద్యోగులకు కొత్త హోదాలు. రాజకీయవేత్తలు, పరిశోధకులకు పట్టింది బంగారమే. 27,28 తేదీల్లో అనుకోని ప్రయాణాలు. శారీరక రుగ్మతలు. మానసిక ఆందోళన. దత్తాత్రేయ స్తోత్రాలు పఠించండి.

# పదరసం-469

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | 3 | | 4 | 5 | | 6 |
| | | | | 7 | | | | | |
| 8 | | | | | | 9 | | 10 | |
| | | | | | | | | | |
| 11 | 12 | | 13 | | 14 | | | 15 | |
| | 16 | | | | | | 17 | | |
| 18 | | | 19 | 20 | | | | | 21 |
| | | 22 | | | | 23 | | | |
| 24 | | | | | | | | | |
| | | 25 | | | | | | 26 | |

## ఆధారాలు

**అడ్డం**

1) ఇంటికి కావలసిన నిత్యావసర వస్తువులు (3)
4) నింద (4)
7) చిల్లు పడిన పాత్రలకు వేసే టంకం (2)
8) లేత నలుపులో ఉండే వంటిరంగు (5)
9) చెడ్డ నడవడి (4)
11) చాలా పెద్ద, ఎక్కువ (అటునుంచి) (2)
13) విమోచనం, బయటకి రావడం (4)
15) మూతి వెడల్పుగా ఉండే చిన్న పాత్ర (2)
16) యుద్ధ వీరుడు తిరగబడ్డాడు (3)
17) కలిసిపోవడం, లీనం (2)
18) పంటనేల (2)
19) పెద్ద లోహపు పాత్ర (3)
23) విడమరచి చెప్పుట (4)
24) వీధులు కలిసే చోటు (3)
25) బట్టలు తగిలించుటకు గోడకుపెట్టిన కొక్కెం (5)
26) సత్తువ (2)

**నిలువు**

1) బానిస స్థాయిలో చేసే/చేయించుకునే సేవ (5)
2) పైకొచ్చిన గుర్తు (4)
3) మోసం, మాయ తెలియనివాడు (5)
5) కావలి, బందోబస్తు (3)
6) భరింపలేనిది (3)
9) కౌరవుల ఏకైక సోదరి (3)
10) చురుకుదనంతో కూడిన నేర్పు (4)
12) సూర్యుడు సరిగాలేడు (3)
13) ఎడబాటు (3)
14) కూరగాయలతో చేసిన పప్పు పులుసు (3)
17) ఇంద్రుని ఏనుగు (4)
18) అలనాటి ప్రముఖకవి "వేంకటకవి" ఇంటిపేరు (4)
20) భయంవలన అరిచే పెద్ద అరుపు (4)
21) నమ్రత (4)
22) కొంటె (పైకి) (3)

## పదరసం - 468 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| తి[1] | రు | గు[2] | టా | టు[3] | | ప[4] | | భ[5] | |
| ప్ప | | డు | | క | | ల[6] | వ | లే | శం[7] |
| ట[8] | మ్మ[9] | పి | | కు[10] | త్తు[11] | క | | | వే |
| | గ | | చీ[12] | | పొ | | టం[13] | రా | ఆ |
| అ[14] | నా | మ | కు | డు | | శం[15] | క | | |
| ప | | | చిం | | నే[16] | | శా | | గో[17] |
| రి[18] | ప | దు[19] | త | | త[20] | మ[21] | ల | పా[22] | కు |
| చి | | రా | | వె[23] | | ర | | ల | |
| తు[24] | ర | గ | | త[25] | ర | క | | కు[26] | ష్టు |
| డు | | తం[27] | పు | లు | | తం[28] | గే | డు | |

సినిమా

అరుణ



పుష్కర కాలం క్రితం 'ఎస్.ఎం.ఎస్. (శివ మనసులో శ్రుతి) సినిమాతో సుధీర్‌బాబు హీరోగా పరిచయం అయ్యాడు. కృష్ణ అల్లుడు, మహేశ్‌బాబు బావ అనిపించుకోకుండా, నటుడిగా తనకంటూ ఓ గుర్తింపు కోసం తొలినాటి నుండి ప్రయత్నిస్తూనే ఉన్నాడు. 'ప్రేమకథా చిత్రమ్', 'సమ్మోహనం' వంటి చిత్రాలు తప్ప మిగిలినవి ఏవీ సుధీర్‌బాబుకు విజయాన్ని అందించ లేదు. అయినా పట్టువదలని విక్రమార్కుడిలా ప్రయత్నిస్తూనే ఉన్నాడు. మధ్యలో నిర్మాతగా మారి 'నన్ను దోచుకుందువటే' అనే సినిమానూ నిర్మించాడు. సుధీర్ బాబు నటించిన తాజా చిత్రం 'హరోం హర' జూన్ 14న విడుదలైంది. సుమంత్ జి నాయుడు నిర్మించిన ఈ సినిమాను జ్ఞానసాగర్ ద్వారక డైరెక్ట్ చేశాడు.

# 'హరోం హర'... రొటీన్ యాక్షన్ డ్రామా!

ఇది 1980 నాటి కథ. కార్యక్షేత్రం చిత్తూరు జిల్లాలోని కుప్పం. అక్కడ తమ్మిరెడ్డి (లక్కీ లక్ష్మణ్), అతని తమ్ముడు బసవరెడ్డి (రవి కాలే), కొడుకు శరత్ రెడ్డి (అర్జున్ గౌడ) దే రాజ్యం. వాళ్లకు కావాల్సిన భూముల్ని రైతుల నుండి నిర్దయగా లాక్కుంటారు. అడ్డం వచ్చిన వారి ఇంట్లో మహిళల మానాలను దోచుకుంటారు. ఎవరైనా ఎదురు తిరిగితే వారి అంతు చూస్తారు. వీరి అరాచకాలు తట్టుకోలేక చాలామంది మగవాళ్లు ఊరు విడిచి వేరే ప్రాంతాలకు వెళ్లిపోతారు. అలాంటి ఊరుకు పాలిటెక్నిక్ కాలేజీ లాబ్ అసిస్టెంట్‌గా సుబ్రహ్మణ్యం (సుధీర్ బాబు) వస్తాడు. అక్కడి టీచర్ దేవి (మాళవిక శర్మ)తో ప్రేమలో పడతాడు. ఓసారి అనుకోకుండా తమ్మిరెడ్డి కుర్రాళ్లతో సుబ్రహ్మణ్యంకు గొడవ అవుతుంది. దాంతో ఉద్యోగం పోగొట్టుకుంటాడు. తిరిగి సొంత వూరు వెళితే అక్కడ తండ్రి (జయప్రకాశ్) పీకల వరకూ అప్పులు చేశాడని తెలుస్తుంది. దానిని తీర్చడం కోసం తిరిగి కుప్పం వస్తాడు. అక్కడే సస్పెండ్ అయిన కానిస్టేబుల్ పళని స్వామి (సునీల్) సహకారంతో తుపాకులను చాటుగా తయారు చేసి, సప్లయ్ చేయడం మొదలుపెడతాడు. అక్రమ ఆయుధాల సరఫరాలోకి అడుగుపెట్టిన సుబ్రహ్మణ్యంకు ఎలాంటి అవాంతరాలు ఎదురయ్యాయి? ఈ క్రమంలో అతను తమ్మిరెడ్డితో ఎందుకు తల పడాల్సి వచ్చింది? సుబ్రహ్మణ్యం, దేవి ప్రేమ... పెళ్లి వరకూ వెళ్లిందా లేదా? అనేది మిగతా కథ.


హీరోలతో చట్టవ్యతిరేక కార్యకలాపాలు చేయించడమనేది ఇప్పుడు సినిమాలలో సర్వసాధారణమై పోయింది. తన తండ్రి చేసిన అప్పులను తీర్చడం కోసం ఇందులో సుబ్రహ్మణ్యం అక్రమంగా తుపాకులు తయారు చేయడం కూడా అలాంటిదే. పైగా వాటిని సంఘ వ్యతిరేకశక్తులకు విక్రయించడంతో హీరో పాత్ర పలచనై పోయింది. కేవలం డబ్బుల కోసం శత్రువుతో చేతులు కలపడం, తన తండ్రి వారి చేతిలో బందీ కాగానే వారికే తుపాకీ గురి పెట్టడం వంటి సన్నివేశాలు పరమ రొటీన్‌గా ఉన్నాయి. హీరోకు, అతని తండ్రి మధ్య ఉన్న సెంటిమెంట్ సీన్స్ పెద్దంతగా పండలేదు. అలానే హీరో, హీరోయిన్ల మధ్య అనుబంధాన్నీ బలంగా చూపించ లేదు. ఈ మూవీ టీజర్, ట్రైలర్, లిరికల్ వీడియోస్ చూసి, భారీ అంచనాలతో థియేటర్‌కు వచ్చే ప్రేక్షకులను 'హరోం హర' తీవ్ర నిరాశకు గురి చేస్తుంది. చిత్తూరు యాసలోని మాధుర్యాన్ని పాత్రల నోటి వెంట వినడం తప్పితే ఇందులో కొత్తదనం ఏమీలేదు. ఆమధ్య తమిళ దర్శకుడు లోకేశ్ కనకరాజ్ తీసిన 'విక్రమ్' ప్రభావం చాలా మంది నవతరం దర్శకుల మీద పడింది. దాంతో అవసరం ఉన్నా లేకపోయినా... భారీ యాక్షన్ సీక్వెన్స్ తీసి ప్రేక్షకులకు శిరోభారాన్ని తెప్పిస్తున్నారు. ఇందులోనూ అలాంటి సన్నివేశాలకు కొదవలేదు. లాబ్ అసిస్టెంట్ అయిన హీరోకు అంతటి బలం ఎలా వచ్చిందో ఎక్కడా మనకు చెప్పారు. 'హత్యను చూసి కూడా చలించ లేదంటే నువ్వు మామూలోడివి కాదు' అని పళని స్వామి పాత్ర ద్వారా అనిపిస్తారు. దాంతో హీరోకి ఏదో బలమైన నేపథ్యం ఉంటుందని ప్రేక్షకులు ఊహిస్తారు. కానీ దాని ప్రస్థావనే దర్శకుడు తీసుకురాలేదు. తమకు అనుగుణంగా సంభాషణలను రాసుకుంటూ, సన్నివేశాలను తీసుకుంటూ దర్శకుడు వెళ్లిపోయాడు. ఏ సీన్‌కు ఆ సీన్ బాగున్నా... మొత్తంగా చూస్తే లింక్ అనేది లేకుండా పోయింది. కారణంగా ప్రేక్షకుల సహనానికి పరీక్ష పెట్టినట్టు అయ్యింది.


నటీనటుల విషయానికి వస్తే... సుధీర్ బాబు తన పాత్రను సమర్థవంతంగా పోషించాడు. యాక్షన్ సన్నివేశాలలో మెప్పించాడు. సెంటిమెంట్ సీన్స్‌లో సెటిల్డ్ పెర్ఫార్మెన్స్ ఇచ్చాడు. కానీ అతని శ్రమంతా బూడిదలో పోసిన పన్నీరు అయిపోయింది. మాళవిక శర్మ చూడటానికి తెర మీద బాగానే ఉంది. కెరీర్ ప్రారంభం నుండి మంచి విజయం కోసం ఎదురు చూస్తోంది కానీ అది ఎండమావే అవుతోంది. సునీల్ సినిమాలో ఆద్యంతం ఉన్నా... ఆ పాత్రలో ఎలాంటి మెరుపులూ లేవు. సాదాసీదాగా సాగిపోయింది. ఇతర ప్రధాన పాత్రలను అక్షర గౌడ, లక్కీ లక్ష్మణ్ (చూడటానికి శరత్ కుమార్‌లా ఉన్నాడు), అర్జున్ గౌడ, రవి కాలే, జయప్రకాశ్, కాదంబరి కిరణ్ తదితరులు పోషించారు.



కళ్యాణ చక్రవర్తి త్రిపురనేని, వేంగి సుధాకర్, సానాపతి భరద్వాజ పాత్రుడు రాసిన పాటల సాహిత్యం బాగుంది. కానీ అవి తగిన రీతులో ఎలివేట్ కాలేదు. చైతన్ భరద్వాజ నేపథ్య సంగీతం, అరవింద్ విశ్వనాథన్ సినిమాటోగ్రఫీ బాగున్నాయి. నిర్మాత సుమంత్‌జి నాయుడుకు ఇది మొదటి సినిమా అయినా ఖర్చుకు వెనకాడకుండా దీనిని తీశారు. కానీ దర్శకుడు జ్ఞానసాగర్ ద్వారక రాసుకున్న కథ, కథనం రొటీన్‌గా ఉండటంతో 'హరోం హర'ను దేవుడు కూడా రక్షించలేని పరిస్థితి ఏర్పడింది.


వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

# జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
# మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు















వెల : ₹ 220/- | వెల : ₹ 200/- | వెల : ₹ 390/- | వెల : ₹ 250/- | వెల : ₹ 250/-
















వెల : ₹ 360/- | వెల : ₹ 90/- | వెల : ₹ 200/- | వెల : ₹ 100/- | వెల : ₹ 150/-












వెల : ₹ 999/- | వెల : ₹ 395/- | వెల :₹ 495/- | వెల : ₹ 799/- | వెల : ₹ 599/-

పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : 3-4-852, కేశవనిలయం, బర్కత్‌పురా, హైదరాబాద్ -27.

040-27563236, 9290127329

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, గవర్నరు పేట, విజయవాడ - 2, దూరవాణి : 8333812687

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 76 Issue : 33

# G. PULLA REDDY
## DEGREE & P.G. COLLEGE

(Affiliated to Osmania University)

**MEHDIPATNAM,** HYDERABAD - 28

**Ph : 23513154**

**English Medium** **Estd 1994** **Co-Education**

**(A College Striving for Excellence in Quality Education)**

## COURSES OFFERED

**B.Sc** (M.S.Cs) (M.P.Cs) (M.E.Cs)

**B.B.A**

**B.Com** (Computers Applications) (General)

**M.Sc** (Mathematics) (Physics)

**WE HAVE :** ✦ Well Equipped Labs & Library ✦ Qualified & Experienced Faculty ✦ Well Furnished Classrooms ✦ Campus Placements

**For Details contact office between *10.00 A.M. & 5.00 P.M***

**PRINCIPAL**